**ఆదివారం వార్త**

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

9-12-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 309, పేజీలు : 12 వెల : 6.50



మెయిన్‌పురి ఉప ఎన్నికలో డింపుల్ యాదవ్ గెలుపు 9లో

క్వారీ బ్లాస్టింగ్‌లో ఇద్దరు మృతి 10లో


# మెరిసిన 'కమలం'



| గుజరాత్ (మొత్తం: 182) | |
|---|---|
| బిజెపి | 156 |
| కాంగ్రెస్ | 17 |
| ఆప్ | 5 |
| ఇతరులు | 4 |

## గుజరాత్‌లో వరుసగా ఏడోసారి అధికారం

### తాజా ఎన్నికల్లో మరింత బలం పెరిగిన బిజెపి

### 17 స్థానాలకే పరిమితమైన కాంగ్రెస్

### 5 సీట్లతో ఖాతా తెరిచిన ఆప్

**గాంధీనగర్, డిసెంబరు 8:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో కమలనాథులు విజయఢంకా మ్రోగించారు. ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా ఏడోసారి విజయం సాధించడం ద్వారా రికార్డు సృష్టించారు. గుజరాత్ అసెంబ్లీలో అత్యధిక స్థానాల్లో గెలుపొందడం ద్వారా 37 యేళ్ల మరో రికార్డును బద్దలుకొట్టారు. తాజా ఎన్నికల్లో మొత్తం182స్థానాలకు 156సీట్లుకైవసంచేసుకొని చరిత్ర సృష్టించారు. ≫2

# విరిసిన 'హస్తం'



గురువారం సిమ్లాలో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

| హిమాచల్ ప్రదేశ్ (మొత్తం: 68) | |
|---|---|
| కాంగ్రెస్ | 40 |
| బిజెపి | 25 |
| ఆప్ | 0 |
| ఇతరులు | 3 |

## హిమాచల్‌లో ఈ సారి కాంగ్రెస్ వైపు ఓటర్లు మొగ్గు

### సగంపైగా సీట్లతో అధికారం 'హస్త'గతం

### పార్టీని ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన రాహుల్


**సిమ్లా, డిసెంబరు 8:** ఐదేళ్లకోసారి హిమాచల్‌ప్రదేశ్ ఓటర్లు మార్పు కోరుకుంటారన్న సంప్రదాయం మరోసారి నిజమైంది. అక్కడ అధికారంలో ఉన్న బిజెపికి వ్యతిరేకంగా హిమాచల్ ఓటర్లు తీర్పు ఇచ్చారు. మొత్తం 68 స్థానాలున్న అసెంబ్లీలో 40 స్థానాలు గెలుచుకున్న కాంగ్రెస్ ఆ రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టనుంది. 25 స్థానాల్లో బిజెపి గెలుపొం ≫2

# అంతా అప్రమత్తంగా సహాయక చర్యలు

## మాండస్ తుఫానుపై అధికారులను సమాయత్తం చేసిన సిఎం జగన్

### జిల్లాల అధికారులతో సిఎం వీడియో కాన్ఫరెన్స్

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి దూసుకొస్తున్న మాండూస్ తుపాను పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.మాండూస్ తుఫాను ప్రస్తుతం ఏపీ,తమిళనాడు రాష్ట్రాల్లోని పలు జిల్లాలను కలవర పెడుతుంది.ఈ తుఫాను ఏ మాత్రం పంటనష్టం,ఆస్తి నష్టం కలిగిస్తోందనని ఏపీ ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది.అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది.ఈ తుఫాన్ గురువారం ఉదయం చెన్నయికి 580 కిలో మీటర్ల దూరంలో పుదుచ్చేరి కరైకాల్‌కు దగ్గర కేంద్రీకరించి ఉంది.ఇది నెమ్మదిగా ముందుకు కదలుతొంది.ఈ ప్రభావంతో చెన్నయిలో వానలు ఉధృతమయ్యాయి.ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయిగుండం తుఫానుగా మారింది.ఈ తుఫానుకు మాండూస్ అనే పేరను యునైటెడ్ అరబ్ ఎమినేట్స్ వాతావరణ శాఖ పెట్టింది.నేడు తమిళనాడులో ఉత్తర భాగం మీదుగా ప్రవేశిస్తోంది.శుక్రవారం ఉదయానికి శుక్ర వారం రాత్రికి ప్రవేశిస్తోంది.ఈ తుఫాను ప్రభావం ఏపీ,తెలంగాణాలపై ఉంటుంది. ఏపీకి సంబంధించి దక్షిణకోస్తాంధ్రా, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లా



లతోపాటుగా రాయలసీమలోని చిత్తూరు, అన్నమయ్య, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో అక్కడక్కడ భారీ, అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. మిగిలిన చోట్ల విస్తారంగా తేలికపాటి నుండి మోస్త రు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.ఈ నేపథ్యం లో తుఫాను ప్రభావిత జిల్లా కలెక్టర్లుతో సీఎం జగన్ గురువారం తన వ్యతిగత కార్యాలయం నుంచి వీడియో కాన్పరెన్స్ ద్వారా సమీక్షను నిర్వ హించారు.ఈ సందర్భంగా తుఫాను పట్ల అప్ర మత్తంగా ఉండాలన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అవసరమైతే బాధితులను సుర క్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలు అందుబాటులోకి తీసుకుని రావా లన్నారు. రైతులకు తుఫాను ప్రభావానికి ≫2



# ఛీటింగ్ సూత్రధారులెవరు?

### తిరుమలేశుని దర్శన టిక్కెట్ల వ్యవహారం

### సంచలనం రేకెత్తిస్తున్న దళారుల బాగోతం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సామాన్యభక్తులకు ఏడుకొండలస్వామి దర్శనం తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం సులభతరం చేస్తున్నా. కొందరు దళారులు అడ్డదారులు వెతుకుతూ సామాన్యభక్తులను మోసగిస్తూనే ఉన్నారు. ఇందుకు టిటిడిలోని కొందరు సిబ్బంది ప్రమేయం ఉందనే కోణంలో టిటిడి విజిలెన్స్ వింగ్ విభాగం గుర్తించింది. పలు రకాల దర్శన టిక్కెట్లను నకిలీవి సృష్టించి వాటిని మార్ఫింగ్ చేసి ఆ టిక్కెట్లపై సామాన్యభక్తులను సుప్రభాతం, తోమాల, విఐపి బ్రేక్ దర్శనాలకు పంపుతుండటంతో తిరుమలలో నకిలీ టిక్కెట్లు పట్టుబడుతున్నాయి. తీగలాగితే డొంక కదిలిందనే చందంగా తమిళనాడు,కర్నాటక, తెలుగురాష్ట్రాల్లోనూ దళారులు సులభంగా నకిలీ దర్శన టిక్కెట్లు మార్ఫింగ్ చేసి దండుకొంటుండటం టిటిడిని కుదిపేస్తోంది. తాజాగా తమిళనాడు సేలంలోని ఓ దళారి విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లను నకిలీవి సృష్టించడం, ఇందుకు టిటిడిలో ఓ సిబ్బంది పాత్ర ఉండటం సంచలనం ≫2

# రంగంలోకి 'గ్రామ సారథులు'

### 5.20 లక్షలమంది నియామకం

### ప్రతి 50 కుటుంబాలకు ఒక క్లస్టర్

### పార్టీని పటిష్టం చేసేందుకు సిఎం జగన్ నిర్ణయం

### 20 కల్లా గ్రామ, వార్డు, సచివాలయ స్థాయిలో కన్వీనర్ల నియామకం





గురువారం వైఎస్సార్సీ ముఖ్యనేతల సమావేశంలో మాట్లాడుతున్న సిఎం జగన్, హాజరైన పార్టీ ముఖ్యనేతలు

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైకాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి అత్యంత శక్తివంతంగా రూపొందించేందుకు ఆ పార్టీ అధ్యక్షుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు.ఇందులో భాగంగా పార్టీపరంగా రాష్ట్రంలో 5.20లక్షల గ్రామ సారథులను నియమించాలని పార్టీ నేతలను ఆదేశించారు. క్లస్టర్‌కి ఇద్దరు గ్రామ సారథులు నియమించాలన్నారు, ప్రతి సచివాలయం పరిధిలో ముగ్గురు కన్వీనర్లు నియామకం చేపట్టాలన్నారు.ప్రతి 50 కుటుంబాలకు ఒక క్లష్టర్ గుర్తించాలన్నారు,నియోజకవర్గాలకు నియమించిన పార్టీ పరిశీలకులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.తమకు కేటాయించిన నియోజకవర్గంలో వారు పార్టీని అత్యధిక మేజార్టీతో గెలిపించాలన్నారు.పరిశీలకులు సెంటరు పాయింట్లుగా మారి సమస్యలు సృష్టించకూడదన్నారు.వారి తన పరిశీలన ఉంటుందని గుర్తుంచుకోవాలన్నారు. గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు,పరిశీలకులకు ఆయన మార్గదర్శనం చేస్తూపార్టీ పట్ల ప్రజల్లో చెక్కు,చెదరని విశ్వాసం ఉన్నాయన్నారు.మనం చెప్పిన పనులన్ని కచ్చితంగా చేస్తామనే నమ్మకం వారిలో ఉందన్నారు.సంక్షేమ పథకాలు అందరికి వర్తించే విధంగా పార్టీ శ్రేణులు మరింతగా కృషి చేయాలన్నారు.పార్టీలో కొంత మంది నేతలు భరోసాగా ముందుకు వెళ్ళిపోతే సరిపోదని,ప్రజల్లోకి వచ్చి పనిచేయాలన్నారు.పార్టీ నాయకులు బాధ్యత తీసుకుంటే కచ్చితంగా పని చేయాలన్నారు,పనిచేయలేకపోతే ముందే చెప్పేయండన్నారు.మీరు పనిచేస్తున్నారో లేదో పర్యవేక్షించడానికి తన మనుషులు ఉంటారని సీఎం జగన్ వెల్లడించారు,మీరు పని చేయకపోతే మనం ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు.పనిచేసిన వాళ్ళకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు.అబ్జర్వర్లుకు వారి విధులపై ఈ సమావేశంలో సీఎం జగన్ మార్గదర్శనం చేసారు.వారి బాధ్యతలను స్పష్టీకరించారు.పరిశీలకులతో సీఎం జగన్ పలు అంశాలపై ఆదేశాలు జారీచేసారు.నియోజకవర్గాలకు కేటాయించిన పరిశీలకులు తమకు కేటాయించిన నియోజకవర్గాలను గెలిపించుకుని తీసుకుని రావాలని ఆదేశించారు.తాను నియోజకవర్గాల పరిశీలకులకు సంబంధించి తరచు అవగాహన కల్పించడం బడి పిల్లలకు తరగతులు చెప్పినట్లు అన్పించినా,అది బాధ్యతను గుర్తింప చేయడానికే అన్నారు. మీరు ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులను గెలిపించుకుని వస్తే,మీకు బాధ్యత అప్పగించాలనే దిశలో తన ఆలోచన ఉంటుందన్నారు. డిసెంబరు 20కల్లా గ్రామ,వార్డు సచివాలయాల స్థాయిలో పార్టీ కన్వీనర్లు నియామకం పూర్తవుతుందన్నారు.తరువాత 10నుంచి 15 రోజుల పాటు ఇంటింటికి పార్టీ సచివాలయ కన్వీనర్లు వచ్చే విధంగా కార్యచరణ ఉంటుందన్నారు. ఆ తరువాత గృహ సారధుల నియామకం జరుగుతుందన్నారు.

అంతేకాకుండా బూత్ కమిటీల ఏర్పాటు జరుగు తుందన్నారు.మనం కలిసి పనిచేస్తే రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో గెలుస్తామన్నారు. పార్టీ విజయానికి సంబంధించి పలు అంశాల గురించి ఈ సమావేశంలో సీఎం జగన్ ప్రస్తావించినట్లు సమాచారం. ఉమ్మడి ఏపీ గురించి ఉండవల్లి అరుణ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి పేర్ని నాని సీఎం దృష్టికి తీసుకుని వెళ్ళినట్లు సమాచారం.ఇప్పటికి రెండు తెలుగురాష్ట్రాలు బలపడ్డాయి, ఎవ్వరి సమస్యలువారికున్నాయని సీఎం జగన్ వ్యాఖ్యానించినట్లు సమాచారం.

# దూసుకొస్తున్న 'మాండూస్'

### తుఫాన్‌గా మారిన తీవ్ర వాయుగుండం

### భారీ వర్ష సూచన

### అందుబాటులో 5 ఎన్డీఆర్ఎఫ్, 4 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్రవాయుగుండం తుఫానుగా మారింది. ఈ తుఫానుకు మాండూస్‌గా నామకరణం చేశారు. ప్రస్తుతం తుఫాన్ గంటకు 12 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయువ్య దిశగా తమిళనాడు వైపుగా దూసుకువస్తోంది. కారైకాల్‌కు తూర్పు ఆగ్నేయంగా 530 కిలోమీటర్లు, చెన్నైకి 620 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైది. శుక్రవారం అర్ధరాత్రి పుదుచ్చేరి–శ్రీహరికోట మధ్యతీరం దాటే సమయంలో 65-85 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. తుఫాన్ ప్రభావంతో దక్షిణకోస్తాలో భారీ వర్షాలు కురుస్తాయని, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. రాయలసీమలోని చిత్తూరు, అన్నమయ్య, వైయస్సార్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్సాలు కురుస్తాయని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ≫2



# రూ.332 కోట్లతో ఫిషరీస్ యూనివర్సిటీ సాంకేతిక అభివృద్ధి

### మంత్రి సీదిరి అప్పలరాజు

**సచివాలయం, డిసెంబరు8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా రూ.332 కోట్లు ఫిషరీస్ యూనివర్శిటీని సాంకేతిక మౌలిక వసతులతో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పశుసంవర్ధక శాఖ సిదిరి అప్పలారాజు తెలపారు. గురువారం సచివాలయంలోని పబ్లిసిటీ సెల్‌లో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ మొదటిసారిగా యూనివర్శిటీ ద్వారా 42 మంది బీఎఫ్ఎస్‌సీ విద్యార్థులకు సీట్లు కల్పించిన ఫలితాలను విడుదల చేశారు. రాష్ట్రంలో 2,687 కోట్లు ఆక్వా రంగానికి సబ్సిడీ ద్వారా విద్యుత్, సాగునీరు కేటాయించినట్టు తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా మనకు 900 కి.మీ సముద్ర తీరం ఉందని ఈ అవకాశాన్ని ఉపయోగించు కునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారం అందిస్తున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రానికి సంబంధించి 12 వేల మంది డిప్లొమా విద్యార్థులు 6,108 మంది డిగ్రీ విద్యార్థులు 2,500 మంది ≫2

# సైకో పాలనా? సైకిల్ పాలనా!





పొన్నూరు రోడ్‌షోలో మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,హాజరైన ప్రజానీకం, అభిమానులు,కార్యకర్తలు, నాయకులు

### ప్రజలు ఏదికావాలో తేల్చుకోవాలన్న చంద్రబాబు

### రాష్ట్రంలో సంక్షేమంలేదు, సంక్షోభమే మిగిలింది

### కేసులకు భయపడం, బంతిలా తిరుగుతాం

### పొన్నూరులో మాజీ సిఎం చంద్రబాబు


**పొన్నూరు, డిసెంబరు 8,ప్రభాతవార్త:** మీ ఆశీస్సులతో సైకో జగన్‌రెడ్డిని బంగాళాఖాతంలో కలిపేస్తానని మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడు టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలను ఉద్దేశించి అన్నారు. పొన్నూరు పట్టణంలో గురువారం రాత్రి జరిగిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలుగు తమ్ము ళ్ళను, ఆడబిడ్డలను, వీరనారీ మణులను చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి దోచుకొంటుంటే, పొన్నూరు నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య దోచుకొంటున్నాడని తనదైన శైలిలో నిప్పు లు చెరిగారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకపాలనపై పోరాడుతున్న తన కు మద్దతుగా చిన్నారులు, మహిళలు సయితం మద్దుతు ఇస్తున్నారన్నారు. చెత్తమీద పన్ను వేసిన చెత్త సీఎం జగన్‌రెడ్డి మాత్రమేనన్నారు. జగన్‌రెడ్డి పాలన సంక్షోభం తప్ప సంక్షేమం లేదన్నారు. పొన్నూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పది మంది మీటింగును అడ్డుకుంటారంట. ఐదుగురిని కంట్రోల్ చేయని పోలీసులు బందిపోటులను ఏమి కంట్రోల్ చేస్తారని ప్రశ్నించారు. రైతుల డెయిరీలు అయిన విజయవాడ, సంగం డెయిరీలను కాదని ఎక్కడో ఉన్న అమూల్ డెయిరీని రాష్ట్రానికి తీసుకొచ్చి రాష్ట్రంలోని ఆస్తులను కట్టబెట్టి కమీషన్లు దండుకొంటున్నారన్నారు. విజయవాడలో జరిగిన బీసీ సభలో నా వెనుక ఉన్న నలుగురు ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీలని చెప్పారని, జగన్‌రెడ్డి వెనుక ఉన్న ఆ నల్గురు ఎ2 విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డిఅని ఎద్దేవా చేశారు. పేదలకు ప్రతినిధిని నేను నాకు కులం లేదు, మతం లేదు నా కులము పేద కులమని చంద్రబాబు అన్నారు. వెనుకబడిన కులాలకు ప్రాధాన్యత ఇచ్చిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. వెనుకబడిన కులాల ≫2

# మళ్లీ 'ఉమ్మడి' అంటే దానికే మా మద్దతు

### ప్రభుత్వ సలహాదారు సజ్జల



**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా తొలి నుంచి వైకాంగ్రెస్ పార్టీ పోరాటం చేసిందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు.ఏపీ ఉమ్మడిగా కలిసి ఉండాలన్నదే తమ పార్టీ విధానమని స్పష్టం చేసారు.రాష్ట్ర విభజన జరిగి 8ఏళ్ళు అవుతున్నందున ప్రస్తుతం విభజన హామీల అమలు, ఇతర పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం దృష్టి పెట్టినట్లు తెలిపారు.అవకాశాలు కలసి వస్తే మళ్ళీ రెండు తెలుగురాష్ట్రాలను ఉమ మ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పాటుకు ప్రయత్నం జరిగితే అటు వైపు మొగు చూపుతామన్నారు.ఏపీ అభివృద్ధికి సీఎంజగన్ పూర్తి అంకిత భావంతో కట్టుబడి ఉన్నారన్నారు.ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర విభజనకు అప్పట్లో తెలు గుదేశం, కాంగ్రెస,భారతీయ జనతాపార్టీ మొగ్గ చూపామన్నారు. విభజనకు వ్యతిరేకంగా తొలి నుంచి పోరాటం చేసిందన్నారు.మళ్ళీ ఉమ్మడి ఏపీ అయితే తొలుత స్వాగతించేది వైకాంగ్రెస్ పార్టీనేనన్నారు. ఏపీ విభజన చట్టం అసంబద్ధమని సుప్రీం కోర్టులో కేసు ఉందన్నారు.రాష్ట్ర విభజనను వ్యతిరేకంగా కోర్టులో ప్రభుత్వ వాదనలు బలీయంగా విన్పిస్తామన్నారు.విభజన జరిగిన తీరుపైనే న్యాయస్థానంలో కేసు వేసారు. ఉమ్మడి ఏపీ కలిపి ఉండాలన్నదే ఇప్పటికీ తమ విధానం అన్నారు. రాష్ట్రాన్ని అన్యాయంగా విభజించారనే భావన ప్రజల్లో బలీయంగా ఉందన్నారు. మళ్ళీ ఉమ్మడి ఏపీ కాగలిగే అవకాశముంటే ఆ విషయంలో ఎంత వరకైనా ముందు కెళ్ళేది వైకాంగ్రెస్ పార్టీనేనన్నారు. ఏ వేదిక దొరికినా మళ్ళీ కలిసేందుకే ఓటు వేస్తామన్నారు. విభజన చట్టంలో హామీల అమలుపై పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. రెండు రాష్ట్రాలు కలిసుండాలని సుప్రీంకోర్టు ఆదేశిస్తే అంతకంటే ఏం కావాలన్నారు. రాష్ట్ర విభజనంశాలు, ఉమ్మడి ఏపీ వ్యవహారంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరితో ఉందన్నారు.పోలవరంప్రాజెక్టు నిధులు, రాష్ట్రానికి ప్రత్యేకహోదా కల్పనపై ఇప్పటికి తమ ≫2



ఇస్రో ఉపగ్రహం తీసిన మాండూస్ తుఫాను గుర్తింపు చిత్రం

# ఇఒఎస్ 06 చిత్రించిన మాండూస్ తుఫాను గమనం

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 8 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుండి నవంబర్ 26న పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్ ద్వారా అంతరిక్షంలో ప్రవేశపెట్టిన ఇఒఎస్-06 ఉపగ్రహం ప్రస్తుతం దక్షిణ భారతాన్ని కలవరపెడుతున్న మాండూస్ తుఫాను గమనాన్ని పసిగట్టింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో గురువారం సాయంత్రం ఈ మేరకు ఒక ప్రకటన చేసి ఉపగ్రహ చిత్రాలను విడుదల చేసింది. ఈ ఉపగ్రహంలోని ఓషియన్ కలర్ మానిటర్ (ఓసిఎం) పరికరం ఈ డేటాను ఇస్రోకు అందించింది. తీరప్రాంతంలోని అర్ధరాత్రిన సమీపంలో సౌత్ అట్లాంటిక్ వద్ద ఈ తుఫాను గమనం ప్రస్తుతం ఈ ఉపగ్రహం చిత్రీకరించింది. ప్రస్తుతం తుఫాను గమనాన్ని శాస్త్రవేత్తలు, వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.



# రాజకీయాలకు దూరంగా ఉన్నా!

## కొవిడ్‌తో ఆర్థిక అభివృద్ధి కుంటుపడింది: వెంకటరెడ్డి

**తిరుమల,డిసెంబరు 8(ప్రభాతవార్త)ప్రతినిధి:** గత రెండేళ్లలో కోవిడ్ కారణంగా దేశ ఆర్థిక అభివృద్ధి కుంటు పడిందని, నిరుద్యోగసమస్య తీవ్రమైందని, ఈ నేపథ్యంలో దేశ ఆర్థికాభివృద్ధికి అందరూ పార్టీలకతీతంగా కృషి చేయాలని తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. కొవిడ్‌తో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రజలు కూడా ఈ సమస్యల నుంచి బయటపడటానికి అభివృద్ధికి సహకరించాలని అన్నారు. అన్ని పార్టీలు కలిసి రెండు తెలుగురాష్ట్రాలు అభివృద్ధి దిశగా పయనించే దిశగా అన్ని విధాలా సహాయసహకారాలందించాలని తెలిపారు. ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్నానని, కుటుంబసభ్యులతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ప్రజలకు మంచి జరిగే విధంగా తనవంతు ప్రయత్నాలు చేస్తానన్నారు. గుజరాత్ ఎన్నికలపై కూడా ఆయన వ్యాఖ్యానించారు. శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం తెలంగాణ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుటుంబంతో దర్శించుకున్నారు. తెలుగురాష్ట్రాల ప్రజలకు మంచి జరగాలని కోరుకున్నానన్నారు.

# అంతా అప్రమత్తంగా సహాయక చర్యలు

≫ సంబంధించి రైతుల్లో కూడా ఈ తుఫాను పట్ల అవగాహన కల్పించాలన్నారు. ప్రతుకు సహాయకారిగా ఉండాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మత్స్యకారులు ఎవరు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా నిరోధించాలని కోరారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎం జగన్ ఆదేశించారు. తుఫాను వలన కురిసే భారీ వర్షాలు దృష్ట్యా లో ఉంచుకుని చర్యలు ఉండాలన్నారు. అవసరమైన చోట్ల సహాయ కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. రిజర్వాయర్లు, చెరువులు, నీటి వనరుల వద్ద ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేస్తూ తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆహారం, మందులు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి సహాయక శిబిరంలో వైద్యసేవలు, నాణ్యమైన ఆహారం, మంచినీరు ఉండాలన్నారు. ఐందుకు అనుగుణంగా ఏర్పాట్లు జరగాలన్నారు. విద్యుత్ ఇబ్బంది ఏర్పడితే శిబిరాల్లో ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి బాధిత కుటుంబానికి రూ.2000తో పాటుగా వారు వెళ్ళే సమయానికి అవసరమైన అన్ని సహాయక చర్యలు తీసుకోవాలన్నారు. సహాయక కార్యక్రమాల్లో ఎక్కడా రాజీలేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. ఆయా జిల్లాలకు అదనంగా నిధులను కేటాయించినట్లు అధికారులకు సీఎం జగన్ తెలిపారు. బాధితులకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. మంచి భోజనం, మంచి నీరు అందించాలన్నారు. వర్షాల తరువాత కూడా వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. తిరుమల దర్శనానికి వచ్చిన భక్తులకు సహాయంగా నిలవాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. రైళ్ళు, విమానాలు రద్దయిన పరిస్థితుల్లో వారికి అన్ని రకాలుగా తోడుగా ఉండాలన్నారు. ప్రమాదకర పరిస్థితుల నేపథ్యంలో భక్తులు కిందకు రాకుండా పైనే ఉంచాలని ఆదేశాలు జారీ చేసారు. కనీసం ఒకటి, రెండు రోజుల పాటి వారికి తగిన వసతులు కల్పించాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి 25 కేజీల బియ్యం, వంటనూనె ప్యాకెట్, ఉప్పు, పప్పు, కారం, ఉల్లిపాయలు అందించాలని సీఎం జగన్ సూచించారు.

# మళ్లీ 'ఉమ్మడి' అంటే దానికే మా మద్దతు

≫ పార్టీ కేంద్రంపై ఒత్తిడి తీసుకుని వస్తునే ఉన్నాయని స్పష్టం చేసారు. ఈ విషయంలో ఉండవల్లి అరుణకుమార్ అర్థం లేకుండా మాట్లాడు తున్నారన్నారు. అనేక కారణాలతో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారు మంచి భవిష్యత్తు ఉండాలన్నారు. వారిలో ఆత్మవిశ్వాసం నింపాలని సీఎం జగన్ కోరుకు న్నారన్నారు. న్యాయబద్ధంగా రావాల్సిన తమ వర్గాలకు రావాల్సిన వాటా రావాలని కోరుకున్నా రన్నారు. సీఎం జగన్‌కు బీసీలు ఊపరిలాంటి వార న్నారు. వారి సంక్షేమం కోసం ఆయన ఎటువంటి సంస్కరణకైనా ముందుకు వస్తారన్నారు. వ్యయానికి వెనుకంజ వేయకుండా వారి కోరకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. సీఎం జగన్ బీసీ అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నారన్నారు. నిన్నటి జయహో బీసీ మహాసభ విజయవంతం తమైందన్నారు. సభ విజయవంతం అవడంతో టీడీపీ, ఆ పార్టీ అనుకూల మాధ్యమాలు తట్టుకోలేక పోతున్నా యన్నారు. తప్పుడు రాతలు రాస్తున్నాయన్నారు. బీసీలు వ్యవస్థకు వెన్ను ముకలుగా ప్రభుత్వం తీర్చిదిద్దుతుందన్నారు.

# దూసుకొస్తున్న 'మాండూస్'

≫ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్న హెచ్చరిక నేపథ్యంలో ఐదు ఎన్డీఆర్ఎఫ్, నాలుగు ఎస్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించారు. భారీ వర్షాల నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. ఏపీకి భారీ వర్ష సూచన నేపథ్యంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. మరో వైపు తుఫాను నేపథ్యంలో తమిళనాడులో ఆరు జిల్లాల్లో ప్రభుత్వం రెడ్ అలెర్ట్ ప్రకటించింది. అలాగే ఎన్డీఆర్ఎఫ్ బలగాలను మోహరించారు. మరోవైపు తుఫాన్ తీరాన్ని చేరుకునే సమయంలో ఏపీ అంతటా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ముఖ్యంగా డిసెంబర్ 9నుంచి 11 మధ్య నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని దక్షిణ భాగాలు, చిత్తూరు జిల్లాలోని తూర్పు భాగాలు, తిరుపతి జిల్లాతో పాటుగా అన్నమయ్య జిల్లాలోని తూర్పు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, అదే సమయంలో అనంతపురం, సత్యసాయి, కర్నూలు, నంద్యాల, పల్నాడు, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాల్లోని మిగిలిన ప్రాంతాల్లో, ఏలూరు, విశాఖపట్నం, కాకినాడ, విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలతోపాటు తూర్పు తెలంగాణజిల్లాల్లో కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ఉంటాయని ఏపీ వాతావరణశాఖ తెలిపింది. డిసెంబరు 12,13 కూడా ఇదే తీరు కొనసాగి, 14వతేదీ నుంచి వర్షాలు తగ్గుముఖం పడతాయని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఈనెల 15న అండమాన్, దక్షిణ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేస్తోంది.

## భీటింగ్ సూత్రధారులెవరు?

≫ కలిగిస్తోంది. అయితే తిరుమలలో ఈ ఉదంతం మరింత చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా రాజ్యాంగహోదాలోని ప్రముఖులు, ప్రజాప్రతినిధులు వారివారి వ్యక్తిగత కార్యదర్శులు, వ్యక్తిగత అసిస్టెంట్లు తమకు తెలిసిన, కావలసిన వారికి తిరుమల ఏడుకొండల వెంకన్న దర్శనాలకు సిఫార్సులేఖలు ఇస్తారు. ఈ లేఖలపై జారీఅయిన టిక్కెట్లపై సంబంధిత భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1 ద్వారా ఆలయంలోనికి వెళుతుంటారు. ఇక్కడ దర్శన టిక్కెట్లను తనిఖీ చేసి, స్కానింగ్ చేసే సిబ్బంది వాటిని నిశితంగా పరిశీలించి అనంతరం దర్శనానికి అనుమతిస్తారు. ఇక్కడ టిక్కెట్లు స్కానింగ్ చేసే సమయంలోనే ఒరిజనల్ టిక్కెట్లు, నకిలీవా తేల్చేస్తారు. ఎవరైనా నకిలీ వినియోగించిన మార్ఫింగ్ చేసిన టిక్కెట్లతో వచ్చినపుడు అక్రమాలు వెలుగుచూస్తుంటాయి. లేకుంటే కొందరు సిబ్బంది భక్తుల రద్దీని బట్టి షరామామూలే అన్నట్లు పంపేస్తారనే విమర్శలు లేకపోలేదు. తాజాగా సుప్రభాతం, తోమాల, విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు మార్ఫింగ్ చేసి విక్రయించిన వైనం పట్టుబడ్డాయి. దీంతో టిటిడి అధికారులు, విజిలెన్స్‌వింగ్ అప్రమత్తమైంది. దీనిపై క్షుణ్ణంగా విచారణ చేపట్టేందుకు ఆదేశించారు. స్వామివారి దర్శన టిక్కెట్లను మార్ఫింగ్ చేసి విక్రయించడం వెనుక అసలు సూత్రధారులను పట్టుకునేందుకు టిటిడి విజిలెన్స్, తిరుమల పోలీసులు రంగం సిద్ధంచేశారు. ఇలా ఎంత మంది భక్తులు మార్ఫింగ్ టిక్కెట్లతో దర్శనం చేసుకున్నారనేది టిటిడి విజిలెన్స్, తిరుమల పోలీసుశాఖ విస్తృతం విచారణ చేపట్టారు.

## రూ.332 కోట్లతో ఫిషరీస్ యూనివర్సిటీ సాంకేతిక అభివృద్ధి

≫ మాస్టర్ సైన్స్ విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఈ మేరకు త్వరలో ఫిషరీస్ యూనివర్శిటీని అభివృద్ధి చేస్తామన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే వంద కోట్లతో నిర్మాణాలు చేపట్టామన్నారు. ఆక్వా ఉత్పత్తుల్లో దేశంలోనే ఏపీ 35 శాతం ఎగుమతులు చేస్తుందన్నారు. గతంలో మత్స్యశాఖ చేపట్టిన వినూత్న పథకాలకు ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చిందని ఇప్పటికే కొన్ని కేంద్రాలలో ఆక్వా ఉత్పత్తుల అమ్మకాలు ప్రారంభించామని తెలిపారు. ఆక్వా రైతులకు ఉచిత వ్యాపార లావాదేవీలుఅనుమతులు, గిట్టుబాటు ధరలు కల్పించేలక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుం దన్నారు. ఈకార్యక్రమంలో మత్స్యశాఖ ప్రత్యేక కార్యదర్శి మధుసుధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైకో పాలనా? సైకిల్ పాలనా!

≫ డియన్ఏ టిడిపియేనన్నారు. 1650 బస్సులను పెట్టి బీసీ సభకు బెదిరించి ప్రజలను తరలించారన్నారు. బీసీ మీటింగ్‌లో సీఎం జగన్ రెడ్డి ప్రసంగానికి ముందే కుర్చీలన్నీ ఖాళీ అయ్యాయన్నారు. జగన్‌రెడ్డి ఇచ్చేది గోరంత, వివిధ ట్యాక్సుల రూపేన దోచేది కొండంత అని చెప్పారు. జయహో బీసి కార్యక్ర మాన్ని తమ వద్ద నుంచి కాపీ కొట్టారన్నారు. జగన్‌రెడ్డికి తెలియకపోతే తనను అడిగినట్లయితే తాను ఏదో కొత్త స్లోగన్ రాసిచ్చేవాడినని చంద్రబాబు నాయుడు అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 140బీసీ కులాలకు రావాల్సిన సంక్షేమాన్ని వడ్డీతో సహా ఇస్తానని హామీ ఇచ్చారు. తమ హయాంలో ఐటీ ఉద్యోగాలు ఇస్తే జగన్‌రెడ్డి హయాంలో మటన్ దుకాణాలలో, మద్యం దుకాణాల్లో ఉద్యోగాలిస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే పరిశ్రమలన్ని తరలిపోయాయన్నారు. గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ అమరరాజా బ్యాటరీ సంస్థ తెలంగాణకు తరలిపోయిందని, అందుకు జగన్‌రెడ్డి సిగ్గుపడాలన్నారు. గంజాయి, హెరాయిన్ తదితర మత్తు పదార్థాలకు ఏపి అడ్డాగా మారిందన్నారు. రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ఢిల్లీ లిక్కర్ స్కామ్ కారణంగా ప్రిసీడింగ్ విధుల నుంచి తొలగించారని, అయితే జగన్‌రెడ్డికి ఏ మాత్రం సిగ్గుగా కూడా లేదన్నారు. ఇసుక, మట్టి, మద్యం, గ్రావెల్‌లో రాష్ట్రస్థాయిలో జగన్‌రెడ్డి దోచుకొంటుంటే పొన్నూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిలారి దోచుకొంటున్నాడన్నారు. మట్టి, కంకర, బ్లీచింగ్‌పౌడర్‌లో కమీషన్ కావాలని ఇక్కడి కిలాడికి, అక్రమ మైనింగ్‌లో ఎకరాకు రూ.30లక్షలు, లేఅవుట్ వేస్తే ఎకరాకు రూ.10లక్షలు లంచంగా ఇవ్వాలంటే నియోజకవర్గంలో కిలారి ఆగడాలు ఏవిధంగా ఉన్నాయో అర్థమవుతుందన్నారు. ఎమ్మెల్యే కిలారి అనుచరులు బియ్యం వ్యాపారి బర్నబాస్‌ను హతమార్చారన్నారు. గతంలో నియోజకవర్గంలో ఇలాంటి సంస్కృతి లేదని, కిలారి హయాంలో జరిగిందన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య చిట్టా అంతా తన వద్ద ఉందని అధికారంలోకి వచ్చాక ఎవరినీ వదిలే ప్రశ్నేలేదన్నారు. జగన్‌రెడ్డి తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మంచి పనులు చేయకపోయినా చెడు పనులు చేయలేదని, అందుకే తాను వైఎస్సార్ గురించి అప్పుడప్పుడు చెప్తుంటానన్నారు. నాడు ఓట్ల కోసం నాటకాలు ఆడి ఇప్పుడు అమరావతిని చంపాలని జగన్‌రెడ్డి చూస్తున్నారన్నారు. కర్నూలు నుంచి వైజాగ్ వరకు ఎవరూ మూడు రాజధానులు కోరుకోవడం లేదని, ఏకైక రాజధాని అమరాతినే కోరుకొంటున్నారన్నారు. దేశంలోకానీ, ప్రపంచంలో కానీఎక్కడైనా మూడు రాజధానులున్నాయా? అని ప్రశ్నించారు. 2003లో అలిపిరిలో 23 క్లెయిమోర్ మైన్స్‌కే భయపడలేదు. కేసులకు భయపడతానా చెప్పండి తమ్ముళ్ళు అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ 35 సంవత్సరాల నుంచి తమ కుటుంబం ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తుందని, ఇక్కడి ప్రజల ఆదరాభిమానాలను మరువలేనని చెప్పారు. అధికారం వున్నా లేకున్నా ప్రజల పక్షమే తాను ఉంటానని, అధికారం తమకేమి కొత్త కాదని చెప్పారు. నాలో ఊపిరి ఉన్నవరకు నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు వెనుకడుగు వేసే ప్రశ్నేలేదన్నారు. సభలో గుంటూరుజిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్, స్థానిక నాయకులు బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహమ్మద్‌ఖాన్, ఆకుల సాంబశివరావు, వడ్రాణం హరిబాబు, యరసాని శ్రీరామమూర్తి, తోటప్రసాద్, నన్నపనేని ప్రభాకరరావు, చలమశెట్టి సీతారామయ్యపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**9-12-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి జ్యేష్ఠ
పాడ్యమి ఉ.09-14; మృగశిర మ.01-34
వర్జ్యం రా.10-47 ల 2-32
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు శుభ యోగం. దేశాంతర ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**వృషభం:** శత్రువులు మిత్రులవుతారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మిథునం:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కర్కాటకం:** కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది. మిత్రులను కలుసుకుంటారు.

**సింహం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కన్య:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. క్రయ-విక్రయాలు యథాతథం.

**తుల:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. చిరు వ్యాపారులకు ఆశాజనకంగా ఉంటుంది.

**వృశ్చికం:** వివాదాలు సమసిపోతాయి. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

**ధనుస్సు:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. వ్యాపారులకు సామాన్యం.

**మకరం:** తీర్థ యాత్రలు చేస్తారు. బ్యాంకు రుణాలు తీర్చి ఊరట పొందుతారు.

**కుంభం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. సహోద్యోగులతో సఖ్యత ఏర్పడుతుంది.

**మీనం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 65.17కోట్లు
మరణాలు-66.52 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 235
మరణాలు - 3

**తెలంగాణలో**
తాజా కేసులు- 9
మృతులు -0

# మెరిసిన కమలం

≫ గతంలో కాంగ్రెస్ 1985లో అప్పటి ఆ పార్టీ నేత మాధవ్‌సిన్హ్ సోలంకీ నేతృత్వంలో 149 సీట్లతో విజయం సాధించడం ఓ రికార్డు. కాగా, ఇప్పుడా రికార్డును బిజెపి బ్రేక్ చేసింది. తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ 17 స్థానాలకే పరిమితం కాగా, 5 సీట్లు సాధించిన ఆమ్ ఆద్మీ పార్టీ గుజరాత్‌లో కొత్తగా ఖాతా తెరిచినట్టయింది. మరో నాలుగు స్థానాల్లో స్వతంత్రులు గెలుపొందారు. గుజరాత్‌లో గత ఆరు ఎన్నికల్లోనూ బిజెపి వరుస విజయాలు సాధిస్తూ వచ్చింది. 1995లో తొలిసారి గుజరాత్‌లో 121 సీట్లు గెలుచుకొని బిజెపి అధికారం చేపట్టింది. 2001 అక్టోబర్‌లో గుజరాత్ ముఖ్యమంత్రిగా మోడీ మొదటిసారి అధికారం చేపట్టారు. ఆ తర్వాత 2002లో జరిగిన ఎన్నికల్లో 127 స్థానాలతో తిరిగి అధికారం నిలబెట్టుకున్నారు. ఆ తర్వాత జరిగిన ప్రతి ఎన్నికలోనూ విజయం సాధిస్తూ..తాను ప్రధాని పదవి చేపట్టే వరకూ ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కొనసాగారు. తాజా ఎన్నికల్లో 156 స్థానాలను గెలుచుకున్న బిజెపి రెండు రికార్డులను సాధించింది. అందులో మొదటి రికార్డు అత్యధిక స్థానాల్లో విజయం సాధించి అధికారం చేపట్టడం. కాగా, రెండో రికార్డు ..ఏడుసార్లు వరుసగా అధికారాన్ని కైవసం చేసుకోవడం. వరుసగా ఏడుసార్లు ఓ రాష్ట్రంలో అధికారం చేపట్టిన రెండోపార్టీగా బిజెపి రికార్డు సృష్టించింది. గతంలో ఈ రికార్డు పశ్చిమబెంగాల్‌లో సిపిఐ(ఎం) పేరుతో నమోదైంది. 1977 నుంచి 2011 వరకు 34 ఏళ్లపాటు బెంగాల్‌ను సిపిఐ(ఎం) పాలించింది.

**మోడీ ఇమేజ్‌తో:** ప్రధాని నరేంద్రమోడీకి జాతీయంగానేగాక, అంతర్జాతీయంగానూ ఉన్న ఇమేజ్ ఈసారి ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాలు గెలవడానికి కారణమైందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. గుజరాత్‌లో కాంగ్రెస్‌ను కోలుకోకుండా చేయడంలో మోడీ అనుసరించిన వ్యూహం ఫలించిందని విశ్లేషకులు చెబుతున్నారు. 2014లో ప్రధాని పదవిని చేపట్టడం ద్వారా తాను జాతీయ రాజకీయాల్లో తీరిక లేకుండా ఉన్నప్పటికీ తన సొంత రాష్ట్రంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నది అందరూ అంగీకరించేదే. అయితే, 2017 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఎదురైంది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ 77సీట్లలో గెలుపొందగా, బిజెపి 99 సీట్లు గెలుచుకొని మెజార్టీ మార్క్‌కన్నా కొన్ని సీట్లు మాత్రమే అధికంగా సాధించి అధికారం నిలబెట్టుకుంది. ఆ సమయంలో పటీదార్ల రిజర్వేషన్ ఉద్యమం కారణంగా ఆ వర్గానికి చెందినవారు బిజెపికి దూరం కావడమే కారణమని గ్రహించారు. దాంతో, ఆ వర్గానికి చెందిన భూపేంద్ర పాటిల్‌కు ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టడం ద్వారా తిరిగి వారిని తమవైపు ఆకర్షించగలిగారు. అంతేగాక, పటీదార్ ఉద్యమానికి నాయకత్వం వహించిన హార్దిక్ పటేల్‌ను కాంగ్రెస్ నుంచి తమవైపు లాక్కున్నారు. హార్దిక్ ఈ ఎన్నికల్లో బిజెపి తరఫున పోటీ చేసి గెలుపొందారు కూడా.. మరోవైపు తానే అంతా అన్నట్టుగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ చురుగ్గా పాల్గొన్నారు. దాదాపు 20 రోజులపాటు అక్కడే మకాం వేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కేంద్రంలో అధికారం చేపట్టిన తర్వాత ప్రధాని మోడీ తన సొంత రాష్ట్రానికి అధికంగా పెట్టుబడులు వచ్చేలా పక్షపాత ధోరణితో వ్యవహరించారన్న విమర్శలు కూడా ప్రాంతీయ పార్టీల నుంచి వచ్చాయి. వాస్తవాలు చూసినా ఆ విమర్శలు నిజమనిపించేలా ఉండటం గమనార్హం. ప్రధానిగా మోడీ అధికారం చేపట్టిన తర్వాత విద్యుత్, పెట్రోకెమికల్, డిజిటల్ సాంకేతికత, తదితర రంగాల్లో రూ.లక్షల కోట్ల పెట్టుబడులు గుజరాత్‌కు వెళ్లాయి. ఒక్క రిలయన్స్ సంస్థే దాదాపు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు ఆ సంస్థ అధినేత ముకేశ్ అంబానీ ఇటీవల చెప్పడం ఓ ఉదాహరణ. రూ.22 వేల కోట్ల పెట్టుబడులతో సైన్యానికి ఎయిర్‌క్రాఫ్ట్‌లు తయారు చేసే ప్రాజెక్ట్ కోసం గుజరాత్ ప్రభుత్వంతో టాటా ఎయిర్‌బస్ ఇటీవల ఓ ఒప్పందం చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఢిల్లీ..ముంబయి ఎక్స్‌ప్రెస్ హైవేను అహ్మదాబాద్, వడోదర, సూరత్ మీదుగా నిర్మిస్తున్నారు. రూ.98 వేల కోట్లతో చేపడుతున్న ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ఢిల్లీ నుంచి ముంబయికి 12 గంటల్లోనే ప్రయాణించే వెసులుబాటు ఉంటుంది.

# విరిసిన హస్తం

≫ దింది. ఆప్ అక్కడ ఖాతా తెరవలేకపోయింది. ఇతరులు మూడు స్థానాల్లో గెలిచారు.

**హిమాచల్ ఓటర్లకు రాహుల్ కృతజ్ఞతలు:** తమ పార్టీకి మెజార్టీ సీట్లు కట్టబెట్టినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హిమాచల్‌ప్రదేశ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అంకితభావంతో పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేశారని రాహుల్ కొనియాడారు. ప్రజలకు పార్టీ చేసిన వాగ్దానాలను త్వరలోనే నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. మరోవైపు గుజరాత్ ఫలితాలపైనా రాహుల్ స్పందించారు. ఆ రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తామన్నారు. పార్టీని పునర్వ్యవస్థీకరించేందుకు కృషి చేస్తామన్నారు.

**ఒక్క శాతం ఓట్ల తేడాతోనే కాంగ్రెస్ గెలుపు : సిఎం జైరామ్ ఠాకూర్:** తమ పార్టీ ఓటమి పట్ల హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ స్పందించారు. ఈ ఎన్నికల్లో కేవలం ఒక్క శాతం కంటే తక్కువ ఓట్ల తేడాతో తాము అధికారానికి దూరమయ్యామని ఠాకూర్ అన్నారు. రాష్ట్ర చరిత్రలోనే కాంగ్రెస్ అతి తక్కువ ఓట్లతో విజయం సాధించిందన్నారు. ఏదేమైనా తాను ఎన్నికల ఫలితాలను గౌరవిస్తానన్నారు. కాంగ్రెస్ త్వరలో తమ ముఖ్యమంత్రిని ఎన్నుకొని రాష్ట్రాభివృద్ధికి పని చేస్తుందని ఆశిస్తున్నట్లు ఠాకూర్ పేర్కొన్నారు.

## SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:08/12/22

**DAY - SINGAM SERIES Dr No:164**
1st Prize Rs.100000/- 435726
2nd Prize Rs.7000/- 32183
3rd Prize Rs.3500/-
01619 20864 21868 28466 40751
41780 53245 53478 85441 90317
4th Prize Rs.200/-
0026 1904 2248 3564 3952 4353 5818
7085 9555 9957
5th Prize Rs.100/-
0226 0324 0934 3166 3642 3894 6115
7242 7653 8975
6th Prize Rs.50/-
0058 1642 3254 4419 5870 7572 8554
0085 1712 3337 4423 6041 7602 8957
0117 1764 3530 4427 6061 7761 9041
0274 1900 3583 4837 6093 7861 9290
0397 1948 3653 4921 6153 7976 9342
0457 2166 3711 4969 6450 7997 9468
0468 2171 3810 5008 6481 8006 9737
0495 2195 3811 5165 6528 8138 9799
0713 2398 4108 5194 6575 8181 9834
0835 2449 4120 5276 6644 8322 9956
0930 2524 4172 5461 6894 8346
1036 2528 4188 5491 7100 8371
1063 2598 4191 5648 7162 8393
1392 2768 4221 5728 7230 8505
1427 3236 4307 5744 7488 8540

**DAY - KUIL SERIES Dr No:164**
1st Prize Rs.100000/- 636752
2nd Prize Rs.7000/- 06909
3rd Prize Rs.3500/-
04055 06413 16243 41490 48234
69686 83771 85802 97176 98029
4th Prize Rs.200/-
0078 2018 2540 2716 4280 6439 7423
9386 9396 9487
5th Prize Rs.100/-
2820 5111 5598 5928 6549 6587 6652
6680 7932 9158
6th Prize Rs.50/-
0042 1131 2994 4667 6245 7913 9047
0075 1451 3192 4668 6312 8090 9151
0089 1637 3745 4789 6419 8274 9266
0141 1709 3884 4957 6424 8309 9548
0214 1925 3939 4999 6483 8311 9664
0296 2036 4037 5002 6938 8421 9712
0313 2097 4151 5447 7246 8424 9903
0318 2212 4163 5535 7314 8435 9939
0344 2379 4185 5602 7339 8610 9950
0385 2526 4225 5610 7364 8730 9984
0555 2582 4237 5739 7656 8806
0595 2743 4431 5796 7820 8816
0650 2799 4460 5880 7841 8906
0727 2884 4483 6030 7850 8993
1001 2935 4493 6113 7856 9033

## ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:08/12/22

**DAY - ROSA SERIES Dr No:164**
1st Prize Rs.100000/- 914785
2nd Prize Rs.7000/- 26421
3rd Prize Rs.3500/-
01959 15707 19763 26375 32635
50563 51745 53216 72002 75660
4th Prize Rs.200/-
0886 1828 3072 4356 6578 8210 8262
8984 9489 9559
5th Prize Rs.100/-
0527 0817 0825 1392 2007 2898 3033
3726 4041 4343
6th Prize Rs.50/-
0243 1428 2859 4423 6255 7702 9181
0250 1493 2971 4454 6317 7994 9189
0487 1705 3188 4538 6321 8102 9268
0514 1786 3326 4934 6411 8317 9271
0550 1853 3472 5033 6683 8336 9426
0595 1976 3529 5179 6730 8352 9464
0635 2023 3535 5216 6746 8519 9530
0647 2225 3553 5385 6802 8532 9599
0814 2316 3625 5624 6905 8603 9696
0852 2378 3904 5776 6994 8731 9903
0878 2479 3906 5821 7297 8798
0931 2694 3968 5893 7306 8895
1195 2744 4082 6049 7470 8976
1222 2810 4338 6165 7534 8987
1257 2827 4347 6222 7564 9038

**DAY - DEER SERIES Dr No:164**
1st Prize Rs.100000/- 962319
2nd Prize Rs.7000/- 11223
3rd Prize Rs.3500/-
10822 11526 11796 38589 53551
54711 57121 60829 68878 94120
4th Prize Rs.200/-
0210 0869 1361 1710 2429 2814 2837
4577 6987 7843
5th Prize Rs.100/-
1240 1322 1854 2051 4470 4484 5208
6553 8149 9138
6th Prize Rs.50/-
0228 2023 3507 4561 6669 7987 9330
0274 2227 3756 4623 6942 8073 9482
0319 2367 3826 4796 7085 8152 9485
0442 2482 3842 5111 7113 8175 9603
0631 2629 3884 5181 7145 8206 9662
0746 2717 3901 5214 7167 8271 9697
0753 2870 4116 5496 7182 8446 9733
0854 2879 4117 5943 7201 8519 9793
0891 3124 4143 5964 7237 8562 9891
0948 3168 4146 5974 7293 8672 9925
1035 3193 4249 6078 7406 8764
1281 3230 4314 6102 7569 8792
1729 3364 4475 6253 7690 8984
1807 3440 4513 6393 7976 9137
2002 3467 4556 6569 7977 9265

## THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:08/12/22

**DAY - THANGAM SERIES Dr No:164**
1st Prize Rs.100000/- 547638
2nd Prize Rs.7000/- 60307
3rd Prize Rs.3500/-
00137 09632 16507 23277 30905
45990 62554 69172 87124 91396
4th Prize Rs.200/-
0808 1200 1392 2099 2657 2666 2849
3549 4070 9596
5th Prize Rs.100/-
1219 2510 2780 4178 4642 4760 4774
5602 7132 7943
6th Prize Rs.50/-
0389 2023 2968 4385 5912 7229 8985
0468 2036 2997 4520 5933 7394 9677
0587 2201 3063 4654 6034 7479 9683
0588 2255 3178 4688 6083 7486 9707
0607 2294 3237 4777 6351 7642 9720
0615 2471 3278 4825 6479 7675 9754
0725 2535 3291 4950 6543 7817 9772
1021 2539 3350 5057 6744 7863 9887
1039 2550 3401 5100 6814 8042 9889
1100 2597 3536 5441 6878 8167 9924
1329 2659 3649 5541 6917 8436
1367 2684 3802 5669 7093 8474
1577 2726 3931 5790 7107 8611
1768 2854 4143 5792 7140 8720
1817 2946 4261 5906 7168 8974

**DAY - VAIRAM SERIES Dr No:23**
1st Prize Rs.50000/- 169671
2nd Prize Rs.7000/- 39830
3rd Prize Rs.3500/-
03139 05443 08681 14855 20188
25344 28634 38269 41248 45664
4th Prize Rs.200/-
0405 2119 2212 3024 3569 3653 6733
7172 7359 7911
5th Prize Rs.100/-
0431 0593 1423 3255 4961 5288 6466
6985 9883 9956
6th Prize Rs.50/-
0153 1954 3007 4819 5646 7387 9450
0227 2089 3155 4822 5845 7474 9465
0261 2115 3199 4947 5893 7709 9485
0262 2121 3459 5024 6061 7817 9504
0296 2276 3472 5027 6103 7870 9669
0425 2360 3501 5148 6120 7996 9689
0531 2391 3541 5152 6197 8292 9801
0583 2448 3557 5155 6433 8530 9902
0865 2494 3972 5164 6518 8733 9928
0866 2540 4238 5224 6545 8754 9972
1542 2682 4411 5267 6619 8879
1629 2732 4440 5352 6887 8896
1718 2749 4606 5368 6951 9115
1719 2840 4686 5598 7275 9123
1930 2868 4795 5610 7308 9318

## NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:08/12/22

**DAY - NALLANERAM SERIES Dr No:164**
1st Prize Rs.50000/- 429537
2nd Prize Rs.7000/- 75245
3rd Prize Rs.3500/-
06907 07773 33539 37639 39264
47769 55037 68817 75246 94948
4th Prize Rs.200/-
0265 0541 1578 1582 2975 3303 3462
6270 9176 9311
5th Prize Rs.100/-
0254 1674 1676 4143 4418 6540 7852
8763 9149 9407
6th Prize Rs.50/-
0110 1105 2215 4371 5907 7153 8688
0128 1116 2355 4417 5975 7387 9108
0182 1144 2865 4433 6262 7573 9137
0270 1243 3361 4617 6273 7787 9205
0315 1253 3404 5014 6308 7804 9273
0458 1343 3479 5036 6508 7835 9279
0476 1358 3536 5141 6552 7890 9581
0497 1429 3805 5151 6567 7986 9710
0513 1463 3843 5276 6784 8038 9732
0717 1535 4082 5309 6816 8126 9969
0824 1639 4109 5421 6849 8155
0935 1772 4153 5637 6932 8310
0959 1849 4218 5674 6934 8391
0999 1998 4279 5691 7043 8412
1003 2034 4343 5809 7118 8653

**DAY - MANI SERIES Dr No:23**
1st Prize Rs.50000/- 154196
2nd Prize Rs.7000/- 69155
3rd Prize Rs.3500/-
02024 04046 18184 26738 36079
40632 55955 86477 96612 99315
4th Prize Rs.200/-
1019 1121 1188 2370 4392 6324 6476
6944 8139 9878
5th Prize Rs.100/-
0755 1107 5338 6781 7080 7621 7980
8152 8515 8887
6th Prize Rs.50/-
0176 2280 4253 5024 6719 8163 8800
0188 2291 4291 5277 6735 8167 8844
0269 2300 4309 5286 6760 8274 8928
0517 2383 4527 5315 6837 8298 9044
0599 2453 4590 5579 7040 8336 9143
0658 2649 4683 5622 7090 8352 9161
0884 3006 4693 5682 7179 8421 9205
1003 3069 4701 5771 7182 8490 9245
1045 3325 4756 5826 7258 8507 9741
1125 3814 4769 6051 7350 8512 9798
1605 3969 4794 6283 7385 8623
1717 3974 4803 6286 7828 8662
1878 3999 4806 6401 7899 8726
2046 4055 4957 6412 7969 8766
2114 4142 4990 6433 8013 8780

## KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:08/12/22

**DAY - KUMARAN SERIES Dr No:164**
1st Prize Rs.50000/- 437240
2nd Prize Rs.7000/- 24993
3rd Prize Rs.3500/-
17176 19654 46013 51929 65681
71147 79543 85734 94589 98617
4th Prize Rs.200/-
0930 0943 1465 1502 4355 4548 6545
7437 9662 9842
5th Prize Rs.100/-
0560 1739 3350 3882 4142 4300 4862
7198 8094 8837
6th Prize Rs.50/-
0006 1782 3507 5065 6752 8318 9205
0035 1814 3563 5067 6940 8381 9224
0180 1882 3781 5294 6951 8399 9337
0253 1899 3798 5426 6976 8490 9387
0353 1924 3799 5655 7063 8493 9478
0601 2041 3826 5702 7139 8620 9584
0952 2756 3918 5711 7207 8759 9661
1037 2829 4089 5720 7233 8823 9710
1151 2896 4327 6142 7369 8836 9737
1308 3116 4363 6191 7557 8888 9748
1341 3356 4704 6264 7588 8951
1357 3363 4775 6389 7939 8973
1646 3380 4919 6644 8006 8985
1697 3428 5004 6667 8059 8990
1705 3506 5044 6684 8076 9118

**DAY - VISHNU SERIES Dr No:164**
1st Prize Rs.50000/- 746769
2nd Prize Rs.7000/- 82317
3rd Prize Rs.3500/-
18100 18173 29848 30751 32413
43552 51174 62617 71164 94466
4th Prize Rs.200/-
0640 0824 0898 3095 5803 6656 7601
8237 9866 9881
5th Prize Rs.100/-
0237 0439 2472 3248 3713 7111 7541
7543 8166 9751
6th Prize Rs.50/-
0078 0826 2639 4413 5986 7180 8669
0149 1025 2650 4532 6011 7215 8765
0186 1319 2719 4972 6149 7243 8869
0275 1468 2791 4984 6259 7247 8877
0279 1615 2924 5058 6343 7354 9282
0530 1675 3103 5109 6408 7468 9292
0584 1735 3370 5120 6452 7505 9637
0600 1821 3427 5250 6567 7555 9673
0636 1950 3663 5416 6596 7569 9686
0677 1981 3685 5564 6601 7628 9784
0684 2116 3867 5579 6738 7998
0728 2144 3979 5615 6742 8159
0735 2158 4082 5720 6964 8426
0754 2400 4098 5852 7004 8497
0787 2570 4164 5962 7116 8543

## SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:08/12/22

**SWARNALAXMI SERIES Dr No:164**
1st Prize Rs.50000/- 952284
2nd Prize Rs.7000/- 63444
3rd Prize Rs.3500/-
17622 28217 39741 41440 52537
63110 74312 85662 96225 96725
4th Prize Rs.200/-
0096 2864 3859 4450 4784 5548 6455
7299 7639 8404
5th Prize Rs.100/-
0305 4750 5828 6121 6474 6675 6951
7651 8283 9030
6th Prize Rs.50/-
0138 1620 2576 4369 6074 7360 8693
0504 1692 2609 4761 6253 7365 8757
0626 1902 2653 5034 6418 7441 8886
0652 1947 2767 5102 6443 7533 9038
0874 1989 2833 5105 6459 7645 9153
1030 2038 2904 5237 6668 7673 9318
1032 2098 2907 5281 6700 7717 9481
1101 2159 3003 5343 6701 7758 9657
1115 2203 3289 5490 6829 8225 9965
1131 2259 3309 5575 6845 8258 9997
1183 2350 3436 5584 6895 8290
1292 2352 3693 5696 6918 8351
1412 2368 3986 5743 6943 8527
1436 2432 4142 5774 7251 8555
1617 2470 4203 5899 7342 8685

**DAY - LION SERIES Dr No:23**
1st Prize Rs.50000/- 527749
2nd Prize Rs.7000/- 51981
3rd Prize Rs.3500/-
16415 27177 38533 49397 51431
62848 73110 73914 84337 95409
4th Prize Rs.200/-
0904 0936 1679 2076 2728 3488 4361
6769 7377 9044
5th Prize Rs.100/-
0725 2066 2299 2925 3730 4440 6103
7184 9275 9595
6th Prize Rs.50/-
0015 1575 3123 4000 5774 7369 9115
0211 1616 3147 4407 5878 7384 9116
0354 1620 3190 4527 5915 7549 9124
0366 1668 3600 4602 6286 7560 9388
0630 1673 3621 4755 6338 8011 9616
0693 1731 3636 4832 6429 8139 9725
0695 1757 3684 4883 6431 8161 9831
0740 1852 3703 4974 6553 8227 9938
1000 1985 3824 5004 6738 8688 9946
1002 2210 3874 5019 6869 8909 9953
1092 2460 3889 5196 6954 8959
1143 2530 3895 5423 6985 9010
1240 2903 3896 5483 7015 9015
1252 2906 3907 5650 7088 9110
1505 3077 3990 5678 7306 9113

## సిఎంఒ అధికారులకు శాఖలు కేటాయింపు

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేస్తున్న ఐఎఎస్ అధికారులకు శాఖలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.ఐఎఎస్ అధికారుల బదిలీలు ఇటీవల జరిగిన నేపథ్యంలో పలువురు సీనియర్ అధికారులను సీఎంవోకు కేటాయించారు.సీఎంవో నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఒకరిని నియమించారు.మరొకరు కేంద్ర సర్వీసులకు వెళ్ళారు.సీఎంవోకు బదిలీపై వచ్చిన అధికారులకు తాజాగా వివిధ శాఖలను కేటాయంచారు. ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శిగా నియమితులైన పూనం మాల కొండయ్యకు సాధారణ పరిపాలనశాఖతో పాటుగా విద్యా, వైద్యం, ఆరోగ్యం వ్యవసాయం పరిశ్రమలతో పాటు మొత్తం 10శాఖలకు చెందిన అంశాలను కేటాయించారు.అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కూడా పూనం మాలకొండయ్య పర్యవేక్షిస్తారు.సీఎం కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డికి ఆర్థిక, హోం, జలవనరుల శాఖలతో సహా 7అంశాలను పర్యవేక్షిస్తారు. సీఎంవోలో అదనపు కార్యదర్శిగా ఉన్న రేవు ముత్యాలరాజు రెవెన్యూ,రవాణా,పర్యాటక తదితరంశాలను పర్యవేక్షించనున్నారు.జాయింట్ సెక్రటరీ హోదాలో ఉన్న నారాయణ్ భరత్‌గుప్తా పంచాయతీరాజ్, సచివాలయాలు, ఐటీ, గృహనిర్మాణం తదితరంశాలను పర్యవేక్షిస్తారని తన ఉత్తర్వుల్లో వెల్లడించింది.

## భక్తులకు 14గంటలు నిరంతరాయంగా అన్నప్రసాదాలు :టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల,డిసెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** వెంకన్న దర్శనార్థమ్ తిరుమలకు విచ్చేసిన భక్తులకు రుచిగా శుచిగా అన్నప్రసాదాలు వడ్డిస్తున్న మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదభవనంలో రోజుకు 14గంటలు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. 1983లో ప్రారంభించిన అన్నదాన కార్యక్రమం 2009లో తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో భక్తులకు అత్యద్భుతంగా అన్నప్రసాదాలు అందిస్తున్నామన్నారు. గురువారం ఉదయం తిరుమలలోని అన్నప్రసాద భవనంలో శ్రీవారి ప్రాసెస్సు ఆయుధ్వజ నిర్వహించారు. శ్రీవారి దర్శనార్థం విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి ఆకలి కలగకుండా, నిర్విఘ్నంగా అన్నప్రసాదవితరణ జరగాలని ఇఒ ధర్మారెడ్డి ఆకాంక్షించారు. అనంతరం అన్నప్రసాదాల తయారీకి వినియోగించే సామాగ్రి, యంత్రాలకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ శెల్వం, ప్రత్యేక అధికారి జిఎల్ఎన్ శాస్త్రి, ఆరోగ్యాధికారిణి డాక్టర్ శ్రీదేవి, విజిఒ బాలిరెడ్డి, ఏఇఒలు గోపీనాథ్,గంగాధరం సిబ్బంది పాల్గొన్నారు.



## 16న బెంగుళూరులో శ్రీనివాసకల్యాణం



**తిరుమల,డిసెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి వారి కల్యాణోత్సవం ఈనెల 16వతేదీ శుక్రవారం కర్నాటక రాజధాని బెంగుళూరు నగరంలో నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఈ మేరకు గురువారం ఉదయం టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, విజిఒ మనోహర్, డిఇ రవిశంకర్‌రెడ్డి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, శ్రీనివాసకల్యాణం దాత, కర్నాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి ప్రతినిధి అశ్విన్,బెంగుళూరు పోలీసు అధికారులు కల్యాణోత్సవం వేదికను పరిశీలించారు. బెంగుళూరు మహానగరంలోని రాంనగర స్టేడియంలో ఈనెల 16వతేదీ సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 8గంటల వరకు శ్రీనివాసకల్యాణాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లుపై జెఇఒ సదాభార్గవి సూచనలు చేశారు. వేదిక నిర్మాణం, విద్యుత్, పుష్పాలంకరణలు, భద్రత ఏర్పాట్లపై చర్చించారు. స్వామివారి కల్యాణం సందర్భంగా హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై అధికారులకు సూచనలు చేశారు.

## బిజెపితోనే దేశప్రగతి:పురందేశ్వరి

**ఒంగోలు టౌన్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** బిజెపితోనే దేశప్రగతి అని,గుజరాత్ ఎన్నికల విజయం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని తెచ్చిందని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.ప్రియదర్శిని లా కాలేజి భవన ప్రారం భోత్సవంలో పాల్గొన్న మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధ్యం కాదని నీతి ఆయోగ్ చెప్పాక గత ముఖ్యమంత్రి రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజి అంగీకరించారని, అన్నీ తెలిసికూడా వైసిపి నేతలు రాద్ధాంతం చేయడం తగద న్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాల సహకరిస్తున్నదని,నిధుల దారి మళ్ళింపుపై ప్రభుత్వం సమాధానం చెప్పాల్సి ఉందేనన్నారు. జిఎస్‌టి పరిధిలోకి పెట్రోల్ వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకారం తెలపకపోవడం వలనే ధరల నియంత్రణ లేదని,కేంద్ర ప్రభుత్వం రెండు పర్యాయాలు ఎక్సైజ్ డ్యూటీ తగ్గిం చిందని గ్రహించాలన్నారు.బిసిలను ఉద్ధరిస్తున్నామన్న రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లిక్కర్ స్కాం నుండి ప్రజల దృష్టి మర ల్చేందుకు తెలంగాణ ప్రభుత్వం షర్మిలపై కక్షసాధింపుకు దిగడం దారుణమన్నారు. విలేకర్ల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శిరసనగండ్ల శ్రీనివాసులు,జిల్లా ఉపాధ్యక్షులు పివి శివారెడ్డి,జిల్లా కార్యదర్శి గౌతమ్‌అశోక్,పార్టీ సీనియర్ నేత దారా సాంబయ్య పాల్గొన్నారు.



## జర్నలిస్టులు మానసిక ఒత్తిడికి లోనుకాకూడదు

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** వృత్తిలోను వ్యూహాత్మకత, నిపుణతను పాత్రికేయులు అలవర్చుకోవాలని పలు వక్తలు ఉద్బోదించారు.వత్తిడి లేకుండా వృత్తిని నిర్వహించాలన్నారు.వేగంగా సమాచారాన్ని తెలుసుకోవడం ఎంత ముఖ్యమో,అందుకు అనుగుణంగా మంచి ప్రణాళికతో అడుగులు వేయడం మంచిదన్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో సి.రాఘవాచారి ఏపీ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల్లో మానసిక వత్తిడిని తగ్గించే పరిష్కారాల మార్గాలపై పత్యేక అవగాహన సదస్సు గురువారం జరిగింది.ఈ శిబిరాన్ని ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయనతో పాటుగా ప్రభుత్వ సలహదారులు(కమ్యూనికేషన్స్) జీవీడీ కృష్ణమోహన్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.పాత్రికేయులకు పలు సూచనలు చేసారు. ప్రెస్ అకాడమీ ప్రధాన కార్యదర్శి కొల్లిపర బాలగంగాధర్ తిలక్ సభలో ప్రెస్ అకాడమీ ద్వారా పాత్రికేయులకు లభించే సదుపాయాలు,ఇతర అవకాశాలను వివరించారు.సభలో ప్రఖ్యాత మానసిక వైద్యనిపుణుడు డాక్టర్ ఇండ్ల రామ సుబ్బారెడ్డి విలేకరులకు వత్తిడి నుంచి విముక్తి తదితరంశాలపై మార్గదర్శనం చేసారు.వర్తమాన వ్యవస్థలో మీడియా పాత్ర కీలకమైందన్నారు.ఎవ్వరు సమాచారాన్ని ముందు అందిస్తారనే పోటీ వాతావరణం ఉందన్నారు.నిజానికి చక్కటి అవగాహనతో వ్యవహరిస్తే ఈ సమస్య ఉండదన్నారు.




మానసిక వత్తిడి,పరిష్కారమార్గాలపై ప్రెస్ అకాడమీ నిర్వహించిన అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న అకాడెమీ చైర్మన్ కొమ్మినేని

# తిరుమలలో అవినీతి రాజ్యం!?

## దుమారం రేకెత్తిస్తున్న రమణదీక్షితుల ట్వీట్

**తిరుమల,డిసెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో అవినీతి రాజ్యమేలుతోందని,దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వివిధ కులాలకు చెందిన 54 కుటుంబాలు వంశపారంపర్యంగా సేవలు చేస్తున్నాయి. 30/87 యాక్ట్‌తో వీరిని తొలగించారు. ప్రస్తుతం తిరుమలలో అవినీతి రాజ్యమేలుతోందంటూ చేసిన ట్వీట్ సంచలనంగా మారింది. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో గౌరవ ప్రధాన అర్చకులుగా వ్యవహరిస్తున్న డాక్టర్ ఏవి రమణదీక్షితులు చేసిన ట్వీట్ తాజాగా వివాదాస్పదంగా మారి దుమారం రేపుతోంది.అయితే తిరుమలలో ఎవరు,ఎలా ఇక్కడ అనే అంశాలు దీక్షితులు తన ట్వీట్‌లో వెల్లడించకపోవడం కొసమెరుపు. గతంలోనూ టిటిడిలో బ్రాహ్మణ వ్యతిరేక శక్తులున్నాయని, వారు ఆలయ విధానాలతో బాటు అర్చక వ్యవస్థను నాశనం చేసేలోపు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ముఖ్యమంత్రి జగన్‌ను కూడా ట్వీట్‌లో రమణదీక్షితులు ట్యాగ్ చేశారు. అంతకుముందు వంశపారంపర్య అర్చకత్వానికి సంబంధించి ఏకసభ్య కమిటీ ఇచ్చిన నివేదికపై ప్రకటన చేస్తారని అర్చకులు భావించారన్నారు. అయితే ఈ విషయంపై గతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రకటన చేయకపోవడంతో అర్చకులను తీవ్రనిరాశపరిచిందని దీక్షితులు వ్యాఖ్యానించారు. మళ్లీ తాజాగా తిరుమలలో అవినీతి రాజ్యమేలుతోందని ట్వీట్ చేయడం సంచనం కలిగిస్తోంది.2018లో టిటిడిలో అప్పటి ప్రభుత్వం, పాలకమండలి పెద్దలు వంశపారంపర్య అర్చక వ్యవస్థలేదని, 60యేళ్లు పైబడిన వారిని పదవీ విరమణపేరుతో తొలగించిన విషయం సంచలనం కలిగించింది. ఈవియంపై అప్పట్లోనే ఆలయ ప్రధాన అర్చకులుగా వ్యవహరించిన రమణదీక్షితులు మీడియాకెక్కడం, ప్రధాన న్యాయస్థానాలను ఆశ్రయించడం, ప్రస్తుత ముఖ్యమంత్రి ,అప్పటి ప్రతిపక్షనేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలసి వంశపారంపర్య అర్చకుల సమస్యలు విన్నవించారు. అర్ధాంతరంగా తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకునేలా తనవంతు కృషి చేశారు. ఈ నేపథ్యంలో 2019లో రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ బాధ్యతలతో తిరుమల తిరుపతి దేవస్థానంలో వంశపారంపర్య అర్చకులకు న్యాయం చేశారు. అప్పటికే ఆలయ ప్రధాన అర్చకుల నియామకం జరిగిపోవడంతో డాక్టర్ రమణదీక్షితులును గౌరవ ప్రధాన అర్చకులుగా ప్రభుత్వం నియమించిన విసయం విదితమే. అయితే కొంతవరకు రమణదీక్షితులు టిటిడి అధికారులు, పాలకమండలి తీరుపై అసహనం వ్యక్తం చేస్తూనే ఉన్నారు. తాజా ట్వీట్ ఎక్కడకు దారితీస్తుందో చూడాల్సిందేనని టిటిడి వర్గాలు చర్చించుకుంటున్నాయి.



### తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో

## సేవా టిక్కెట్ల ధరల పెంపు!?: మండిపడుతున్న భక్తులు

**తిరుమల,డిసెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామి పట్టపురాణి శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో పలు సేవా టిక్కెట్ల ధరలు పెంచడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సామాన్యభక్తులకు అమ్మవారి దర్శనం, సేవలను మరింత సులభతరం చేయాల్సిన ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఏకంగా సేవా టిక్కెట్ల ధరలు పెంపుదల చేయడం ఎంతవరకు మంచిదనే అసహనం వెంటుతున్నారు. గతంలో తిరుమల ఆలయంలో పలు రకాల సేవాటిక్కెట్ల ధరల పెంపుపై ప్రతిపాదనలు సిద్దంచేసిన టిటిడి యాజమాన్యం చర్చల దశలోనే దేశవ్యాప్తంగా ఉన్న భక్తుల నుంచి విమర్శలు, నిరసన వెల్లువెత్తడంతో వెనక్కుతగ్గారు. ప్రస్తుతం మళ్ళీ టిటిడి అనుబం ధంగా వున్న తిరుమల శ్రీవారి ఆలయం తరువాత పెద్ద సంఖ్యలో తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని భక్తులు దర్శించుకుంటున్నారు. సరాసరి రోజుకు 30వేలమంది వరకు భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. తిరుమల తరహాలోనే తిరుచానూరులో అమ్మవారి ఆలయంలో సేవలు, దర్శనం,నిత్యకైంకర్యాలు జరిపిస్తున్నారు. తాజాగా అమ్మవారి ఆలయంలో 100 రూపాయలు విఐపి టిక్కెట్ కొనుగోలుచేసి క్యూలైన్లో వెళ్ళే భక్తులను ఇప్పుడు సుపథం పేరుతో 200 రూపాయలు టిక్కెట్ పెంచడం మంచిదికాదని భక్తులు చెబుతున్నారు. అలాగే అమ్మవారి కుంకుమార్చనసేవ 200 రూపాయలు టిక్కెట్‌పై ఇద్దరు భక్తులను అనుమతించే టిటిడి అధికారులు ఆ ధరను 250 రూపాయలు పెంచి ఒక్కరికే దర్శనం కల్పిస్తామని చెబుతున్నారని భక్తులు అసహనం వెంటుతున్నారు. పెద్దసంఖ్యలో సకల రూపంలో టిటిడికి ఆదాయం సమకూరుతున్నా సామాన్యభక్తుల దర్శనాల సేవా టిక్కెట్ల ధరలు తిరుచానూరు ఆలయంలో పెంచడంపై పెదవివిరుస్తున్నారు. తిరుమలేశుని దర్శించుకున్న సామాన్యభక్తులు తప్పనిసరిగా తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకునేందుకు వెళుతున్నారు. ఈ సేవా టిక్కెట్ల, దర్శనాల ధరల పెంపు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని శ్రీవారి భక్తుడు పి.నవీన్ కుమార్‌రెడ్డి కోరారు.



## ప్రధాని మోడీకి పేదలు కనిపించడం లేదు: మాజీ ఎంపి బృందాకరత్

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ పెట్టుకున్న కళ్ళజోడుకు పేదలు కనిపించడం లేదని, పేదల పొట్టకొట్టి అంబానీ, అదానీల జేబులు నింపుతున్నారని మాజీ ఎం.పీ బృందాకారత్ విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 29వ మహాసభల సందర్భంగా ఏలూరుజిల్లా జంగారెడ్డిగూడెంలో గురువారం సాయంత్రం జరిగిన బహిరంగసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.


ఈ సభకు వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు దడాల సుబ్బారావు అధ్యక్షత వహించారు. బృందాకారత్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నవరత్నాలు గురించి చెబుతుందని, పేదల బతుకులు మార్చే అసలైన రత్నం భుమిని ఎందుకు పంచడం లేదని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదలపై, వ్యవసాయ కార్మికులను ఏ విధంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారో సవివరంగా తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎ.విజయ రాఘవన్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సమస్యలపై పోరాటాలు విస్తరించేందుకు మహాసభలు జరుగుతున్నాయన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ విధానాలు మార్చుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కేరళ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ చంద్రన్, ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వర్లు, షేక్ సాబ్జీ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం తదితరులు పాల్గొన్నారు.




గురువారం జంగారెడ్డిగూడెంలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతున్న బృందాకరత్

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురుదక్షిణామూర్తికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి,డిసెంబరు 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు.ఈ నేపథ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజుకా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్యాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.ఈ నేపథ్యంలో గురువారం ఆలయంలో స్వామి అమ్మవార్లకు నిర్వహించే నిత్యకళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



గురుదక్షిణామూర్తికి అలంకరణ చేపట్టి హారతులు ఇస్తున్న దృశ్యం

**గురుదక్షిణామూర్తికి విశేష పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప నుంచి ప్రవేశిస్తూనే మొట్టమొదట దర్శనమిచ్చేది. గురుదక్షిణామూర్తి. ఇక్కడ దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు.ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది.ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు.అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో పాలు,పెరుగు,పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతోఅలంకరించారు. వేద పండితుల వేదమంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతు లిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, టెంపుల్ ఇన్సెపెక్టర్ హరియాదవ్, స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరయ్యారు.

# జగనన్న రాజ్యంతోనే సర్వతోముఖాభివృద్ధి

### ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి రూరల్,డిసెంబర్ 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జగనన్న రాజ్యంతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమౌతుందని శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి అన్నారు.గురువారం ఆయన శ్రీకాళహస్తి మండలంలోని మారుమూల గ్రామాలైన యార్లపూడి సచివాలయ పరిధిలోని యార్లపూడి, బత్తరపల్లి,రాజుగుంట, రేపల్లి పరిసరాల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వం ప్రకటించినే గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాల్లో భాగంగా నియోజకవర్గంలోని గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు.ఆయనకు వైకాపా నాయకుడు రామచంద్రారెడ్డి భారీఎత్తున స్వాగతం ఏర్పాటు చేసారు. ఇంటింటి వద్ద మహిళలు హారతులిస్తూ స్వాగతం పలికారు. ప్రజలు పూల వర్షంతో ముంచెత్తారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని దీర్ఘకాలం తెలుగుదేశం పార్టీ ఒకే కుటుంబం పరిపాలించింది. శ్రీకాళహస్తి మండలం అభివృద్ధిగురించి పట్టించు కున్నారా? అని ప్రశిస్తూ ముందుకు సాగారు. జగనన్న పాలనలో వేలాది మందికి పక్కాగృ హాలు, సంక్షేమ పథకాలతో పాటు నిరుద్యోగులకు ఉపాధి కోసం పరిశ్రమలు, విద్యాసంస్థలు, విమా నాశ్రయం అభివృద్ధి,కేంద్ర విద్యాసంస్థలు వచ్చాయన్నారు. పరిశ్రమల స్థాపనతో మండలంలోని వేలాది మంది నిరోద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించారని జనానికి వివరిస్తు న్నారు. వికృతమాల సమీపంలో విమానాశ్రయం వద్ద ఏర్పాటుచేసిన డిక్సన్ పరిశ్రమతో నేడు ఎందరు నిరుద్యోగులు జీవనోపాధి కల్గి ఉన్నారని ప్రశ్నించారు. మీ సమస్యలుంటే నా దృష్టికి తీసుకురమ్మని ఎంఎల్ఏ పిలుపునిస్తూ తన మొబైల్ నెంబర్‌ను అందిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్నాయి మాయగాళ్ళు వస్తారు. మధ్యపెడతారు.ఎన్నికలు ముగిసిన తరువాత హైదరా బాదుకు బయలుదేరుతారు. ఎప్పుడూ మీకుఅందు బాటులో ఉంటే నాయకుడు కావాలా? చుట్టపు చూపుగా వచ్చేనాయకులు కావాలో తెల్చుకోవాల్సిన ఎన్నికలు త్వరలో రాబోతున్నాయని చైతన్య పరుస్తున్నారు.

**నిరుపేదలపై సిఎంకు ప్రత్యేక గుర్తింపు:** శ్రీకాళహస్తి మండలంలో నిరుపేదల కోసం సుమారు 25వేల మందికి ఇంటి నివేశన స్థలాలతో పాటు పక్కాగృహాలు ఒకే చోట కాలనీకి శంకుస్థాపన చేసిన సిఎం జగన్మోహన్‌రెడ్డి చొరవను ప్రజలు గుర్తించాలన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంపై సిఎంకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.ఇక శ్రీకాళహ స్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమాల్లో ఎంపిటిసి వెంకటరత్నమ్మ, రాఘవరెడ్డి, నరేష్,మనోహర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఎంపిడిఒ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి మండలంలో పర్యటిస్తున్న ఎంఎల్ఏ మధుసూధన్‌రెడ్డి

## జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం చింతలపూడిలో ఎన్టీఆర్ విగ్రహం తొలగింపు: అచ్చెన్నాయుడు



**మంగళగిరి, డిసెంబరు 8, ప్రభాతవార్త :** ఏలూరు జిల్లా చింతలపూడిలో ఎన్టీఆర్ విగ్రహం తొలగింపు జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శనమని టిడిపి రాష్ట్ర నాయకులు కింజరపు అచ్చెన్నాయుడు విమర్శించారు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన ఎన్టీఆర్‌కు జగన్‌రెడ్డి అధికారంలోనికి వచ్చాక ఎన్నో అవమానాలు జరిగాయన్నారు. రాష్ట్రంలోని అనేకచోట్ల ఎన్టీఆర్ విగ్రహాలను తొలగిస్తూ,ధ్వంసం చేస్తూ వైసీపీ గుండాలు వికృతానందం పొందుతున్నారని విమర్శించారు.జగన్మోహన రెడ్డి ప్రభుత్వ అవినీతి,అరాచకాలపై ప్రజలు ఆగ్రహించిన ప్రతిసారీ వారి దృష్టి మళ్లించేందుకు ఇలాంటి దిగజారుడు పనులకు పాల్పడుతున్నారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు.ప్రభుత్వ ఉదాసీన వైఖరే ఇలాంటి ఘటనలకు కారణం. గతంలోనూ ఎన్టీఆర్ విగ్రహానికి దుండగులు నిప్పుపెట్టారు. విగ్రహాలను ధ్వంసం చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఇలాంటి నీతిమాలిన చర్యలకు పాల్పడిన వారిలో ఒక్కరిపైనా అయినా ప్రభుత్వం చర్యలు తీసుకుందా? అని ప్రశ్నించారు.ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తున్న తెలుగుదేశం నేతలు, కార్యకర్తలపై ఆఘమేఘాల మీద అక్రమ కేసులు పెట్టి జైళ్లలో పెడుతున్న పోలీసులు ఆంధ్రుల ఆరాధ్యదైవం ఎన్టీఆర్ విగ్రహాలను ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోవడం దేనికి సంకేతమన్నారు. అధికార పార్టీకి ఒక న్యాయం మాకో న్యాయమా? వైసీపీ ప్రభుత్వ ప్రోత్సాహంతో ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని అచ్చెన్నాయుడు స్పష్టంచేశారు.



పీలేరు టీడీపీ మాజీ ఎంఎల్ఏ శ్రీనాధ్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తూ కండువా కప్పుతున్న సీఎం జగన్

## వైఎస్సార్సీలోకి పీలేరు టీడీపీ మాజీ ఎంఎల్ఏ శ్రీనాధ్‌రెడ్డి

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ,టీడీపీ నాయకుడు జీవీ శ్రీనాధ్‌రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.గురువారం సీఎం జగన్ కార్యాలయంలో ఆయన సమక్షంలో జీవీ శ్రీనాధ్‌రెడ్డి అధికారపార్టీలో చేసారు.ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు సీఎం జగన్. మాటలకన్నా కార్యచరణే కీలకమనే రీతిలో గత మూడేళ్ళుకుపైగా సీఎం జగన్‌ను గమనించి.ఆయన పార్టీ వైపుకు ఆకర్షితుడైనట్లు జీవీ శ్రీనాధ్‌రెడ్డి తెలిపారు.ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల్లో తాను కుడా బాధ్యతయుతమైన కార్యకర్త భాగస్వామ్యం పంచుకుంటానని సీఎం జగన్‌కు శ్రీనాధ్‌రెడ్డి తెలిపారు.తమ పనితీరు చూసి ఆకర్షితులైన శ్రీనాధ్‌రెడ్డికి సీఎం జగన్ స్వాగతం పలికారు.ఇది మంచి పరిణామని,అందరు సంఘటితంగా పని చేసి వచ్చే ఎన్నికల్లో పార్టీకి మరింత ఘనవిజయం సాధించే దిశలో కార్యోన్ముఖులు కావాలని సీఎం జగన్ పేర్కొన్నారు.శ్రీనాధ్‌రెడ్డితో పాటు పీలేరు నియోజకవర్గానికి చెందిన టీడీపీ నేతలు జీవీ రాకేష్‌రెడ్డిడ, ఎం,వెంకట కృష్ణారెడ్డి,వి.ఉమాకాంత్‌రెడ్డి, బి.నరేంద్రరెడ్డి, జి.నరేష్‌కుమార్ రెడ్డి వైకాంగ్రెస్ చేరారు.సీఎం జగన్ చేతులమీదుగా వైకాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎంపీ పీవీ మిధున్‌రెడ్డి, పీలేరు ఎంఎల్ఏ చింతల రామచంద్రారెడ్డి, మైనార్టీస్ కమిషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్ పాల్గొన్నారు.




## అంతరిక్ష కేంద్రం సమీపంలో తుఫాను వాతావరణం

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 8 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం సతీష్‌థవన్ స్పేస్‌సెంటర్ షార్ పరిసర ప్రాంతాల్లో మాండూస్ తుపాను వాతావరణం కనిపిస్తోంది. గురువారం సాయంత్రానికి ఈ ప్రాంతంలో పట్టపగలే చిమ్మ చీకట్లు కమ్ముకొని వాతావరణం భయపెడుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం ఏపీలోని దక్షిణ తీరప్రాంతంపైనే ఎక్కువగా ఉంటుందని ఇప్పటికే హెచ్చరికలు జారీచేసి ఉన్నారు. అటు తమిళనాడు ఉత్తరప్రాంతాన్ని కూడా ఆ రాష్ట్రప్రభుత్వం అప్రమత్తం చేసింది. శ్రీహరికోట సమీపంలో తీరం దాటుతుందని కొన్ని మీడియా ఛానళ్ల ప్రసారం చేయడంతో షార్ పరిసర ప్రాంత ప్రజలు కూడా అప్రమత్తం అయ్యారు. దీనికి తగ్గట్లు పులికాట్ దీవుల్లోనూ గత మూడు రోజులుగా రెవెన్యూ అధికారులు పర్యటించారు. షార్‌కు దగ్గరలో ఉన్న కొరిడి, కొల్లపట్టు, దామరాయ, పేర్నాడు దీవుల్లోనూ, ఇటు వేనాడు, ఇరకం దీవుల్లోనూ సూళ్లూరుపేట, తడ మండలాల రెవెన్యూ సిబ్బంది పర్యటించి తుపాను జాగ్రత్తలు తెలియజేశారు. పులికాట్ జాలర్లను ఇప్పటికే వేటకు వెళ్లవద్దని విస్తృతంగా ఆయా గ్రామ సచివాలయాల సిబ్బంది ద్వారా తెలియజేశారు. దీనికితోడు గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీరప్రాంతాలకు చెందిన జిల్లాల కలెక్టర్లతో తుపాను గురించి మాట్లాడారు. ఇటు విశాఖ, అటు చెన్నై వాతావరణ హెచ్చరికల కేంద్రం వారు కూడా మరో రెండురోజుల పాటు వా యుగుండం ప్రభావం తీవ్రంగా ఉంటుందని తెలిపారు. గురువారం సాయంత్రానికి చెన్నై, కారైకల్ మధ్యలో మాండూస్ కేంద్రీకృతమై ఉందని, 60 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని ఈ కేంద్రాల వారు హెచ్చరికలు జారీ చేసి ఉన్నారు.

## హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుపుతో ఎపిపిసిసి విజయోత్సవాలు

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఏపీసీసీ కార్యాలయంలో సందడి వాతావరణం కన్పించింది.హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో పీసీసీ నాయకులంతా ఒకరికొకరు మిఠాయిలు తిన్పించుకున్నారు. బుక్కాయిలు చల్లుకున్నారు.గుజరాత్.హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఎన్నిక ల్లో హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది.ఈ సందర్భంగా ఇటీ వల పీసీసీ అధ్యక్షునిగా నియమితులైన రుద్రరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ దేశంలో బలపడుతుందన్నారు. గుజరాత్‌లో పార్టీ నైతికంగా విజయం సాధించిందన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర ప్రజల్లో పార్టీకి మంచి గుర్తింపు తీసుకుని వస్తోం దన్నారు.విజయోత్స వాల్లో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరపద్మ,పీసీసీ నాయ కుడు రాజీవ్‌రత్న, విజయవాడ నగర పార్టీ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావుపాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
టెండరు షార్ట్ నోటీసు
నెం.17 (2)/టి.ఒ/2022-23 తేది: 05.12.2022
2022-23 సంవత్సరకు రోడ్స్ అండ్ బిల్డింగ్స్ మరమ్మత్తులు నిమిత్తం మొత్తం 2 పనులకు గాను అంచనావిలువ: రూ.24.70 లక్షలకు టెండర్లు ఆహ్వానించబడమైనది. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ చేసుకొనుటకు తేదీ: 13.12.2022, సా.3 గం.ల నుండి. ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందవచ్చును. ఫోన్:08672-252500.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ)శాఖ, మచిలీపట్నం.
DIPR.No.7002/CL/Advt/1/1/2022-23 తేది: 08.12.2022

వార్త


తక్కువగా మాట్లాడటమే ఎక్కువగా తెలిసిందనడానికి ఆధారం.

–సత్యసాయి బాబా

# పెరిగిన 'బలం'

ప్రపంచవ్యాప్తంగా అందరూ ఉత్కంఠతో ఎదురుచూస్తున్న గుజరాత్ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతాపార్టీకే ఆధిపత్య హోదా లభించింది. అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 156 స్థానాల్లో గెలిచి విజయభేరి మోగించింది. 37 యేళ్ల రికార్డును బ్రేక్‌చేసింది. గతంలో కాంగ్రెస్‌పార్టీ 149 స్థానాల్లో సాధించిన విజయం రికార్డును ప్రస్తుతం రాష్ట్రంలో బిజెపి బ్రేక్ చేసింది. ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాల స్వరాష్ట్రం కావడంతో సహజంగానే గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలపై అందరిదృష్టి పడింది. అందరి అంచనాలను తల్లకిందులుచేస్తూ మొత్తం 182 నియోజకవర్గాల్లో 156 స్థానాల్లో బిజెపి విజయభేరి మోగించింది. తొలిసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచీ కూడా బిజెపి భారీ మెజార్టీలనే సొంతం చేసుకుంటోంది. 121 సీట్లతో అధికారం చేపట్టిన కమలం పార్టీ ఆ తర్వాత నుంచి వెనక్కి తిరిగి చూడలేదు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఆనాడు నరేంద్ర మోడీ పాలన పగ్గాలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో సుపరిపాలన సంస్కరణలు వేగవంతం అయ్యాయి. పెట్టుబడుల రాక పెరిగింది. గోద్రా అల్లర్ల తర్వాత గుజరాత్‌లో మారిన సమీకరణాలు బిజెపికి ఎంతో మేలుచేసాయి. స్వతహాగా హిందూత్వ జనాభా ఎక్కువ ఉన్న రాష్ట్రం కావడం, పెట్టుబడులు, పాలనా సంస్కరణలు వేగంగా అమలుకావడం, ద్రవ్యోల్బణం కట్టడి, పారిశ్రామిక రంగానికి ఇతోధిక ప్రోత్సాహం వంటి వాటికి ప్రజలు ఆకర్షితులయ్యారు. పాలనలోనూ బిజెపి గుజరాత్‌పరంగా రికార్డు సాధించింది. గతంలో పశ్చిమబెంగాల్‌ను సిపిఎం పార్టీ 34 యేళ్లపాటు పాలించింది. ఆ తర్వాత వరుసగా ఏడుసార్లు విజయం సాధించిన పార్టీగా గుజరాత్‌లో బిజెపి రికార్డు సాధించింది. ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగిన హస్తం కేవలం 17 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. పంజాబ్, ఢిల్లీలు తర్వాత గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌ల్లోనూ పాగా వేసేందుకు సిద్ధం అయిన ఆమ్ ఆద్మీ పార్టీని ఇక్కడి ప్రజలు అంతగా విశ్వసించలేదని తెలుస్తోంది. కేవలం ఐదు స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. మరో నాలుగు స్థానాలో ఇతరులు విజయం సాధించారు. గుజరాత్‌లో ప్రతిపక్షానికి అహ్మద్‌పటేల్ లేనిలోటు స్పష్టంగా కనిపించింది. పార్టీని ముందుకు నడిపించి మెజార్టీ సీట్లు సాధించేందుకు పటేల్ చేసిన కృషి పార్టీకి పెద్ద అండగా నిలిచేది. పెద్దాయన లేని లోటు ఇపుడు పార్టీకి తెలిసివచ్చింది. కాంగ్రెస్‌పార్టీపరంగా ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ జోడోయాత్రకే పరిమితం అయ్యారు. రెండురోజులపాటు తప్పదన్నట్లుగా మాత్రమే ప్రచారం చేసారు. ఇక కొత్త అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే ఢిల్లీకే పరిమితం అయిపోయారు. దీనితో రాష్ట్ర పార్టీ కేడర్‌లో నిరుత్సాహం పెరిగింది. ప్రచారం కూడా అంతంతమాత్రంగానే జరిగిందని చెప్పకతప్పదు. ప్రధానంగా బిజెపికి వెన్నెముకగా నిలిచిన ఆర్ఎస్ఎస్‌కు గుజరాత్‌లో ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఆ సంస్థ నిర్ణయాలకు బిజెపి విలువనిస్తూ సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసుకుంది. క్షేత్రస్థాయిలో ఆర్ఎస్ఎస్ సాయంతోనే ప్రజల్లోకి వెళ్లింది. పట్టణ ఓటర్లను మాత్రమే కాకుండా గ్రామీణ ఓటర్లను కూడా బిజెపి ఆకర్షించి తన పట్టును నిరూపించుకోగలిగింది. దీనికితోడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక గుజరాత్‌కు పెట్టుబడులు వెల్లువెత్తాయి. విద్యుత్, పెట్రోకెమికల్, డిజిటల్ బిజినెస్ సాంకేతిక రంగాల్లో లక్షల కోట్ల పెట్టుబడులువచ్చాయి. కేంద్రంలోను, రాష్ట్రంలోను ఒకే ప్రభుత్వం రావడం కూడా గుజరాత్‌కు కలిసొచ్చింది. ఢిల్లీ–ముంబై ఎక్స్‌ప్రెస్ హైవే వంటివి, బుల్లెట్‌రైలు ప్రాజెక్టులు, గిఫ్ట్‌సిటీ వంటివి గుజరాత్ అభివృద్ధికి నిదర్శనంగా నిలిచాయి. ప్రధానంగా ఉపాధికల్పనలో గుజరాత్ ప్రభుత్వానికి కేంద్రంలోని బిజెపి ఇస్తున్న సలహాలు సూచనలు ప్రజల్లోకి బలంగా వెళ్లడంతోనే అక్కడి ప్రజలు బిజెపినే ఎన్నుకున్నారని స్పష్టం అవుతోంది. ఇక హిమాచల్‌ప్రదేశ్ ఓటర్లు మాత్రం విభిన్న తీర్పునిచ్చారు. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్‌కు ఈసారి పట్టం కట్టారు. మ్యాజిక్‌ఫిగర్‌ను దాటి 40 స్థానాలను గెలుచుకోగలిగింది. గుజరాత్ ఎన్నికల్లో భారీ విజయం నమోదు చేసిన బిజెపి హిమాచల్‌లో మాత్రం అధికారం కోల్పోయింది. అధికారం చేపట్టేందుకు అనువైన స్థానాలను సాధించలేకపోయింది. 25 స్థానాలకే పరిమితం అయింది. మరో ముగ్గురు ఇతరులు గెలిచారు. హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు ప్రతిసారి విభిన్న తీర్పునిస్తారు. ఒక్కోసారి ఒక్కోపార్టీకి అన్నట్లుగా వారు తీర్పు చెపుతున్నారు. 2012లో అధికారం చేపట్టిన కాంగ్రెస్ మళ్లీ ఇపుడు అధికారం చేపడుతోంది. గత ఎన్నికల్లో బిజెపికి మెజార్టీ స్థానాలు ఇచ్చారు. 44 స్థానాల్లో ఆనాడు గెలిచిన పార్టీ ఇపుడు అధికారం చేపట్టకపోవడానికి సంస్థాగత లోపాలేనని తెలుస్తోంది. ఇక రెండు రాష్ట్రాల్లోను పాగా వేయాలని భావించిన ఆమ్ ఆద్మీ పార్టీ విశేష కృషిచేసినా హిమాచల్‌లో ఒక్క స్థానం కూడా సాధించలేక పోయింది. ఉచిత హామీలు వెల్లువలా గుప్పించినప్పటికీ గుజరాత్ ప్రజలు కేవలం ఐదు స్థానాలకే ఆప్‌ను పరిమితం చేసారు. అయితే జాతీయపార్టీగా అవతరించింది. దేశంలో తొమ్మిదో జాతీయ పార్టీగా ఆమ్ ఆద్మీ పార్టీకి సరిపడే ఓటుబ్యాంకు సాధించింది. గుజరాత్ ఎన్నికల్లో 13శాతం ఓట్లను సాధించడంతో ఇప్పటికే రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీ గోవాలో రెండు, గుజరాత్‌లో ఐదు స్థానాల్లో గెలిచింది. జాతీయ హోదాకు ఓట్లలో కనీసం రెండుసీట్లు ఆరు శాతం ఓట్లు సాధించాలి. ఆ విధంగా ఆప్ అడుగులు ముందుకువేయడంతో ఇపుడు తొమ్మిదో జాతీయ పార్టీగా దేశంలో అవతరిస్తోంది. మొత్తంగా చూస్తే గుజరాత్ ఎన్నికలు ఈసారి దేశంలో బిజెపి ప్రభంజనాన్ని సృష్టించాయని చెప్పవచ్చు. 2024లో జరిగే పార్లమెంటు ఎన్నికలకు రిఫరెండమ్‌గా ఈ ఎన్నికలు నిలుస్తాయని రాజకీయ పరిశీలకుల అంచనాల్లో వాస్తవం లేకపోలేదని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ప్రపంచంలో మంచి మాటలకు కొరత ఎక్కువ. కనుక వాటిని దారుణంగా వృధా చేయకు.




షేక్స్పియర్

ఇతరుల మాటల్ని శ్రద్ధగా వినేవారు ప్రతిచోటా తమ పలుకుబడిని పెంచుకుంటారు.



విల్సన్ మైజ్నర్

## ప్రజావాక్కు



### ద్వంద్వ ప్రమాణాలు తగదు!

ప్రధానమంత్రి వై.ఎస్.ఆర్.టి.పి అధ్యక్షురాలు షర్మిలపై తెలంగాణ పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆవిడకు ఫోన్ చేసి మరీ సానుభూతి తెలిపారు. మరి ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి రాజధాని రైతు మహిళలపై పోలీసులు అమానుషంగా, చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తే ఆయన కనీసం స్పందించలేదు. మన పార్లమెంట్ సభ్యుల ఫిర్యాదు మేరకు జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వయంగా అమరావతి వచ్చి బాధిత మహిళల నుంచి వివరాలు సేకరించి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇంతవరకు ఎటువంటిచర్యలు తీసుకోలేదు. బిజెపి 89పాలిత రాష్ట్రాల్లో పోలీసులు అతిగా ప్రవర్తిస్తున్న సందర్భాలు కోకొల్లలు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఉంటే మోడీ పట్టించుకునేవారు కాదు. అలాగే ఆవిడకు ఆంధ్రప్రదేశ్‌లో జరిగినా పట్టించుకునేవారా? పలు సందర్భాల్లో పార్లమెంట్ లోపల బయట కూడా మోడీ స్పందిస్తున్న తీరు ప్రధానమంత్రి స్థాయి దిగజార్చే విధంగా ఉంటున్నాయి.

–గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఆక్రమణల్లో బస్సు షెల్టర్లు

రహదారుల వెంబడి ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్లు ఆక్రమణలకు గురై ప్రయాణికులకు ఏమాత్రం ఉపయోగపడడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో బస్సు షెల్టర్లను పలువురు తమ సొంత కార్యకలాపాలకు ఉపయోగించుకుంటున్నారు. ధాన్యం నిల్వ కేంద్రాలుగా, వివిధ వ్యాపారకార్యకలాపాలకు వీటిని ఉపయోగించుకుంటున్నారు. పలుచోట్ల బస్సు షెల్టర్లు బైక్ పార్కింగ్ కేంద్రాలుగా మారిపోయాయి. మందుబాబుల చేష్టలతో బస్సు షెల్టర్ పరిసరాలు అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. ప్రయాణికులు బస్సులకోసం వేచిఉండేందుకు ఎండలో రోడ్లపైనే నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు ఆక్రమణలనునిలువరించి ప్రయాణికుల అవస్థలు తీర్చాలి.

–సి. చంద్రశేఖర్, నెల్లూరుజిల్లా

### కల్తీని అరికట్టాలి

నేడు ఏది చూసినా కల్తీమయమే. శీతలపానీయాలు, పచ్చళ్లు, పాలు, నీళ్లు, నెయ్యి,నూనెలు, సౌందర్య ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు,మిఠాయిలు,ఆహారపదార్థాలుఅన్నింటిలోనూ కల్తీయే. టిపొడి,కారపుపొడులలో రంపపుపొట్టు కలిపేస్తున్నారు. అధిక లాభాలకు ఆశపడిరసాయనాలు,నాసిరకం వస్తువులతో వ్యాపారులు జేబులు నింపుకుం టున్నారు.అధికారులు కఠినంగా వ్యవహరించిఈకల్తీని అరికట్టాలి.

–నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### ప్రపంచానికి దిక్సూచిగా నిలవాలి

డిసెంబర్ నుంచి ఏడాదిపాటు జి20 అధ్యక్ష బాధ్యతలు చేపట్టే అవకాశం మన దేశానికి రావడం అపురూప అవకాశంగా భావించవచ్చు.మనదేశంభిన్నభాషలు, భిన్నసంస్కృతులకు నిలయం. మన సంస్కృతిని, ఐక్యతను, శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటడానికి ఈబాధ్యతను ఉపయోగించుకోవాలి.ప్రపంచ మానవాళిలో 60శాతం, స్థూల ఉత్పత్తిలో 85 శాతం వాటా కలిగిన జి20 దేశాల కూటమికి 18వ దేశంగా అధ్యక్షత బాధ్యతలు స్వీకరించిన భారత్ ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిత అనేనినాదాన్ని ఆచరించనుంది.నేడు పేదరికం,ఆహారం, కొరత, వాతావరణ పరిస్థితులు,ఉగ్రవాదం, మహమ్మారులు మానవాళి ముందు పెను సవాళ్లుగా నిలుస్తున్నాయి. కొవిడ్ సమయంలో యావత్ ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచిన భారత్ వీటిని దీటుగా ఎదుర్కోవడానికి ప్రపంచదేశాలకు ఒకదిక్సూచిగా నిలవాలి.

–చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విశ్వసనీయత ఎక్కడ?

గత నవంబర్ ఒకటో తేదీన రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన ఉద్యోగ సంఘాల నాయకులకు ఉద్యోగుల బకాయిలు మొత్తం డిసెంబర్ నెలాఖరులోగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అయితే తాజాగా మరో సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ తూచ్, డిసెంబర్‌లోపు అసలు ఇవ్వలేం.జనవరి మాసం నుంచి దఫాలుగా ఇస్తామని ఉద్యోగసంఘాల నేతలకుసెలవిచ్చారు. ముఖ్యమంత్రి నన్నే నమ్మండి అనిబహిరంగ వేదికలమీద నుంచి విన్నవిస్తున్నారు. ఈ నెలజీతాలు ఇంతవరకు పూర్తిగా ఇవ్వలేకపోయారు.అసలుఉద్యోగులకుఇవ్వాల్సిన బకాయిలుమొత్తంఎంత? దఫాలుగా ఇవ్వడానికి ఎలాసమకూర్చు కోగలరు?అసలు వివిధ ప్రభుత్వశాఖలు చెల్లించవలసిన బకాయిలుఎంత?ఎప్పటి లోగా చెల్లిస్తారు ఆర్థిక మంత్రి ఓ శ్వేతపత్రం విడుదల చేయాలి.

–కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### చేతలు శూన్యం

దేశంలో ఏయేటికాయేడు పెరిగిపోతున్న ధరలను తగ్గించాలి. నిరుపేదలకు పార్టీలో స్థానం కల్పించాలి. ఎన్నికలలో పోటీ చేసేందుకు వారికి టికెట్లు ఇవ్వాలి. ఇద్దరు, ముగ్గురు స్నేహితులకు దోచిపెట్టిన దేశ సంపదను తీసుకొచ్చి పేదలకు పంచిపెట్టాలి. తమది పేదల పార్టీ అని వారి కోసమే పని చేస్తోందని మాటల్లో చెప్పడం కాదు. దాన్ని చేతల్లో చూపాలి. ధరలను ఎంత తగ్గిస్తే పేద ప్రజలు అంత ఊరట చెందుతారు.

–మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అవినీతి అంతానికి ఆధునిక వ్యూహాలు

**ఇకపై అజ్ఞాత వ్యక్తుల సమాచారంతోపాటు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి లంచం ఇచ్చేవారి పైనా నిఘా పెట్టాలని ఎసిబి ప్రణాళికలు రూపొందిస్తోంది. అవినీతి అంతంలో పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక, సమూల మార్పులకు ప్రభుత్వం ఇంకా ఆధునిక వ్యూహాలతో ముందడుగు వేసి ఘనాపాటీలపై కొరఢా ఝుళిపించాల్సి ఉంది. మరోవైపు పౌర సమాజానికి కాస్తయినా బాధ్యత ఉందని గుర్తెరగాలి. మనలో మనమే అవకాశమున్న చోట ప్రోత్సాహమివ్వకుండా వ్యవహరించాల్సి ఉంది. సమాజ శ్రేయస్సు, చట్టాల్లో మార్పులు కూడా ఇందుకు దోహదపడతాయి.**



చెన్నుపాటి రామారావు

ప్రజాస్వామ్యానికి శత్రువు అవినీతి. అవినీతి అక్రమం, అంతం కాని రీతి. అరిగిపోని, తరిగిపోని, బెదిరిపోని ఓ బ్రహ్మపదార్థం. ఎవరివల్ల ఏశక్తి వల్ల నియంత్రణ కాని సజీవ రూపం. రోజూ ఏ పేపరు చదివినా, టీవీల్లో వీక్షించినా ఇదే గోల మనకు ఎక్కడో చోట సాక్ష్యాత్కరిస్తుంది. అవినీతి లేని రాజ్యం, అక్రమార్కుల్లేని వ్యవస్థలపై మనం కలలు కనడం దుస్సాహసమే. ఓ అధికారి నుంచి బంట్రోతు దాకా ఈ దుష్కృతానికి అతీతులు కాకపోవడం మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. అవినీతి అక్రమాలపై జనం ఎంతో ఆసక్తిగా వింటారు, కంటారు. మామూలు వార్తల కన్నా ఈవార్తలకే ర్యాంకింగ్‌లు, ప్రయారిటీలు లభిస్తాయంటే అతిశయోక్తి కాదు.రోజూ పేపర్లు తిరిగేస్తే ఏ మూలనో తప్పకుండా అక్రమ మరక ఉంటుంది. జనం ఇంతగా ఆ వార్తలకు స్పందిస్తున్నారంటే ఆ మహత్కార్యాలు ఎంతగొప్పవో తెలుసుకోవాలన్న ఆసక్తే కారణం. అందుకే అక్రమార్కుల, అవినీతి పరుల చరిత్ర బయటపడినప్పుడు జనం సంభ్రమాశ్చర్యాలకు గురవుతారు. ఔరా అనుకుంటారు. ఆపై సరే అని సరిపుచ్చుకుంటారు.ఎవరు తక్కువేంటి? అందరూ అందరే. దీన్ని కట్టడి చేసేదెవరు? అంతం చేసేదెవరు? పోనీ తగ్గించేదెవరు? అన్నీ ప్రశ్నలే. మెదళ్లను తొలుస్తాయి. ఎందుకంటే ఇదే రాచపుండు లాంటిది. మానదు.కాల్చుకు తింటుంది. అంటూ నిట్టూర్పులే మిగులుతాయి. ఓ పెద్ద తిమింగలం దొరికింది. ఓ పెద్దాయన చిక్కాడంటూ ఆ కాసేపు లేదా ఆ ఒకటి,రెండు రోజులే గుర్తుంచుకుంటారు. ఆపై వదిలేస్తారు. అందుకే పబ్లిక్ మెమొరీ ఈజ్ వెరీ షార్ట్ అన్నది నిజమేననిపిస్తున్నది. పట్టుబడిన, దిక్కుతోచక దొరికిన ఆ అవినీతి పరుల పేర్లు ఎవరికి గుర్తుంటాయి. అయినా గుర్తుపెట్టుకోవాల్సిన అవసరమేముందిలే అనుకుంటూ సకల జనం మిన్నకుండిపోతారు. వదిలేస్తారు. సంస్థాగతంగా వ్యవస్థలకనుగుణంగా రావాల్సిన, ఉండాల్సిన ప్రామాణికాలేమిటి? వీటిపై ఆలోచించేది ఎంతమంది? అని మనం ప్రశ్నించుకుంటే సమాధానం దొరకదు. ఇటీవల కాలంలో దొరికిన అక్రమార్కుల అసలు స్వరూపం కళ్లగగుర్పొడుస్తున్నాయి. అంతెందుకు ఒకప్పుడు వేలు, లక్షల్లో ఈ లెక్కలుండేవి. ఇప్పుడైతే కోటలు దాటి కోట్లకు కోట్లదాకా పడగ విప్పుతున్నాయి. కరోనా పుణ్యమా అని ఆ కాలంలో వ్యవస్థాపరమైన, వ్యక్తిగత లావాదేవీలు తగ్గిపోయాయి. ఆఫీసుల చుట్టూ తిరగడం, మధ్యవర్తులను ఆశ్రయించడం అప్పట్లో తగ్గింది. ఇదే సందర్భంలో అవినీతికి ఆశ్రయమిచ్చే అవకాశాలు సన్నగిల్లాయి. వీటికితోడు ఇటీవల కాలంలో సాంకేతికత దూసుకుపోవడం వల్ల కూడా కొంతమేర అవినీతికి ఆస్కారమిచ్చే వెసులుబాటు కూడా కిందకు దిగింది. ఇంటర్‌నెట్ సేవలను బాగా ప్రాచుర్యంలోకి తేవడంతో కొద్దిపాటి పనులకైనా లంచాలిచ్చే సంస్కృతికి బ్రేకులు పడ్డాయి. అయితే కరోనా పిమ్మట షరామామూలే.పైగా ఆంధ్రప్రదేశ్‌లో చూస్తే పలు వ్యవహారాలు వలంటీర్ వ్యవస్థకు అప్పచెప్పడంతో ఎంతో కొంత అమ్యామ్యాలకు అడ్డుకట్టపడిందని పరిశీలకులు చెబుతున్నారు.

ఇక అలవాట్లు పడ్డ లంచావతరాలు అవినీతి రాగాన్ని ఆలపిస్తూనే ఉండటం గమనార్హం. అవినీతి అంతం లేదా నియంత్రణ ఉట్టి మాటేనని సకల జనులు ముక్తాయిస్తున్నారు. ప్రభుత్వశాఖకు చెందిన ఒక విభాగంలో ఆ మధ్య ఓ తిమింగలం దొరికిందని పేర్కొంటూ పెద్దపెద్ద శీర్షికలతో వచ్చిన ఆయన రూ.150 కోట్ల అక్రమాల గురించి జనంవిరగబడి చదివారు.అసలు ఈ జాదూలు ఇప్పుడే పుట్టుకొచ్చారా? అని ప్రశ్నించుకుంటే సమాధానం కన్పించదు. ఆ ఆస్తుల్ని కూడబెట్టాలంటే కనీసం ఓ పదో, ఇరవై ఏళ్ల పడుతుంది కదా! ఆయన తిమ్మిని బమ్మిని చేయాలంటే కొంత సమయం కావాలి. స్కెచ్‌లు గీసుకుని సఫలీకృతుడవ్వాలంటే ఎన్ని మార్గాలు ఎంచుకోవాలి? ఎంత సాహసం చేయాలి? అతను ఇలా ప్రజాధనం కూడబెట్టాడంటే ఇన్నాళ్లు, ఇన్నేళ్లు ఎలా సాధ్యమైంది? అందరికీ కాకున్నా ఆయన చుట్టూ తిరిగే నడిచే యంత్రాంగం మనుషులకైనా ఎంతో కొంత తెలిసుండాలి. అది అక్రమ సంపదని



నేడు అవినీతి నియంత్రణ దినోత్సవం

తెలిసీ స్పందన వెలుగు చూడలేదంటే బయటకు రావడానికి బోలెడు సమయం పట్టిందంటే ఏమనుకోవాలి. మన వ్యవస్థ లేదా ప్రభుత్వ యంత్రాంగం లోపమా లేక పౌరసమాజం చూసి కూడా మనకెందుకులే అనుకుంటున్నారనుకోవాలో తెలియడం లేదు. అసలు అవినీతి తప్పు. దాని జోలికెళ్లడం సరికాదని సర్వజనాలు తలచినప్పుడే అంతో ఇంతో కట్టడికి అవకాశముంటుంది. ఎసిబి దాడులు, ఐ.టి దాడులు, ఈ.డి ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు, ఈ మధ్యకాలంలో ఎక్కువగా జరుగుతున్నట్లు జనం చూస్తున్నారు. ఆ శాఖాధిపతులు లేదా ఉన్నతాధికారులు ఒకరో, అరో నిక్కచ్చిగా వ్యవహరించినప్పుడు వింటానికి గొప్పగా అనిపిస్తాయి.మారుతున్న పరిస్థితుల్లో పెద్ద పెద్ద తిమింగలాలనే చెరబుతున్నారు. అయితే ఈ బకాసురులు వింత వింత పోకడల్లో ఆర్జించినా, వెనకేసుకున్న ఆస్తులు బయటకు తీస్తున్నది, తీసింది. కొద్దిగేనని ప్రతి వారూ వ్యాఖ్యానిస్తున్నారు. తవ్వితేనే ఇంతఉంది.తవ్వకుండా ఇంకెంతుందో, ఎంతమంది ఉన్నారో అనడమూ జనంవంతే.అవినీతి అంతకల్ల అనిఅందరికీ తెలిసిందే.తెలిసీ మనమూ తప్పని పరిస్థితుల్లో మనవల్ల కాదంటూ మనమే అవినీతిపరులకు దోహదపడుతుంటాము. కారణం మన చట్టాల్లో ఉన్న లొసుగులే. వీటి ఆధారంగానే అక్రమార్కుల పని సులువవుతోంది. ఎసిబి కేసులు ఏళ్ల తరబడి తేలవు. తీర్పులురావు. ఈలోగా పుణ్యకాలం పరిసమాప్తమవుతుంది. సస్పెన్షన్లు, శిక్షలు కంటి తుడుపే. జనం మరిచే దాకా కొంతకాలం పాటు సస్పెన్షన్లుంటాయి. ఉద్యోగులకు యూనియన్ల బాసట, భాగస్వామ్యం ఇలా పలు దృక్కోణాలు మరీ తప్పదనుకుంటే ఓ నెలో, రెండు నెలలో ఊచలు లెక్కిస్తారు.దేనికైనా సిద్ధమవుతారు.ఆ రెండునెలల తర్వాత సదరు తిమింగలం సంగతి షరా మామూలే.ఆ ఆస్తులేమీ ఉన్న పలానా ప్రభుత్వం స్వాధీన పర్చుకొని సర్కారు ఖజానాకు జమా అవుతుందా అంటే గ్యారంటీ లేదు. ఆస్తులు తరగవు, చెరగవు. ఇక బినామీ పేర్లపై ఆస్తులు కొనడం, కూడబెట్టడం ఎప్పటి నుంచో అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డు లాంటిది.వీటన్నింటికి ప్రధాన కారణం మన చట్టాల్లో ఉన్న లొసుగులేన్నది జగద్విదితం. ఇచ్చేవాడుంటే పుచ్చుకునే వాడిదేం తప్పుంది అంటూ మనలో మనమే సన్నాయి నొక్కులు విసురుతుంటాం.పలు అంశాల పరిష్కారంలో జనంలో సహనం లేకపోవడం, దీర్ఘకాలం వేచిచూసే ధోరణి కొరవడటం, లేనిపోని అవాంతరాలు ఎదుర్కోవాల్సిరావడం, అభద్రత,ఇత్యాది జనాన్ని పీడిస్తుంటాయి. వాస్తవానికి ఎసిబి దాడుల గురించి నెలకు ఒకటో రెండో బయటకొస్తాయి. ఈ లెక్కన సంవత్సరానికి ఎన్ని దాడులు రికార్డు అవుతున్నాయి. మన జీవన విధానంలో నిత్యం మనం ఎదుర్కొనే సమస్యల మూలాల్లో అవినీతి, అక్రమాలు ఇంతేనా? వందల సంఖ్యలో ఎసిబి దాడులు జరిగితే కానీ కొంతైనా ఫలితం ఉంటుందని, ఉద్యోగుల్లో భయమూ ఉంటుందని అందరూ అంటారు. ప్రభుత్వపరంగా చూస్తే చర్యల విషయానికి వస్తే సవాలక్ష కారణాలు ముందుకొస్తాయి. ఉద్యోగుల సంఘాలు, రాజకీయ ఒత్తిడులు,రాజకీయ ప్రయోజనాలు, చట్టాల్లో స్పష్టత లేకపోవడం, కోర్టు కేసులు ఇలా బోలెడన్ని అవాంతరాలున్నాయని ప్రభుత్వ వర్గాలంటాయి. అసలు మామూళ్లంటేనే అందరికీ వాటాలన్నది నానుడి. మరి ఈ నేపథ్యంలో మనం అక్రమాలు, అవినీతికి నియంత్రణ జరుగుతుందనుకోవడం నిటూర్పులకే పరిమితమవుతుంది. ప్రభుత్వ కోణాన్ని పరిశీలిస్తే అవినీతిపరులైన అధికారులకు దాడుల భయం పట్టుకుందని ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ డిజిపి ఆమధ్య సెలవిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా లెక్కకు మించిన ఆస్తుల కేసులను నమోదు చేశామన్నారు.కొంతమంది మధ్యవర్తుల ప్రమేయం వల్లనే అవినీతి బాగా పెరిగిపోతుందని ఆ శాఖ స్థూల విశ్లేషణగా ఉంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో శిక్షలు పెరిగాయని ఎసిబి వివరిస్తోంది. అవినీతికి అడ్డుకట్ట వేయాలంటే లంచావతారులను అరెస్టు చేయడమే కాకుండా లంచం ఇచ్చేవారి పని కూడా పట్టాలని ఎసిబి తలపోస్తోంది.కొన్ని కేసుల్లో ఫిర్యాదు లేకపోయినా సమాచారం ఉన్నందున అటు తీసుకుంటున్న వారితో పాటు ఇస్తున్న వారిని సైతం అరెస్టు చేస్తే ఎలా ఉంటుందన్న దానిపైనా కసరత్తు నడుస్తోంది. ఇకపై అజ్ఞాత వ్యక్తుల సమాచారంతోపాటు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి లంచం ఇచ్చేవారి పైనా నిఘా పెట్టాలని ఎసిబి ప్రణాళికలు రూపొందిస్తోంది. అవినీతి అంతంలో పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక,సమూల మార్పులకు ప్రభుత్వం ఇంకా ఆధునిక వ్యూహాలతో ముందడుగు వేసి ఘనాపాటీలపై కొరఢా ఝుళిపించాల్సి ఉంది. మరోవైపు పౌర సమాజానికి కాస్తయినా బాధ్యత ఉందని గుర్తెరగాలి. మనలో మనమే అవకాశమున్న చోట ప్రోత్సాహమివ్వకుండా వ్యవహరించాల్సి ఉంది. సమాజ శ్రేయస్సు, చట్టాల్లో మార్పులు కూడా ఇందుకు దోహదపడతాయి. ●

# వ్యవసాయ భూములను కాపాడుకోవాలి

దండంరాజు

మనదేశం వ్యవసాయక దేశం. జనాభాలో అత్యధిక శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయం అనేది మన దేశానికి విడదీయరాని అనుబంధం. ఇంతేకాక మనదేశంలో జరుపుకునే పండుగలు పబ్బాలు వ్యవసాయంతోనే ముడిపడి ఉన్నాయి.ఎక్కువ వ్యవసాయభూమి ఉన్నదేశాల్లో మనదేశం పదోస్థానంలో ఉంది. ఆహార ఉత్పత్తులు అధికంగా ఎగుమతి చేస్తున్న మొదటి దేశాల్లో ఒకటిగా ఉన్నదని చెప్పవచ్చు. మనదేశ భూభాగంలో 52 శాతం వ్యవసాయ యోగ్యమైన భూమి ఉంది. సుమారు 60 శాతానికిపైగా దేశ జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తోంది. వ్యవసాయానికి ఇంతప్రాధాన్యత ఉన్న మనదేశంలో అనేక సమస్యలు ఉన్నాయి. ఇందులో వ్యవసాయ భూములు వ్యవసాయేతర భూములుగా వేగంగా మారుతుండటం ఇటీవలి కాలంలో మనదేశ వ్యవసాయ రంగానికి తీవ్ర సమస్యగా మారే అవకాశం ఉన్నది. గత రెండు దశాబ్దాలుగా మనదేశంలో వ్యవసాయ భూమి విచ్చలవిడిగా వ్యవసాయేతర భూములుగా మారిపోతున్నాయి. ఇది ఆహార భద్రతకు కూడా ముప్పు పొంచి ఉన్నది.దాదాపు 20 ఏళ్ల క్రింది పరిస్థితికి, నేటికీ చూసుకుంటే ఎంత త్వరగా వ్యవసాయ భూములు వ్యవసాయేతర భూములుగా మారిపోతున్నాయో అర్థమవుతుంది. గత కొన్ని సంవత్సరాల కిందట ఒక ఊరు నుండి మరొక ఊరికి, ఇతర పట్టణాలకు, నగరాలకుపోతుంటే ఊర్లు దాటగానే రోడ్డుకు ఇరుపక్కల ఆకుపచ్చటి వ్యవసాయ భూములే ఎక్కువగా కనిపించేవి. కానీ ఇప్పుడు ఈ వ్యవసాయ భూములన్నీ రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారి బీడుభూములుగా మారుతున్నాయి. ఒకప్పుడు కేవలం నగరానికే పరిమితమైన రియల్ ఎస్టేట్‌రంగం ఇప్పుడు జిల్లాకు, మండలాలకు, గ్రామాలకు, పల్లెలకు కూడా వెళ్లడంతో రాష్ట్రంలో వేలసంఖ్యలో రియల్ ఎస్టేట్ వెంచర్లు తయారవుతున్నాయి. లక్షలఎకరాల వ్యవసాయ భూమి ఇప్పుడు ప్లాట్లుగా మారిపోతున్నాయి.పారిశ్రామిక అభివృద్ధి, ఇతర అభివృద్ధి పనుల కోసం కొంతమేరకు వ్యవసాయ భూమి వ్యవసాయేతర భూమిగా మారిపోతోంది. దీని ద్వారా వ్యవసాయం నుంచి కాకపోయినా కొంత అభివృద్ధి, జీవనోపాధి లభిస్తుంది.కానీ రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారి బీడు భూములుగా మారిపోతున్న భూముల వల్ల దేశ వ్యవసాయరంగానికి ఆహార భద్రతకు తీవ్రనష్టం కలిగేఅవకాశాలు ఉన్నాయి.కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో వ్యవసాయభూములను కేవలం వ్యవసాయదారుడు మాత్రమే కొనుగోలు చేసే అవకాశం ఉండేలా చట్టాలు ఉన్నాయి.సాగుభూమి తగ్గిపోకుండా ఈ చట్టం కాపాడుతుంది. కేరళలో పాడీ అండ్ వెట్ల్యాండ్ కన్సర్వేషన్‌యాక్ట్2008 ప్రకారం వ్యవసాయేతర అవసరాల కోసం గరిష్ఠంగా 10 ఎకరాలు భూమిని మాత్రమే మార్చుకునే అవకాశం ఉంటుంది. ఈ పది ఎకరాల భూమిలోనూ నాలుగు ఎకరాలు మాత్రమే ఏదైనా నిర్మాణం చేపట్టాలి అని నిబంధనలున్నాయి.ఇటువంటి చట్టాలు మరింత మెరుగ్గాతీసుకువచ్చి వ్యవసాయభూములు తగ్గిపోకుండా చర్యలు తీసుకోవాలి. ఆహార భద్రతకు, పర్యావరణానికి, ప్రజల జీవనోపాధికి ముప్పుగా మారిన ఈ సమస్యకుశాశ్వత, కచ్చితమైన పరిష్కారం చూపించాల్సిన అవసరంఉన్నది. వ్యవసాయ భూములు వ్యవసాయేతర భూములుగా మారడాన్ని నియంత్రించకపోతే భవిష్యత్‌లో తీవ్రమైన నష్టం ఎదుర్కోవలసి వస్తుంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే కొన్ని నిబంధనలున్నాయి. ●

# పాకిస్థాన్‌కు ఊరట కలిగించే ఎఫ్.ఎ.టి.ఎఫ్ నిర్ణయం

ఐ.పి.రావ

ప్రపంచవ్యాప్తంగా ఏదేశం, ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వకుండా, సహాయ సహకారాలు అందకుండా ముఖ్యంగా నిధులు చేరకుండా చూడాలనే ఉద్దేశ్యంతో 'ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ (ఎఫ్.ఎ.టి.ఎఫ్) ఏర్పడింది. ఈ లక్ష్యాలకు వ్యతిరేకంగా పనిచేసే దేశాలపై రెండు రకాలుగా 'గ్రే లిస్ట్, బ్లాక్ లిస్టు' పద్ధతిలో చర్యలు తీసుకుంటారు. యాంటీ మనీలాండరింగ్ ఎ.యమ్.ఎల్ (అక్రమ నిధులను చట్టబద్ధమైన ఆదాయంగా మార్చుట), కంబేటింగ్ ఫైనాన్షియల్ టెర్రరిజం సి.ఎఫ్.టి (ఉగ్రవాదులు,సంస్థలకు ఆర్థిక సహాయం అందించడం, పన్ను ఎగవేత సొమ్ము, హవాలా) వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి, కఠిన చర్యలుతీసుకొనే లక్ష్యాలతో ఎఫ్ఎటిఎఫ్ పనిచేస్తుంది. ఐక్యరాజ్యసమితి ప్యానల్ 2020నివేదిక ప్రకారం ప్రపంచ జిడిపిలో సుమారు 2.7శాతం నిధులు అక్రమ రవాణా జరుగుతుంది అని తెలిపారు. దీనిలో భాగంగానే గత కొన్ని దశాబ్దాలుగా ఎఫ్ఎటిఎఫ్ నిబంధనలకు విరుద్ధంగా పాకిస్థాన్ పనిచేస్తుంది అనే కారణంతో 2012–2015, ఫిబ్రవరి 2018 నుంచి నేటివరకూ పాకిస్థాన్‌ను 'గ్రేలిస్ట్' ఉంచుట జరిగింది.ఉగ్రవాదం, అక్రమరవాణా వంటి విషయాల్లో పాకిస్థాన్ ఇటీవల తీసుకున్న చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయి అని భావించిన ఎఫ్ఎటిఎఫ్ పాకిస్థాన్‌ను గ్రే లిస్ట్ నుంచి మినహాయింపు ఇచ్చింది. జి7 దేశాలకు ధీటుగా, 1989లో 37దేశాలు యూరోపియన్ కమిషన్, ది యూరోపియన్ యూనియన్ ఎగ్జిక్యూటివ్ బాడీ, గల్ఫ్ కోపరేషన్ కౌన్సిల్ మొత్తం 29 దేశాలు కలిసి ఎఫ్.ఎ.టి.ఎఫ్‌గా ఏర్పడుట జరిగింది. అయితే భారత్ 2006లో పరిశీలన దేశంగా చేరి, తరువాత 2010లో సభ్యదేశంగా చేరింది.ఈ సభ్యదేశాలు తరచూ సమావేశమై ఆయా దేశాల్లో ఉగ్రవాదం, అక్రమ రవాణా, ఫైనాన్షియల్ విషయాలపై సమీక్ష చేస్తూ,ఏ దేశమైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటుంది.ముఖ్యంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, జూన్, అక్టోబర్ నెలలో సమావేశాలు జరుపుతూ ఉంటారు.'మ్యూచువల్ ఎవాల్యూషన్ రిపోర్టు ఆధారంగా ముందుకు సాగుతున్నారు. ఏదేశమైనా ఎ.యమ్.ఎల్, సి.ఎఫ్.టి విషయాల్లో భారీఎత్తు అక్రమాలు, అస్తవ్యస్తమైన పద్ధతిలో ఉంటే గ్రేలిస్ట్‌లో ఉంచుతారు. ఏదేశమైనా ఎఫ్ఎటిఎఫ్ నిబంధనలను బేఖాతరు చేస్తూ నడుస్తూ ఉంటే బ్లాక్ లిస్టులో ఉంచుతారు. ఈ రేటింగ్‌ను ప్రపంచ దేశాలు, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు పరిశీలన చేస్తూ ఉంటాయి. ఈ గ్రే లిస్ట్, బ్లాక్ లిస్టులో ఉన్న దేశాలకు వరల్డ్‌బ్యాంక్, ఎ.డి.బి ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఐ.ఎం.ఎఫ్ వంటి సంస్థలు అప్పులు ఇవ్వవు. కావున సభ్యదేశాలు తమతమ దేశంలో ఆర్థికవ్యవస్థ క్రమశిక్షణతో, తప్పులు లేకుండా చూసుకోవాలి. లేకపోతే తీవ్రంగా నష్టపోతారు. అనేక రాజకీయ, దౌత్య, ఆర్థిక, సామాజిక ఆంక్షలు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుంది. ముఖ్యంగా ఉగ్రవాదం, అక్రమ రవాణాపై నిరంతరం అప్రమత్తంగాఉండాలి.ఇటీవల పాకిస్థాన్ 34పాయింట్లు ఆధారంగా చేసుకుని, తమ దేశంలో ఉగ్రవాదులను, ఆర్థిక నేరాలను నియంత్రణ చేస్తున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించిన డేటాబేస్ కూడా సమర్పించారు. ఆల్‌ఖైదా, తాలిబాన్, జైషే ఈ మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలపై ఉక్కుపాదం మోపినట్లు తెలిపారు. ఉగ్రవాద నాయకులు హాఫీజ్ సాయిద్, మసూద్ అజర్ ఇదివరకు బహిరంగ సభలో, ప్రదేశాలలో తిరిగే పరిస్థితి. నేడు ఈ పరిస్థితులు లేవు అని తెలిపారు. ఎఫ్ఎటిఎఫ్ అధ్యక్షుడు 'మార్కస్ ప్లయర్' 2021లో పాకిస్థాన్ ప్రభుత్వం ఉగ్రవాదులపై తీసుకున్న చర్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా, భద్రతా మండలి నియమ నిబంధనలు ప్రకారం పనిచేస్తున్న తీరును పరిశీలించారు. 26/11 నిందితుడు జకియుర్ రెహమాన్ లక్వీని 2021లో, హాఫీజ్ సాయిద్‌ను, 26/11 ప్లానర్ సాజిద్ మిర్‌ను, ఐ.సి814 హైజాక్ చేసిన రౌఫ్ అస్ఘర్‌ను కోర్టు ముందు నిలబెట్టారు అని తెలిపారు. అయితే 2001 భారత్ పార్లమెంట్‌పై దాడి, జమ్మూకాశ్మీర్ అసెంబ్లీపై దాడి నిందితుడు ఉరీ, పటాన్‌కోట్ దాడుల నిందితుడు జేఈయం చీఫ్ మసూద్ అజర్ తమ ఆధీనంలో లేడు అని తెలిపారు. బహుశా అఫ్ఘానిస్థాన్‌లో ఉండొచ్చు అని తెలిపారు.ఈ విషయాలు పరిశీలన చేసిన ఎఫ్ఎటిఎఫ్ సభ్య దేశాలు పాకిస్థాన్ తీసుకున్న నిర్ణయాలుపట్ల సంతృప్తి పొందుటచే, గ్రే లిస్ట్ నుంచి పాకిస్థాన్‌ను విముక్తి కలిగించింది. అయితే ఈ సభ్య దేశాలతోపాటు, ప్రపంచ దేశాలు కూడా పాకిస్థాన్ ప్రవర్తనపై నిఘా వేసిఉంచాలి అనికోరారు.దీనికి ప్రధాన కారణం చాలా కాలంగా పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థలకు, ఉగ్రవాదులకు, అక్రమ రవాణా, హవాలా వ్యవహారాలకు నిలయంగా మారింది. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఈ మచ్చను తొలగించుకొని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంది.ఇక 2023నుంచి ప్రధాని నరేంద్రమోడీ ఎఫ్ఎటిఎఫ్ దేశాలు ఇచ్చే యమ్ఇఆర్ ఆధారంగా ముందుకు సాగాలి అనితెలిపారు. ముఖ్యంగా ఉగ్రవాదం అంతానికి అందరూ చేయిచేయి కలిపి ప్రపంచాన్ని శాంతి నివాసంచేద్దాం అనితెలిపారు. దీనిలో భాగంగానే 'వెపన్స్ మాస్ డిస్ట్రిక్షన్' అమలు చేస్తున్నాం అని ఇటీవలే పార్లమెంట్‌కు భారత విదేశాంగమంత్రి యస్. జయశంకర్ తెలిపారు. భద్రతా సమితి ఎఫ్.ఎ.టి. ఎఫ్ నియమ నిబంధనలు భారత్ తప్పకుండా పాటిస్తుంది అని తెలిపారు. ఇది యుద్ధ సమయంకాదు,అభివృద్ధికకం అని ఇటీవలే రష్యాఅధ్యక్షుడు పుతిన్‌తో మోడీచెప్పిన సంగతి మరువరాదు. గ్లోబలైజేషన్‌లో భాగంగా ప్రపంచం అంతా 'ఒక కుగ్రామంగా' మారిన నేపథ్యంలో అన్ని దేశాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించుటకు స్నేహ హస్తంతో ముందుకుసాగాలి. ఆయాదేశాల్లో సంఘవిద్రోహశక్తులను, ఉగ్రవాదులను నియంత్రణ చేయాలి. హింస ద్వారా సమాజం నష్టపోతుంది అని చరిత్ర చెబుతోంది అని అందరూ గ్రహించాలి. అహింసోపరమో ధర్మహః' అనే భావన అందరిలో రావాలి. అప్పుడు మాత్రమే ఈ ప్రపంచాన్ని ఉగ్రవాదం నుంచి అనేక అక్రమాల నుంచి రక్షించగలుగుతాం. లేకపోతే ఎంతో బలమైన అంతర్జాతీయ సంస్థగా ఉన్న 'ఐక్యరాజ్య సమితి' ప్రస్తుతం రష్యా–ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ఏమీచేయలేని నిస్సహాయస్థితిలో, ఉత్సవ విగ్రహంగా ఉండుట మనం అందరం ప్రత్యక్షంగా చూస్తున్నపైనం. కావున ప్రతీపౌరున్ని ఆయా దేశాలవారు విద్యావంతులుగా మార్చి,ఉపాధి అవకాశాలు కల్పించుట, మానవ,నైతిక విలువలు పెంచే విధంగా, సహజ అభివృద్ధిలో,సాటి మానవులను సమానంగా చూసేవిధంగా ప్రభుత్వాలు, మీడియా, తల్లిదండ్రులు, పౌర సమాజం తమవంతు కృషి చేయాలి. ●



# ఏపి కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా గిడుగు రుద్రరాజు

విజయవాడ, డిసెంబరు 8, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడుగా నియమితుడైన గిడుగు రుద్రరాజు ఆంధ్రరత్న భవన్‌లో విలేకరులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు కార్పోరేషన్ చైర్మన్‌గా, ఎమ్మెల్సీ గా, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా, ఆంధ్రప్రదేశ్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా అనేక



అవకాశాలు కాంగ్రెస్ పార్టీ తనకు ఇచ్చిందని, మరలా నన్ను గుర్తించి పార్టీ కష్టకాలంలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయలని రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు పదవిని స్వీకరించానని, అదేవిధంగా అదిష్టానం నిర్ణయం మేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ కష్టపడి పనిచేస్తూ పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తూంటానని, హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయడంతో కాంగ్రెస్ నాయకులు మరింత ఆనందోత్సాహాలతో టపాసులు పేల్చి స్వీట్లు పంచుకుని, ఆంధ్రరత్న భవన్ హోరెత్తించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సుంకర పద్మ, జంగా గౌతమ్, రాకేష్ రెడ్డి, కొల్లకొండ శివాజి, సిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు, మీసాల రాజేశ్వరరావు, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిడ్నీ డయాలసిస్ వ్యాధితో పిట్టల్లా రాలిపోతున్న 'గిరి'జనం..

## - గొల్లమందల తండాలో మరొకరు మృతి

ఎ కొండూరు, డిసెంబరు 8, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో కిడ్నీ డయాలసిస్ రోగుల పట్ల గత మూడున్నర సంవత్సరాలుగా శాశ్వత నివారణ చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో మండలంలోని గొల్లమందల తండా గ్రామానికి చెందిన భూక్యా 'కొక్యా-61' అనే గిరిజనుడి ప్రాణాలు గురువారం ఉదయం గాలిలో కలిసిపోయాయి.



మృతిచెందిన కొక్యా(ఫైల్)

ఈ మండలంలో ఈ మూడున్నర ఏళ్ల నుండి వందల సంఖ్యలో గిరిజన తండా గ్రామాల్లో కిడ్నీ డయాలసిస్ రోగులు మృత్యు ఘటికలు మోగించగా, ఈ ఏడాది నుండి సుమారు 40 మంది పిట్టల్లా రాలిపోయారు. గురువారం మృతి చెందిన భూక్యా కొక్యా-61 అనే గిరిజనుడి సీరం క్రియాటిన్ లెవెల్ 10.4తో మృతి చెందాడని బంధువులు తెలిపారు. ఇటీవల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ తండా గ్రామాలను సందర్శించి వారితో ముఖాముఖి మాట్లాడటం తప్ప ప్రభుత్వ పరంగా నాణ్యమైన చికిత్స డయాలసిస్ డాక్టర్ నాణ్యమైన మందులు, పౌషికాహారం అందించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇకనైనా రూ.38కోట్లతో వెంటనే జలజీవన్ మిషన్ పథకం కింద పైప్‌లైన్ ఏర్పాటు చేసి శుద్ధి చేసిన కృష్ణాజలాలను వెంటనే సరఫరా చేసి భవిష్యత్ తరాలకు ఈ వ్యాధి సోకకుండా కాపాడాలని బాధిత కుటుంబాలు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## 195 మందికి పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

ఎ కొండూరు, డిసెంబరు 8, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం మారేపల్లి గ్రామంలో గ్రామ రీసర్వే అనంతరం జగనన్న భూ హక్కు మరియు భూరక్ష పథకంలో భాగంగా 195



పట్టాదార్ పాస్ పుస్తకాలను తిరువూరు ఆర్డీవో వైవి ప్రసన్నలక్ష్మి చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్), జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా నాయక్, మారేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ నాగేశ్వరరావు ఎంపిటిసి మెంబర్ కృష్ణవేణి పోలిశెట్టిపాడు పిఎసిఎస్ చైర్‌పర్సన్ తుమ్మూరు వెంకటేశ్వరరెడ్డి (ఇంజనీర్ రెడ్డి) వైసిపి నాయకులు శేషగిరి రావు, శ్రీనివాసుదాసు, మండల తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

విజయవాడ, డిసెంబరు 8, ప్రభాతవార్త :భారతదేశంలోని నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్య, ఉద్యోగ అవకాశాలను పెంపొందించడమే మురళీకృష్ణ ట్రస్ట్ అండ్ ఇటలీ కేర్ షేర్ లక్ష్యమని ఇటలీకేర్ షేర్ అధ్యక్షురాలు ఎలిజబెత్‌జీనా పేర్కొన్నారు. బుధవారం స్టెల్లా కాలేజీ ఆడిటోరియంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారత దేశంలో అధిక సంఖ్యాకంగా వున్న యువతకు సరైన నైపుణ్యం అందిస్తే దేశం మరింత అభివృద్ధి చెందేలా ఉపాధి అవకాశాలకు అనువుగా అట్టడుగు వర్గాల పిల్లలకు కూడా జీవనోపాదితో కూడిన నాణ్యమైన విద్య అందించే లక్ష్యంగా స్కూల్ ఫర్ ఫ్యూచర్ అనే కాన్సెప్ట్‌తో మురళీకృష్ణ ట్రస్ట్ ఇటలీ టీమ్‌తో కలిసి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్పాన్సర్‌షిప్, రెసిడెన్షియల్ కేర్, జీవనోపాది పునర్నిర్మించడం, కమ్యూనిటి ఆధారిత చర్య మరియు మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం వంటి చర్యల ద్వారా పిల్లలు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న నష్టాలు, దుర్భలత్వాలను తొలగించడమే లక్ష్యంగా యీ సంస్థలు ప్రయత్నిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఇటలీ నుండి కేర్‌షేర్ ప్రతినిధులు, మురళీకృష్ణ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ డాక్టర్ ఈమని శంకరశాస్త్రి శతజయంతి

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త : సా ధనిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికగా రామరాజు ఫౌండేషన్,వాగ్ధేవి సంగీత నిలయం గుంటూరు నిర్వాహకులు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు,లక్ష్మీశ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే ప్రప్రథమంగా తొమ్మిదిమంది వీణ విద్వాంసులతో శనివారం ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు వీణాఝురి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రాంగణంలో జరిగిన ఒక సమావేశంలో తెలిపారు.పద్మశ్రీ డాక్టర్ ఈమని శంకరశాస్త్రి శతజయంతి వేడుకల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర వ్వహిస్తున్నట్లు తెలిపారు.తొలుత లక్ష్మీశ్రీనివాస్,కె.వి. అనంతశయనం,అయ్యగారి సత్యప్రసాద్,రాజ్యలక్ష్మి దంపతులు,అంపెరాయని భారతిదేవి ,లక్ష్మీగీత,ఎం.ఈశ్వర్,వంశీకృష్ణ,శశిధర్ వీణానాదార్చనలో పాల్గొంటారన్నారు.వీరికి మృదంగంపై పి.ఎస్.ఫల్గుణ,పి. బాలసుబ్రహ్మణ్యం,సురేష్‌బాబు,డాక్టర్ కె.అనిల్‌కుమార్,అరవింద్, ఘటంపై ఎం.హరిబాబు,ఎస్ హనుమంతరావు,ఎస్ఎ ఫణిభూషణ్ వాయిద్య సహకారాన్ని అందిస్తారన్నారు.సాయంత్రం నాలుగు గంటలనుండి ఐదుగంటల వరకు కళాకారులందరిచే పంచరత్న సేవ,సాయంత్రం ప్రధాన కచేరిలో భాగంగా ఎం.కృష్ణకుమారి వీణకచేరి,అనంతరం పురస్కార ప్రధానం జరుగుతుంద న్నారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పలువురు ప్రముఖులు పాల్గొంటారన్నారు.కార్యక్రమంలో కళాకారులు,ప్రేక్షకులు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విజయవాడ వార్త





విజయవాడలో సిఎంఆర్ షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవంలో సందడిచేసిన హీరోయిన్ మెహరీన్

# వైకాపా పాలనలో సంక్షోభమే మిగిలింది

## చంద్రబాబు విమర్శ



పొన్నూరు, డిసెంబర్ 8,ప్రభాతవార్త: మీ ఆశీస్సులతో సైకో జగన్‌రెడ్డిని బంగాళాఖాతంలో కలిపేస్తానని మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడు టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలను ఉద్దేశించి అన్నారు. పొన్నూరు పట్టణంలో గురువారం రాత్రి జరిగిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలుగు తమ్ముళ్ళను, ఆడబిడ్డలను, వీరనారీ మనులను చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి దోచుకొంటుంటే, పొన్నూరు నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య దోచుకొంటున్నాడని తనదైన శైలిలో నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకపాలనపై పోరాడుతున్న తనకు మద్దతుగా చిన్నారులు, మహిళలు సయితం మద్దుతు ఇస్తున్నారన్నారు. చెత్తమీద పన్ను వేసిన చెత్త సీఎం జగన్‌రెడ్డి మాత్రమేనన్నారు. జగన్‌రెడ్డి పాలన సంక్షోభం తప్ప సంక్షేమం లేదన్నారు. పొన్నూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పది మంది మీటింగును అడ్డుకుంటారంట. ఐదుగురిని కంట్రోల్ చేయని పోలీసులు బందిపోటులను ఏమి కంట్రోల్ చేస్తారని ప్రశ్నించారు. రైతుల డెయిరీలు అయిన విజయవాడ, సంగం డెయిరీలను కాదని ఎక్కడో ఉన్న అమూల్ డెయిరీని రాష్ట్రానికి తీసుకొచ్చి రాష్ట్రంలోని ఆస్తులను కట్టెబెట్టి కమీషన్లు దండుకొంటున్నారన్నారు. విజయవాడలో జరిగిన బీసీ సభలో నా వెనుక ఉన్న నలుగురు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలని చెప్పారని. జగన్‌రెడ్డి వెనుక ఉన్న ఆ నల్గురు ఎ2 విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి అని ఎద్దేవా చేశారు. పేదలకు ప్రతినిధిని నేను నాకు కులం, లేదు, మతం లేదు నా కులము పేద కులమని చంద్రబాబు అన్నారు. వెనుకబడిన కులాలకు ప్రాధాన్యత ఇచ్చిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. వెనుకబడిన కులాల డియన్ఏ టిడిపియేనన్నారు. 1650బస్సులను పెట్టి బీసీ సభకు బెదిరించి ప్రజలను తరలించారన్నారు. బీసీ మీటింగ్‌లో సీఎం జగన్‌నరెడ్డి ప్రసంగానికి ముందే కుర్చీలన్నీ ఖాళీ అయ్యాయన్నారు. జగన్‌రెడ్డి ఇచ్చేది గోరంత...వివిధ ట్యాక్సుల రూపేన దోచేది కొండంత అని చెప్పారు. జయహో బీసి కార్యక్రమాన్ని తమ వద్ద నుంచి కాపీ కొట్టారన్నారు. జగన్‌రెడ్డికి



తెలియపోతే తనను అడిగినట్లయితే తాను ఏదో కొత్త స్లోగర్ రాసిచ్చేవాడినని చంద్రబాబునాయుడు అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 140బీసీ కులాలకు రావాల్సిన సంక్షేమాన్ని వడ్డీతో సహా ఇస్తానని హామీ ఇచ్చారు. తమ హయాంలో ఐటీ ఉద్యోగాలు ఇస్తే జగన్‌రెడ్డి హయాంలో మటన్ దుకాణాలలో, మద్యం దుకాణాల్లో ఉద్యోగాలిస్తునా న్నరని ఎద్దేవా చేశారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే పరిశ్రమలన్ని తరలిపోయాయన్నారు. గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ అమరరాజా బ్యాటరీ సంస్థ తెలంగాణాకు తరలిపోయిందని, అందుకు జగన్‌రెడ్డి సిగ్గుపడాలన్నారు. గంజాయి, హెరాయిన్ తదితర మత్తు పదార్థాలకు ఏపి అడ్డాగా మారిందన్నారు. రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ఢిల్లీ లిక్కర్ స్కామ్ కారణంగా ప్రిసీడింగ్ విధుల నుంచి తొలగించారని, అయితే జగన్‌రెడ్డికి ఏ మాత్రం సిగ్గుగా కూడా లేదన్నారు.

# విజయవాడలో సిఎంఆర్ షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభం

విజయవాడ, డిసెంబర్8, ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సిఎంఆర్ షాపింగ్‌మాల్‌ను విజయవాడ ఎంజిరోడ్‌లో బుధవారం ఉదయం ఘనంగా ప్రారంభించారు.. సిఎంఆర్ ఫౌండర్, చైర్మన్ మావూరి వెంకటరమణ, మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ ఆధ్వర్యంలో జరిగిన ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్











షాపింగ్ మాల్‌ను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు.. అదేవిధంగా ఎనర్జిటిక్ స్టార్ రామ్ జ్యోతి ప్రజ్వలన చేసి షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు. కార్య క్రమంలో సిఎంఆర్ ఫౌండర్, చైర్మన్ మావూరి వెంకటరమణ, డైరెక్టర్ శ్రీమతి మావూరి వెంకట పద్మావతి, మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీతోపాటు ముఖ్యఅతిథులుగా విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని), విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, విజయవాడ ఈస్ట్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్,విజయ అగ్రో ప్రోడక్స్ ప్రై.లి. చైర్మన్ మలినేని రాజయ్య, ఎపి స్టేట్ ఫైబర్‌నెట్ చైర్మన్ డాక్టర్ పి.గౌతమ్‌రెడ్డి, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి,సుజాత అసోసియేట్స్



ప్రై.లి. మేనేజింగ్ డైరెక్టర్ బయానా మురళీకృష్ణ, నాదెండ్ల రవీంద్రకుమార్- రవీంద్ర కార్పొరేట్, కంకటాల మల్లిక్-కంటాల గ్రూప్ చైర్మన్, శ్రీమతి కోనేరు శివ కాంచనలత-సెక్రటరీ, కెఎల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ట్రస్టు తదితరులు పాల్గొన్నారు.. అనంతరం ప్రత్యేక అతిథులుగా ప్రముఖ సినీ హీరో రామ్ పోతినేని, హీరోయిన్ మెహరీన్ హాజరయ్యారు. హీరో రామ్, హీరోయిన్ మెహరీన్ వేదికపై నుంచి అభిమానులకు అభివాదం చేస్తూ హుషారెత్తించారు.. అభిమానులు హీరో రామ్‌ను చూడగానే హర్షాతిరేకాలు చేస్తూ బిగ్గరంగా ఈలలు వేస్తూ సందడి చేశారు. అనంతరం రామ్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా సిఎంఆర్ ఫౌండర్, చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ, విజయవాడలో తమ సంస్థ 21వ బ్రాంచిని ప్రపంచస్థాయి షాపింగ్ అనుభూతిని కల్గించేలా తీర్చిదిద్ది విజయవాడ ప్రజలను ఆకట్టుకునేలా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మా ఈ షాపింగ్ మాల్‌లో వివిధ వెరైటీల వస్త్రాలను, బంగారు ఆభరణాలను నగర ప్రజలు ఆదరించాలని కోరారు.

# సూఫీ మహాత్ముల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

## ఏపి స్టేట్ మైనార్టీస్ కమీషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్

ఎ కొండూరు, డిసెంబరు 8, ప్రభాతవార్త :సర్వమానవ సౌభ్రాతృత్వానికి సూఫీయిజమే మార్గమని ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనార్టీస్ కమీషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎఎంటికె దర్బార్ బాబె - ఎ - బాగ్దాద్ షరీఫ్ సుప్రసిద్ధ సూఫీ క్షేత్రంలో



వేంచేసి ఉన్న నఖీబుల్ ఔలియా సూఫీ క్వాజా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీబాబా వారి దర్బార్, దర్గా షరీఫ్‌ను బుధవారం రాత్రి విచ్చేసి దర్గాను సందర్శించారు. బాబా వారికి ప్రత్యేక చాదర్ పూలు సమర్పించి బాబా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దువా (వేడుకోలు) చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ సూఫీ సాంప్రదాయాన్ని జీవితంలో భాగం చేసుకునే వారికి సర్వత్ర విజయం చేకూరుతాయని తెలిపారు. జీవితంలో శాంతి, సమాధానాలు కోరుకునేవారు అల్లాకు ప్రియులను చేసే సూఫీ మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని వారు కోరారు. ప్రేమ, దయ, శాంతి గుణాలే ఇహపరలోకాల సాఫల్యతకు ఉపకరిస్తాయని డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌కాన్ పేర్కొన్నారు. అతావుల్లా బాబా తన జీవితకాలం ఆకలిగొన్న వారికి అన్నంపెట్టి క్షుద్బాధ తీరుస్తూ గత 65 సంవత్సరాలుగా నిరతాన్నదాతగా వెలుగొందడం ఆధ్యాత్మిక రంగానికి సమాజ సేవా రంగానికి చేసిన సేవలు ఎంతో గొప్పవని, వారి ఆశయాలను మిషన్‌ను కొనసాగిస్తున్న బాబా వారి తనయులు పీఠాధిపతి ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాద్రీ, జాఫర్ సాదిక్, తనయ బొగ్దాది, ఖాదర్ బాబు, వారలను కలుసు కోవడం తన అదృష్టంగా భాదిస్తున్నాని డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. అంతకు ముందు దర్బార్, దర్గా సాంప్రదాయం ప్రకారం రెండో పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాద్రీ ఘనంగా స్వాగతం పలికారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు మొహమ్మద్ పర్వేజ్ అహ్మద్, పవిత్ర ఖురాన్ పండితులు ఖతీబ్ ఇమాం మక్కీ అష్రఫ్ ఖాద్రీ అబ్దుల్ ఖాదర్, మొహమ్మద్ బషీర్ పాల్గొన్నారు.

vaartha.com







## మూడేళ్ళలో అన్ని వసతులు కల్పించి ఆసుపత్రి ప్రారంభించాం : ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త : కేవలం భవనంగా 2019లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని గడిచిన మూడేళ్ళ కాలంలో అంచెలంచెలుగా అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఖాళీ భవనంగా ఉన్న ఆసుపత్రికి కాంపౌండ్‌వాల్, త్రాగునీటి వసతి, డ్రైయినేజీ వ్యవస్థ, వైద్యశాలకు అవసరమైన గదులు, పరికరాలు సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి ధీటుగా అన్ని సౌకర్యాలు, అన్ని రకాల వైద్యసేవలు ఆసుపత్రిలో అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చేవారు పేద వర్గాలవారని, వారిని గౌరవించాలని, రోగుల సహాయకులు రోగుల పట్ల ప్రేమగా వ్యవహరించాలని వైద్యులకు, సిబ్బందికి ఆయన సూచించారు. మంచి ల్యాబ్‌ను ఏర్పాటు చేశామని, ఐసియు, సిటి స్కాన్‌ను త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, విఎస్‌పి సాంబశివరావు, దయానిధి, మంత్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 27 మంది లబ్దిదారులకు రూ.22.47 లక్షల ఆర్థిక సహాయం

నరసరావుపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త : నియోజకవర్గంలోని 27 మంది లబ్దిదారులకు రూ.22.47 లక్షల ఆర్థిక సహాయ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం అందజేశారు. తన కార్యాలయంలో సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను లబ్దిదారుల కుటుంబసభ్యులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలో 3254 జబ్బులను తీసుకురావడం జరిగిందన్నారు. వైద్యరంగంలో ఇదొక విప్లవాత్మకమైన మార్పు అని తెలిపారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక జబ్బులకు సైతం కార్పోరేట్ స్థాయి వైద్యం అందిస్తున్న ఘనత సిఎం జగన్ నాయకత్వంలోని ప్రభుత్వానిదేనని తెలిపారు. బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు రూ.15 లక్షలు, చిన్న పిల్లల్లో వచ్చే కాక్లియర్ ఇంప్లాంటేషన్ కోసం రూ.12 లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. వైఎస్సార్ పేదల కోసం ఒక అడుగు ముందుకు వేస్తే సిఎం జగన్ రెండు అడుగులు పేదలకు మేలు చేసేందుకు వేస్తున్నారని, వారికి మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి లబ్దిదారులను కోరారు.

## వాటర్ పైపులైన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

నరసరావుపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త : పట్టణంలోని 8,9,10 వార్డుల్లో మంచినీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన గ్రావిటి మెయిన్ లైన్‌ను గురువారం ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని కోటప్పకొండ రోడ్డులో చిత్రాలయ థియేటర్ వద్ద నుండి వెంకటేశ్వరస్వామి దేవాలయం వరకు ప్రత్యేక పైపులైన్ ఏర్పాటు చేశామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.39.90 లక్షలతో పైపులైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో ఏ పాలకులు ఈ ప్రాంతాన్ని పట్టించుకోలేదన్నారు. మున్సిపాల్టీలో ఉన్నా రెవిన్యూపరంగా పంచాయితీలో ఉండటం వలన అభివృద్ధికి నోచుకోలేదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి శివారు ప్రాంతాలలో రోడ్లు, మంచినీరు, డ్రైన్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అర్ధరాత్రి సమయంలో నీటి కోసం ఇబ్బంది పడకుండా ఉదయాన్నే అన్ని ప్రాంతాలలో పోస్టర్ల ద్వారా మంచినీటిని ఎటువంటి సమస్యలు లేకుండా అందిస్తున్నామని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర, ఎం.ఇ.శ్రీనివాసరావు, డి.ఇ.శ్రీనివాసరావు, వార్డు ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండోలో విద్యార్థుల ప్రతిభ



నరసరావుపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త : గుంటూరు జిల్లా అండర్-19 తైక్వాండో జిల్లా జట్టులో నరసరావుపేట విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. గుంటూరులోని బి.ఆర్.స్టేడియంలో జరిగిన పోటీలలో విద్యార్థులు పెద్దబ్బాయి, నరసింహారావు, పి.డి.ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో పసుపులేటి పవన్, పొట్టి యశ్వంత్‌రామ్, బాలికలలో ముప్పాళ్ళ అంజనిసాయిలక్ష్మి మనోజ్ఞ, రాచమల్లు కళాజోత్స్న, సుంకేసుల వేదశ్రీ మంచి ప్రతిభ చూపి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. వారిని కోచ్‌లు ముప్పాళ్ళ రవిశంకర్, షేక్.ఖాదర్‌బాషా, రోహిత్‌లు అభినందించారు. ఎంపికైన జట్టు ఈ నెల 24,25 తేదీలలో కడప జిల్లా రైల్వే గూడూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని కోచ్ తెలియజేశారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్

నరసరావుపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశాలిచ్చిందని మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 12 నుండి 18వతేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ జరుగుతుందని గురువారం పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కమిషనర్ తెలియజేశారు. 12,13 తేదీలలో డోర్ టూ డోర్ క్యాంపియన్, 14వ తేదీన వార్డుస్థాయి అవగాహన, 15వతేదీన పట్టణంలో ప్రత్యేక కార్యక్రమం, 16,17 తేదీలలో స్పెషల్ డ్రైవ్, 18వతేదీన ర్యాలీ కార్యక్రమం జరుగుతాయని కమిషనర్ డి.రవీంద్ర తెలియజేశారు. కార్యక్రమంలో శానిటేషన్ సెక్రటరీలు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

## సెంట్రల్ జోన్ అథ్లెటిక్స్‌లో ఈశ్వర్ విద్యార్థి ప్రతిభ

నరసరావుపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి కె.ప్రేమ్‌కుమార్ జెఎన్‌టియు కాకినాడ సెంట్రల్ జోన్ అథ్లెటిక్స్ పోటీలలో మంచి ప్రతిభను చూపారు. సూరంపాలెంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పురుషుల విభాగంలో ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు. 5 వేల మీటర్ల రన్నింగ్‌లో మూడవ స్థానం, వెయ్యి మీటర్ల రన్నింగ్‌లో రెండవ స్థానం సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి షేక్.కరీమ్, డైరెక్టర్ షేక్.మస్తాన్‌షరీఫ్, ఛైర్మన్ షేక్.మీరావలిలు ప్రేమ్‌కుమార్‌ను అభినందించారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్న దాచేపల్లి తహాశీల్దార్



దాచేపల్లి,డిసెంబర్ 8, ప్రభాతవార్త: వైఎస్సార్ జగనన్న భూ హక్కు మరియు భూరక్ష సమగ్ర భూ సర్వే కింద సకాలంలో పనులు పూర్తిచేసినందుకుగాను దాచేపల్లి తహాశీల్దార ఆర్.వెంకటేశ్వర్లునాయక్‌ను గురువారం నర్సరావుపేటలో కలెక్టర్ లోతోటి శివశంకర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా తహాశీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు తహాశీల్దార ఆర్.వెంకటేశ్వర్లునాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదాయం బోలెడు: దత్తాత్రేయుడి ఉత్సవాల్లో భక్తులకు సౌకర్యాలు ఏవీ?





విజయపురిసౌత్, డిసెంబర్ 8 ప్రభాతవార్త : విజయపురిసౌత్ రాష్ట్రం నలుమూలల నుండి తెలంగాణ, మహారాష్ట్ర వివిధ రాష్ట్రాల నుండి బంజారా భక్తులు పెద్ద ఎత్తున దత్త జయంతి నాడు మన మాచర్ల మండలంలోని ఎత్తిపోతల గ్రామంలో కొలువైయున్న ఏకముఖి దత్తాత్రేయ జయంతోత్సాహాలకు ప్రతి ఏటా భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి మొక్కులు చెల్లించుకోవడానికి పెద్ద ఎత్తున రావడం జరుగుతుంది. వచ్చి ఒక రాత్రి నిద్ర చేసి మరుసటి రోజు మొక్కులు తీర్చుకొని వెలితే వారి కుటుంబాలకు ఆ దత్తాత్రేయుడి ఆశీస్సులు ఉంటాయని నిమ్మకం. చాలా మంది బంజారా భక్తులు, ప్రజలు సుదూర ప్రాంతాల నుండి గత ఇరవై ఐదు సంవత్సరాలుగా వస్తున్నారంటే ఆలోచించాల్సిన విషయమే. ఎంతో మహిమగల స్వామి దత్తత్రేయుడు వేల సంఖ్యలో వస్తున్న భక్తులలో ఎక్కువగా బంజారా భక్త జనం రావడం విశేషం. వచ్చిన భక్తులకు దేవుడి మొక్కు ఏమో కాని సాక్ష్యాత్తు దేవుడే కనిపిస్తున్నాడే అన్నట్లు ఉంది ఇక్కడి వ్యవహారం అని బాధ వెల్లడిస్తున్న భక్తజనం. ఎత్తిపోతల నుండి గుడి వద్దకు వెళ్ళాలంటే సుమారు 70 మెట్లు దిగి ఒక అర కిలో ఈమటరు నడిచి వెళ్ళాలి. అయితే గుడి వద్దకు వెళ్ళేటప్పుడు మెట్లు ఎక్కి దిగే క్రమంలో భక్తుల కోసం మంచినీటి వసతి ఏర్పాటు ఎక్కడా కనిపించకపోవడం ఇందుకు నిదర్శనం. ఆడ వారు కానీ, ముసలివారు, చిన్న పిల్లలతో కుటుంబాలతో సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు నిద్రించాలంటే సాహసం చేయవలసిందే అందునా చలికాలం. ఇకపోతే మెట్లు దిగిన అనంతరం రహదారి వెంట నడవాలంటే ఖచ్చితంగా ముక్కు మూసుకోవాల్సిందే అందులో ఏ మాత్రం సందేహం లేదు. స్నానమాచరించి గుడిలోకి వెళ్ళాలంటే ఆ మనిషి చుట్టూ పది మంది ఉంటేనే కుదిరిద్ది. బట్టలు మార్చుకునే ఆసరా కూడా లేక ఆడవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారంటే సమస్య ఏ స్థాయిలో ఉందో ఊహించిన అవసరం లేదు. ఇక బహిర్భూమికి వెళ్ళాలంటే కత్తి మీద సాములాంటిదే ఎందుకంటే కాలు చుట్టూరా ఎక్కడ చూసినా మలమూత్రాలు దర్శనమెత్తాయి. పేరుకు నాలుగు తాత్కాలిక మరుగుదొడ్లను తూతూ మంత్రంగా పెట్టించిన దేవాదాయశాఖ వేల మందికి ఆ నాలుగు ఏ మూల సరిపాటి. మరి ఇక్కడి దేవాదాయశాఖ తంతు. ఇంత జరుగుతున్నా దేవాదాయశాఖ సిబ్బంది కానీ, పారిశుద్ధ్య కార్మికులు కానీ ఎక్కడా కనిపించని వైనం. ఇంకా విచిత్రం ఏంటంటే గుడికి వచ్చిన భక్తులే పారిశుద్ధ్య కార్మికులు అయ్యారు. ఇంతకంటే ఘోరం ఎక్కడైనా ఉందా అని భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరి గుడికి ఆదాయం లేదా అంటే గుడిలో కొబ్బరికాయ అమ్మదలచిన రూ. లక్ష, తలనీలాలు రూ.4.85 లక్షలు, కిరణం రూ.25 వేలు మొత్తంగా ఒక సంవత్సరానికి గుడి ఆదాయం అక్షరాల రూ.6 లక్షలు. భక్తులు కానుకలు కాకుండా ఇంత ఆదాయం ఉన్న ఇక్కడ సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు లేకపోవటంపై బంజారా భక్తులు తీవ్ర మండి పడుతున్నారు. ఎక్కడ చూసినా అశుభ్రతగా అన్నం, ఇస్తరాకులు, మూత్రం, మాలలు ఎటు చూసినా దర్శనమిస్తున్నాయి. నిద్రించటానికి 1978 లో కొంత మంది బంజారా భక్తులు చందాలుగా వేసుకుని నిర్మించుకున్నారని నానుడి. గదులు ఉన్నా కనీసం వాటికి తలుపులు లేవు, పైన రేకులు పలిగి ముక్కలు మాత్రమే మిగిలాయి. కనీసం అటువంటివి అయినా మరమ్మత్తులు చేసి ఉంటే బాలింతలు, ముసలి వారు అందులో నిద్రించుటకు వీలుండేది అందులో చలికాలం అని భక్తులు వాపోతున్నారు. వాటిని ఎందుకు విస్మరిస్తున్నారని దేవాదాయశాఖపై బంజారా భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కనుమరుగవుతున్న భవనాలని పునర్నిర్మాణం చేపట్టాలని, మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని, మంచినీటి సమస్య తీర్చాలని, దేవాదాయశాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి చొరవ చూపి గురు దత్తాత్రేయ దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని భక్తులు కోరుతున్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## నవరత్నాలు పేదల పాలిట వరాలు : మంత్రి రజిని



చిలకలూరిపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త: నవరత్నాలు పేదల పాలిట వరాలు అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. బుధవారం రాత్రి పట్టణంలోని7వ వార్డులో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వార్డులో యువకులు, మహిళలు, వార్డు నాయకులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను వార్డు ప్రజలకు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు పలు సంక్షేమ కార్యక్రమాలు కులం,మతం, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాలకు జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, వృద్దులకు, వికలాంగులకు, ఫించన్లు, నాడూనేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్యం, తదితర సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నకు మనమందరం అండగా ఉండాలి అని తెలిపారు.అనంతరం స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాథం, మాజీ ఛైర్మన్ బొల్లెద్దు చిన్నా, వార్డు కౌన్సిలర్ చెమిటిగంటి పార్వతి, పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, నాయకులు కమాల్‌భాష, అల్లాభక్షు, శ్రీను, సురేష్, శరత్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగబైరు అవంతి కుటుంబసభ్యులను పరామర్శించిన ప్రత్తిపాటి



చిలకలూరిపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త: మండంలోని దండమూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకుడు నాగబైరు ఆంజనేయులు గారి కుమార్తెఅవంతి ఇటీవల మృతిచెందారు. కాగా గురువారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు నాగబైరు ఆంజనేయులు ఇంటికి వెళ్లి అవంతి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, పార్టీ నాయకులుషేక్ కరిముల్లా, మద్దిబోయిన శివ, గట్టినేని రమేష్, కృష్ణ, సుబ్బారావు, ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ షేక్ పీరుసాహెబ్‌కు ప్రత్తిపాటి పరామర్శ



చిలకలూరిపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త: పట్టణంలోని 20వ వార్డుకు చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకుడు,మాజీ కౌన్సిలర్ షేక్ పీరు సాహెబ్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. కాగా గురువారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పీరు సాహెబ్ ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పి, ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డుకు చెందిన టిడిపి నాయకులు,వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

### అల్లూరిని స్ఫూర్తిగా తీసుకోవాలి : తోటకూర వెంకటనారాయణ



చిలకలూరిపేట, డిసెంబర్8, ప్రభాతవార్త: విద్యార్థులు అల్లూరి పోరాటస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని చరిత్ర ఉపన్యాసకులు తోటకూర వెంకటనారాయణ అన్నారు. చిలకలూరిపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని కోమటినేనివారిపాలెంలో గురువారం జిల్లా పరిషత్ పాఠశాలనందు జరిగిన 61వజయహో అల్లూరి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, జిల్లా పరిషత్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## రీసర్వేపై అవగాహన సదస్సు



చిలకలూరిపేట, డిసెంబర్8, ప్రభాతవార్త: పట్టణంలోని తహసిల్దార్ కార్యలయంలో తహసిల్దార్ జి సుజాత ఆధ్వర్యంలో గురువారం రీ సర్వేపై సచివాలయ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలమేరకు సచివాలయాల సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, వార్డు అనిమెంటరీ సెక్రటరీలను వారి యొక్క సేవలను తాత్కాలిక ప్రాతిపదికన రీసర్వే విధులకు వినియోగించడం జరిగింది. వీరందరికి తహసిల్దార్ జి సుజాత ఆధ్వర్యంలో మండల సర్వేయర్, డిప్యూటి తహసిల్దార్, గ్రామ సర్వేయర్ అప్రోచ్ తదితరులు రీ సర్వేపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమలో మండల రెవెన్యూ సిబ్బంది, మరియు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు



నాదెండ్ల, డిసెంబర్8, ప్రభాతవార్త: మండల కేంద్రమైన నాదెండ్లలో క్యాన్సర్‌పై స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంప్‌ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం డియంహెచ్‌ఓ డాక్టర్ శోభారాణి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఎంపిపీ తలతోటి రాణి, తహసిల్దార్ ఎవిరమణ, యంపిడిఓ జాకీర్ హుస్సేన్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ క్యాంపునందు డాక్టర్ ప్రియంక, డాక్టర్ శ్వేత ఆధ్వర్యంలో ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ నెహ్రు, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ పద్మజారాణిలు 291 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరిక్షలు నిర్వహించారు. మరియు జనరల్ ఓపి 152 మందికి సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాదెండ్ల తదితర మండల గ్రామ ప్రజలు, సూపర్‌వైజర్లు పద్మ, రత్నరాజ్యం, భూపతిరావు, విజయరాజు, సీతామహలక్ష్మీ, ఎఎన్‌యంలు, ఆశా వర్కర్లు, అంగర్‌వాడీలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయ ఆవరణలో పోలీస్ ఫుడ్ కోర్టు ఏర్పాటు



నరసరావుపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలో పోలీస్ ఫుడ్‌కోర్టును గురువారం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిలు ఫుడ్ కోర్టును ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ఫుడ్‌కోర్టును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఫుడ్‌కోర్టును పోలీస్ సిబ్బందితో పాటు రెవిన్యూ సిబ్బందికి, ప్రజలకు ఉపయోగపడే విధంగా క్యాంటీన్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పునర్విభజన తర్వాత పోలీస్ వ్యవస్థలో అధికారులు, సిబ్బంది పరిశుభ్ర వాతావరణంలో ఆహారం తీసుకునేందుకు ఫుడ్‌కోర్టు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేసి శ్యామ్‌ప్రసాద్, అడిషనల్ ఎస్పీ బిందుమాధవ్, రామచంద్రరాజు, కె.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో వాగ్దేవి కళాశాల విద్యార్థుల ప్రతిభ



నరసరావుపేట టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త : క్రీడల్లో వాగ్దేవి కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభను కనపరిచారు. వివరాలను విద్యార్థుల అభినందన కార్యక్రమంలో గురువారం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, ఒగూరి నాగేశ్వరరావు, పాశం కృష్ణారావు తదితరులు మాట్లాడారు. ఈ నెల 7వతేదీన జిల్లా స్థాయిలో అండర్-17 ఫుట్‌బాల్ పోటీలు జరిగాయన్నారు. ఈ పోటీలలో వాగ్దేవి కళాశాల విద్యార్థి షేక్.షరీఫ్ మంచి ప్రతిభను చూపారని తెలిపారు. తన ప్రతిభతో రాష్ట్ర జట్టుకు షరీఫ్ ఎంపికయ్యారని తెలిపారు. ఈ నెల 14న కడపలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో షరీఫ్ పాల్గొంటారని తెలియజేశారు. అదే విధంగా ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన క్రికెట్ పోటీలలో వాగ్దేవి కళాశాల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు తెలియజేశారు.

## నకరికల్లులో ఇదేమి కర్మ రా.. రాష్ట్రానికి కార్యక్రమం



నకరికల్లు, డిసెంబర్ 8 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య ఆధ్వర్యంలో గురువారం ఇదేమి కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో నాగోతు శౌరయ్యకు ఘనంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగోతు శౌరయ్య మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. నారా చంద్రబాబునాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజు రోజుకి పెరిగిపోతుందన్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రాన్ని మద్యం ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని విమర్శించారు. అభివృద్ధి కనిపించడం లేదని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ధరలను అదుపు చేయలేని ప్రభుత్వం పాలన నుండి తప్పుకోవాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో వ్యవసాయం సైతం సంక్షోభంలో కూరుకుపోతుందని, ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలీబాషా, సత్యనారాయణ, వెంకట్రావు, గోపి, సాగి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో భూముల రీ సర్వే : తహాశీల్దార్

## తిమ్మాపురం గ్రామంలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు



నూజెండ్ల, డిసెంబర్8, ప్రభాతవార్త: మండలంలోని తిమ్మాపురం గ్రామస్తుల మంచినీటి సమస్య పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ప్రకాశం జిల్లా ఉల్లగల్లు గ్రామానికి చెందిన జిల్లెలమూడి వెంకట్ (అమెరికా) తానా ఫౌండేషన్ ద్వారా రూ. 8 లక్షలతో ఆర్ఓ ప్లాంట్ ప్రారంభించారు. తానా ఫౌండేషన్ సభ్యులు జిల్లెలమూడి వెంకట్ తల్లిదండ్రులు జిల్లెలమూడి తిరుపతయ్య గోవిందమ్మ పేరు మీదగా ఏర్పాటు చేసి స్వయంగా వారి చేతుల మీదుగానే గురువారం ప్రారంభించారు. గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లెలమూడి శివరామకృష్ణ, మందపాటి ఆదినారాయణ, మోతుకూరి చిన్న వెంకటరామయ్య, అమర చినాన్నయి, మోతుకూరి వెంకట్రావు, నర్రా శ్రీను, నర్రా రాజారావు, బొబ్బల అంకిరెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో బీజేపీ నాయకుల సంబరాలు



వినుకొండ, డిసెంబర్8, ప్రభాతవార్త: గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 150 సీట్లు సాధించడం పట్ల బీజేపీ నాయకులు సంబరాలు చేశారు. పట్టణంలోని శివయ్యస్తూపం సెంటర్‌లో టపాసులు పేల్చి ప్రజలకు మిఠాయిలు (స్వీట్లు) పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి లెనిన్, పట్టణ అధ్యక్షులు ఆడిటర్ రాఘవులు, శావల్యాపురం, నూజెండ్ల మండల అధ్యక్షులు వెంకయ్య, లక్ష్మీనారాయణ, పట్టణ మాజీ అధ్యక్షులు బండి వెంకటేశ్వర్లు, పేరయ్య, చిన్న నరసింహారావు, వెంకటలక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ ఐటిఐ కాలేజిలో 10న ఉచిత మెడికల్ క్యాంపు



వినుకొండ, డిసెంబర్8, ప్రభాతవార్త: వితంరాజుల్లిలోని శ్రీ బాలాజీ ఐటిఐ కాలేజి 25వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ సంకురాత్రి ఫౌండేషన్ సహకారంతో జయంతి హాస్పటల్ డాక్టర్ కాకాని సురేంద్ర, శ్రీ సాయి హాస్పటల్ సాయి ప్రేమ్, గుంటూరు గవర్నమెంట్ హాస్పటల్ వైద్య బృందంచే ఈ నెల 10న కాలేజిలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బీపీ, షుగర్ తదితర ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బాస్కెట్ బాల్ గేమ్స్ జిల్లా జట్ల ఎంపిక



వినుకొండ, డిసెంబర్8, ప్రభాత వార్త: ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ -14, అండర్ -17 బాస్కెట్ బాల్ గేమ్‌బాలుర విభాగంలో జిల్లా జట్ల ఎంపిక స్థానిక లయోలా స్కూల్ నందు జరిగాయని స్కూల్ గేమ్స్ వినుకొండ నియోజకవర్గ కో ఆర్డినేటర్ బీరెళ్ళ శ్రీనివాసరావు తెలిపారు. మండల ఎంపిపి పగడాల వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ సిహెచ్ కోటేశ్వరరావు, వెల్లటూరు ఇన్‌చార్జి హెచ్ఎం బి. నాగేశ్వరరావు, పీఈటి పీడి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఖాదర్‌మస్తాన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినుకొండ జోన్ పీడీలు రాధాకృష్ణ, బాల భాస్కర్ తదితరులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులు జనవరిలో నూజివీడు నందు జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలియజేశారు.

## విద్యార్థులకు ఫైలేరియా రాపిడ్ స్లిఫ్ టెస్టులు



యడ్లపాడు, డిసెంబర్ 8, ప్రభాతవార్త : మండల పరిధిలోని యడ్లపాడు, సంగంగోపాల పురం, ఉప్పరపాలెం గ్రామాలలోని ఎంపీపీ పాఠశాలలో గురువారం ట్రాన్స్‌మిషన్ అసిస్‌మెంట్ సర్వేలో భాగంగా 1,2 తరగతుల పిల్లలకు ఫైలేరియా రాపిడ్ స్లిఫ్ టెస్టులను డాక్టర్ ప్రసాద్ నాయక్ అధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. యడ్లపాడు ఎస్సీ కాలనీలోని పాఠశాలలో 8మందికి విద్యార్దులకు, గోపాలపురం పాఠశాలలో 15మందికి, ఉప్పరపాలెం పాఠశాలలో 44మంది విద్యార్దులకు ఈ టెస్టులను నిర్వహించగా అందరికి నెగెటివ్ రావటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట సబ్ యూనిట్ సిబ్బబంది ఎయూఒ అర్‌సిహెచ్ నారాయణ, హెచ్‌ఎస్ ఎస్‌వి చలమారెడ్డి, హెల్త్ అసిస్టెంట్స్ బిఎస్ కోటేశ్వరరావు, షేక్ జిలాని, యడ్లపాడు పిహెచ్‌సి హెచ్‌ఎస్ రాజశేఖర్, ఎన్ఎమ్‌లు పార్వతి, హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, అషావర్కర్‌లు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా వార్త

## జిల్లాలో నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి

### -జిల్లా సెంట్రల్ క్రైమ్ పోలీసుస్టేషన్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

బాపట్ల,డిసెంబర్8, ప్రభాత వార్త:జిల్లాలో నేర నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని దానిలో బాగంగా ప్రత్యేక క్రైమ్ పోలీసు స్టేషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. మండల



పరిదిలోని వెదుళ్ళపల్లి పోలీసు స్టేషన్ అవరణలో నూతన సిసిఎస్ పోలీసు స్టేషన్‌ను గురువారం వేద మంత్రాలతో ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ నిరపయోగంగా ఉన్న పోలీసు క్వాటర్స్‌ను పున:నిర్మాణం చేసి జిల్లా సెంట్రల్ క్రైమ్ పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ప్రత్యేక నేర విభాగం ఉండాలనే లక్ష్యంతో జిల్లాలో నేర చేధనలో నైపుణ్యత గల పోలీసు అధికారులు,సిబ్బ ందితో జిల్లా సెంట్రల్ క్రైమ్ విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు సత్వర సేవలు అందించటం కొరకు ఎంటి విభాగం,ఏఆర్ కార్యాలయం ను పెరెడ్ గ్రౌండ్,మినరల్ వాటర్ ప్లాంట్ వంటి వాటిని ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ రోజున దొంగతనాల నేరాల చేదనకు ముఖ్య పాత్ర వహించే పోలీసు శాఖలోని సెం ట్రల్ క్రైమ్ విభాగానికి ప్రత్యేకంగా సిసిఎస్ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పోలీసు స్టేషన్ ఏర్పాటు వలన జిల్లాలో వరుసగా జరుగుతున్న నేరాలను పాత ముద్దాయిల కదలికల పై నిఘాను పెంచవచ్చుని,బాధితులకు న్యాయం చేకూర్చడంలో జాప్యం లేకుండా చూడవచ్చునన్నారు.అంతేకాకుండా నేర చేదనలో ముఖ్యమైన డాగ్‌ల కోసం కెన్నెల్ ల కూడా త్వరలో ప్రారంబిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషన్ ఎస్పీ పి.మహేష్,ఎ.శ్రీనివాసరావు,చీరాల సబ్ డివిజన్ పోలీసు అధికారి పి.శ్రీకాంత్,రేపల్లే సబ్ డివిజన్ పోలీసు అధికారి టి.మురళీకృష్ణ,జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ ఏ.శ్రీనివాస్,ఎఆర్ఆర్ఐ బి.శ్రీకాంత్‌నాయక్,ఇతర ఉన్నతాధికారులు,సిసిఎస్ సిబ్బంది పాల్గోన్నారు.

## విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి

బాపట్లరూరల్,డిసెంబర్8,ప్రభాతవార్త:విద్యార్థులు విద్యతో పాటు క్రీడల పట్ల అశక్తి పెంపోందించుకోవాలని వ్యవసాయ కళాశాల



విద్యార్థి వ్యవహారాల డీన్ పి.సాంబశివరావు అన్నారు. స్థానికి వ్యవసాయ కళాశాలలో ఆచార్య ఎన్‌జిరంఅ వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్ కళాశాలల క్రీడలు,సాంస్కృతిక పోటీలను గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంబించారు.ఈ కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ జి.రామచంద్రరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న పి.సాంబశివరావు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు ఎంతగానో మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయన్నారు. విద్యతో పాటు క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ అశక్తి చూపించాలన్నారు.ఈ క్రీడా పోటీలలలో బాపట్ల వ్యవసాయ కళాశాలతో పాటు విశ్వవిద్యాలయానికి చెందిన ఎన్టీఆర్ కాలేజ్ అఫ్ ఫుడ్ సైన్సు అండ్ టెక్నాలజీ బాపట్ల,ఎన్టీర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల,గుంటూరు కమూ ్యనిటీ సైన్సు కళాశాల,రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల,మహానంది వ్యవసాయ కళాశాల,మడక శిర వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల,పులివెందుల ఫుడ్ అండ్‌సైన్సు టెక్నాలజీ,తిరుపతి వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల,బద్వేల్ వ్యవసాయ కళాశాల,మార్కాపురం వ్యవసాయ కళాశాల,తాడిపత్రి దివాకర్‌రెడ్డి వ్యవసాయ కళాశాల,అనంతపురం కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల,ఎచ్చెర్ల ఎర్రం నాయుడు వ్యవసాయ కళాశాల మొదలగు 16కళాశాలలకు చెందిన 841 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారన్నారు.ఇన్‌చార్జ్ అసోసియేట్ డీన్ హేమకుమార్,ఎన్టీఆర్ ఇంజనీరింగ్ వ్యవసాయ కళాశాల డీన్ వివి సత్యనారాయణ తదితరులు పాల్గోన్నారు.

## పేదలకు సొంతిల్లు నిర్మాణం ...ఆచరణలో శూన్యం



కర ్లపాలెం,డిసెంబర్8,ప్రభాతవార్త: కే ంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేట్ శక్తులకు రాయితీలు కల్పిస్తూ పేదవాడి నడ్డి విరుస్తున్నాయని సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు జేబి శ్రీధర్ అన్నారు.కర్లపాలెం మండలంలోని కర్లపాలెంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ 32 లక్షల ఇళ్ళస్థలాలు ఇచ్చి పక్క గృహాలు నిర్మించి ఇస్తామంటూ ప్రకటించారన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం రూ.30వేలు,కేంద్ర ప్రభుత్వం రూ.1లక్ష50వేలు ఇవ్వడం అదికూడా విడతల వారిగా ఇవ్వడం వలన ఇళ్ల నిర్మించుకునే వారికి ఏవిదంగా సరిపోవడంలేదన్నారు. బాపట్ల లో జగనన్న కాలనీలో గృహాలు నిర్మించుకోవాలంటే కనీసం ఏడు లక్షల రూపాయలు అవరసం ఉందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ,పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల స ్దలం ఇవ్వాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 21లోపు గృహాలు నిర్మించుకోకపోతే ఇచ్చిన స్దలాలు వెనక్కి తీసుకుంటామని బెదిరిస్తున్నారన్నారు.ప్రభుత్వం ఇచ్చే రూ.1లక్ష80వేలు సరిపోక ప్రైవేటు వ్యక్తుల వద్ద వడ్డీలకు తెచ్చి పేదవారు మరింత పేదవారిగా మారుతున్నారన్నారు. పేదవాడి సొంతింటికల నేరవేరుస్తామని ప్రగల్బాలు మాత్రమే పలుకుతున్నారే తప్పా అచరణలో మాత్రం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు తన్నీరు సింగరకొండ,సిపిఐ కర్లపాలెం మండల నాయకులు ఎస్కే కరిముల్లా,సన్నమూరి శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరువ



తాడేపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త : విద్యార్థులు క్రమశిక్షణతోకూడిన విద్యను అభ ్యసించడం ద్వారానే ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని శ్రీ విశ్వశాంతి విద్యాసంస్థల డైరెక్టర్ వై.వి.కృష్ణారావు పేర్కొన్నారు.మంగళగిరి మండలం ఖాజా గ్రామంలో పాఠశాల భవన ప్రారంభోత్స వ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.విద్యార్థులు చిన్ననాటి నుండి ఆటపాటలతో క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో విద్యను అభ్యసించాల్సి న అవసరాన్ని నొక్కి వక్కాణించారు.చదువుతో పాటు అన్ని రంగాల్లోను ప్రతిభను నైపుణ్యాలను పెంచే విధంగా పాఠశాలలు కృషిచేయాల్సి న అవసరాన్ని కూడా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్ నిహారిక,హెచ్ఎం శైలజ,ఆళ్ళ శ్రీకాంత్,గ్రామపెద్దలు తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ నూతన కార్యవర్గం

కొల్లూరు, డిసెంబరు 8, ప్రభాతవార్తః యుటిఎఫ్ కొల్లూరు మండల శాఖ నూతన అధ్యక్షునిగా కె దుర్గాప్రసాద్, ప్రధానకార్యదర్శిగా బి వినోద్‌బాబులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యుటిఎఫ్ మండల శాఖ ఎన్నికలు గురువారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జరిగాయి. ఈ ఎన్నికలకు జిల్లా అధ్యక్షుడు జె వినయ్‌కుమార్, ప్రధానకార్యదర్శి ఎ శ్రీనివాసరావులు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులపట్ల మొండి వైఖరి అవలంభిస్తున్నదన్నారు. ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే ముందు ముందు మరింత ఉన్నత పోరాటాలకు ఉపాధ్యాయులు సిద్దంగా ఉండాలన్నారు. వారంలో రద్దు చేస్తామన్న సిపిఎస్ పై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఉందన్నారు. మండల శాఖ గౌరవాధ్యక్షునిగా టివి చలం, సహాయ అధ్యక్షునిగా డివికె నాగేశ్వరరావు, సహాయ అధ్యక్షురాలిగా మేరీ ఫ్లోరెన్స్, కోశాధికారిగా నరశింహారావు, మహిళా కార్యదర్శిగా డి ఉమాదేవిలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి కెవి శ్రీనివాసరావు వ్యవహరించారు. సీనియర్ ఉపాధ్యాయులు బి పరిశుద్దరావు, ఎన్‌వి రాంబాబు, డి తిరుమలరావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అవినీతి పాలన: తెదేపా విమర్శ

మాచర్ల, డిసెంబరు 8 ప్రభాతవార్తః రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని టీడీపీ నేతలు అన్నారు. గురువారం పట్టణంలోని 7,8 వార్డుల్లో జరిగిన ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో వారు పాల్గొ న్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అవినీతిని వివరించి ప్రజల అభిప్రాయాలను సేకరించారు.



రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మున్నా రాంబాబు, పుల్లారావు, సాతులూరి కుమార్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది రీసర్వేకు సిద్ధంగా ఉండాలి

పొన్నూరు, డిసెంబర్ 8,ప్రభాతవార్త: అన్ని గ్రామాల రెవెన్యూ సిబ్బంది రీ సర్వే నిర్వహించేందుకు సిద్దంగా ఉండాలని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాధ్ ఆదేశించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గురువారం జరిగిన గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సహాయకులు, గ్రామ



సర్వేయర్లతో జరిగిన సమావేశంలో తహశీల్దార్ పలు సూచనలు, సలహాలు, ఆదేశాలిచ్చారు. రీ సర్వే చేసే సమయానికి అన్ని గ్రామాల్లోని రికార్డులు సక్రమంగా ఉన్నాయా?లేదా? అనే వివరాలను సరిచూడాలన్నారు. చేపట్టాల్సి న ముటేషన్లు, చనిపోయిన వారిని తొలగించి వారి వారసులను చేర్చడం, ఆన్‌లైన్ కానటువంటి సర్వే నెంబర్లను ఆన్‌లైన్ చేయడం వంటివి చేపట్టాలన్నారు. ప్యూరిటీ ఆఫ్ ల్యాండ్ రికార్డ్సు (పిఓయల్ఆర్) సక్రమంగా ఉన్నాయా..?లేదా? అనేది ప్రతి సర్వే నెంబరును పరిశీలించారు. సిబ్బంది అందరూ భూమిపైకి వెళ్ళి భూమిపై ఎవరున్నారు. రికార్డు పరంగా ఎవరున్నారు? సరిచేయాల్సి న అంశాలేమైనా ఉంటే సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వే నిర్వహించే విషయంలో అశ్రద్ధ, అజాగ్రత్త, నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకొనేందుకు కూడా ఉన్నతాధికారులు వెనుకాడరన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్‌ను ప్రతి విఆర్వో పరిశీలించి దాని ప్రకారం ముందుకు సాగాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ నలబొట్ల వాసు, మండల తహశీల్దార్ అడపాల సత్యనారాయణ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుంకర కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అభ్యాసన సామర్థ్యాలను మెరుగు పరచాలి



పొన్నూరు, డిసెంబర్ 8,ప్రభాతవార్త: విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగు పరిచేవిధంగా ఉపాధ్యాయులు శ్రద్ధ కనబరచాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు. మండల పరిధిలోని వెల్లలూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను కలియతిరిగారు. ఉపాధ్యాయుల పాఠ్యప్రణాళికలు, డైరీలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరుపట్టీని పరిశీలించారు. ప్రతి విద్యార్థికి తెలుగు, ఇంగ్లీషు, హిందీ వ్రాయడం, చదవడం నేర్పాలన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాల్సి న బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వై.జ్యోతి, ఉపాధ్యాయులున్నారు.

## చంద్రబాబు గో బ్యాక్ ఫ్లెక్సీతో వివాదం







పొన్నూరు, డిసెంబర్ 8,ప్రభాతవార్త: టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం పొన్నూరు వస్తున్న నేపథ్యంలో చంద్రబాబు గో బ్యాక్ అనే ఫ్లెక్సీలు దర్శనమిచ్చాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమీపంలోని జీబీసి రోడ్డుపై మాల మాదిగలను విభజించి పరిపాలన చేసిన చంద్రబాబు గో బ్యాక్ అనే ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకొన్న టిడిపి కార్యకర్తలు పెక్సీలు తొలగించేందుకు అక్కడకు వెళ్ళారు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తలు రోడ్డుపైకి రావడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి వైకాపా నాయకులు ఏర్పాటు చేసిన చంద్రబాబు గో బ్యాక్ ఫ్లెక్సీ ని తొలగింపచేశారు. దీంతో వైకాపా కార్యకర్తలకు పోలీసులకు కొద్ది సేపు వాగ్వివాదం జరిగింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకోబోమని పోలీసులు ఇరు పార్టీల కార్యకర్తలకు గట్టిగా హెచ్చరికలు జారీ చేశారు. వైకాపా కార్యకర్తలు ఏవిధంగానైనా రోడ్డుపైకి వచ్చి గందరగోళం సృష్టిస్థారనే ఆలోచనతో వైకాపా కార్యాలయం చుట్టూ పోలీసులు గస్తీ ఏర్పాటు చేశారు. వైకాపా కార్యకర్తలను జిబీసి రోడ్డుపైకి రాకుండా పోలీసులు అడ్డుకొన్నారు. టిడిపి కార్యకర్తలకు ఈ విషయం తెలియడంతో ఒక్కొక్కరుగా పెద్ద ఎత్తున జీబీసీ రోడ్డుపైకి తరలి వచ్చారు. చంద్రబాబునాయుడి కార్యక్రమం పూర్తయ్యే వరకు పోలీసులు టెన్షన్‌కు గురయ్యారు.

## మానవతా విలువలు కలిగిన గుర్రం గాంధీ

తెనాలి, డిసెంబర్ 8, ప్రభాత వార్త : స్థానిక కొత్తపేటలోని రాధాకృష్ణ కళ్యాణ మండపంలో పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం సొసైటీ నాయకులు స్వర్గీయ గుర్రం గాంధీ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ మానవతా విలువలు కలిగిన గొప్ప వ్యక్తి గాంధీ అని ప్రశంసించారు. ఆయన పేద విద్యార్థుల కోసం, పేద ప్రజల కోసం చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు మాట్లాడుతూ స్వర్గీయ గుర్రం గాంధీ తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన గొప్ప మానవతావాది అని పేర్కొన్నారు. పద్మశాలీ సంఘీయుల అభ్యున్నతికి ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. అంబేద్కర్ కళాశాల ఏర్పాటులోను ఆయన ప్రధాన పాత్ర పోషించారన్నారు. సొసైటీ అధ్యక్షులు జొన్నాదుల నరసింహారావు, దామర్ల శ్రీకృష్ణ, కోస్తా జిల్లాల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు జి.వి.నాగేశ్వరరావు, కన్నా విద్యా సంస్థల అధినేత వెంకటేశ్వరరావు, అప్పారావు, మన్నవ శాంతి, జొన్నాదలు వెంకటేశ్వరరావు, జొన్నాదుల మహేష్, అక్కల శ్రీరామ్, కటకం ప్రసాద్, ప్రభాకరరావు, పంచమర్తి భాస్కరరావు పలువురు పాల్గొన్నారు.


## పౌరాణిక, రంగస్థల సీనియర్ కళాకారుడు కొండముది నృపసాద్‌కు సత్కారం

తెనాలి, డిసెంబర్ 8, ప్రభాత వార్త : శకపురుషుని శత జయంతి మహోత్స వాల సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



ఆధ్వర్యంలో తెనాలి పెమ్మసాని థియేటర్‌లో సంవత్స రం పాటు జరుగనున్న ఎన్టీఆర్ ఉచిత సినిమా ప్రదర్శనలో భాగంగా సోమవారం నుండి శుక్రవారం నేడు గురువారం బాలనాగమ్మ చిత్రం ప్రదర్శింపబడినది. ప్రేక్ష కులు షుమారు 300 మందిపైగా హాజరయ్యారు. శత జయంతి సత్కారాల పండుగ రోజుకొక కళాకారునికి సత్కారం కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పౌరాణిక, రంగస్థల సీనియర్ కళాకారులు కొండముది ప్రసాద్, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ముప్వల శ్రీనివాసరావు, తాడేపల్లి మహేష్‌కుమార్, తుతికె రమేష్, పాదర్తి వెంకట్, కొత్తూరి రవికిషోర్‌లు సత్కరించారు. కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, ఈదర శ్రీనివాసరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, మందరపు శ్రావణ్, నల్లూరి శ్రీనివాస్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దత్త జయంతికి తరలివచ్చిన భక్తులు



విజయపురిసౌత్, డిసెంబరు 8 ప్రభాతవార్తః మాచర్ల మండలంలోని ఎత్తిపోతలలో దత్త జయంతికి రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు. ప్రత్యేక హోమాలు జరిపారు. దత్త జయంతి ఉత్స వాలు గురువారంతో ముగిశాయి. భక్తులకు అన్నదానం జరిపారు. సుగాలీలు అధికంగా చేరుకున్నారు. స్వామి వారిని పల్లకిలో ఊరేగించారు.

## హుండీ లెక్కింపు

తెనాలి, డిసెంబర్ 8, ప్రభాత వార్త : మండలంలోని నందివెలుగు గ్రామంలో శ్రీ అగస్త్యేశ్వరస్వామి వారి దేవస్థానంలో హుండీ లెక్కింపు గురువారం నిర్వహించారు. గ్రేడ్ 1ఆఫీసర్ చదలవాడ హనుమారెడ్డి పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా దేవస్థానం ఈఓ తమ్మా శివారెడ్డి మాట్లాడుతూ లక్షా ఎనభై నాలుగు వేల అయిదు వందల నలభై ఎనిమిది రూపాయలు హుండీ ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల ఛైర్మన్ తన్నీరు వెంకటేశ్వరరావు, సభ్యులు ఎద్దు నాగేశ్వరరావు, మురికిపూడి రోజారాణి, రుద్రపాటి రామలక్ష్మి, కట్టా రాజ్యలక్ష్మి, అర్చకులు నందివెలుగు కుటుంబరావు, బుజ్జి, ఈశ్వరరావు, కిరణ్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## తెనాలిలో దొరికిన గుంటూరు దొంగ



తెనాలి, డిసెంబర్ 8, ప్రభాత వార్త : తెనాలి దేవీచౌక్‌లో పానీపూరి బండి వద్ద చైను లాగిన కేసులో కూపీ లాగితే గుంటూరు, విజయవాడ, తదితర చోట్ల చేసిన 12నేరాలు బయటపడ్డాయని డిఎస్పీ స్రవంతిరాయ్ అన్నారు. స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎస్పీ స్రవంతిరాయ్ మాట్లాడుతూ దేవీచౌక్‌లోని పానీపూరి బండి వద్ద మహిళ చైను లాక్కెళ్ళిన కేసులో ఒన్‌టౌన్ సిఐ విచారణ చేపట్టగా విజయవాడ, గుంటూరు, తెనాలిలో నగలు, బైకు, మొబైల్ సెల్స్ సంబంధించి 12 చోరీల చేయడం జరిగిందని, వాటి విలువ రూ.5.40వేలు రికవరీ చేశారని డిఎస్పీ తెలిపారు. ముద్దాయి గుంటూరు రామిరెడ్డి పేట 3వ లైనుకు చెందిన సయ్యద్ బషీర్ జులాయిగా తిరుగుతూ నేరాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. నిందితుని న్యాయమూర్తి ఎదుట కోర్టులో హాజరుపరచనున్నామన్నారు. ఈ కేసు చేదించిన సిఐ కొమ్మాలపాటి చంద్రశేఖర్, సహకరించిన ఎస్సై ఉమామహేశ్వరరావు, ఎస్సైలు కె.రత్నంరాజు, పి.సి.వెంకటేష్, ఎస్ఐ శ్రీనివాసమూర్తిలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## నిరుపేదలకు అండగా డాక్టర్ కోడెల అన్న క్యాంటీన్ : యువనేత శివరామ్



సత్తెనపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త : నిరుపేదలకు అండగా అన్న క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ తెలిపారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యువనేత కోడెల శివరామ్ నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ ద్వారా గురువారం పట్టణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం, నారా చంద్రబాబునాయుడు సంకల్పం కోసం నిరుపేదలకు పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో ఉచిత భోజనాలు ఏర్పాటు చేశారు. వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చిన వారికి ఉచిత భోజనాలు ఏర్పాటు చేసిన తమ అభిమాన నేత డాక్టర్ కోడెల శివరామ్ చేస్తున్న సేవలు హర్షనీయమని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ హాస్పటల్‌లో ప్రారంభమైన ఉచిత కళ్లజోళ్ల పంపిణీ



సత్తెనపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త : గత కొంతకాలం నుంచి ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ సాంకేతిక కారణాల వల్ల ఆగిపోయింది. అది గమనించిన హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు కొత్త రామకృష్ణ, సయ్యద్ కాజా ప్రత్యేక శ్రద్ద వహించి రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబుకు అభివృద్ధి కమిటీ సమావేశంలో తెలియజేశారు. స్పందించిన మంత్రి అంబటి రాంబాబు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. హాస్పటల్ సూపరింటెండెంట్ వెంకట్రావు మాట్లాడుతూ ఓ ప్రైవేట్ ఏజన్సీ తో ఈ కార్యక్రమం జరుగుతుందని, హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు కొత్త రామకృష్ణ మాట్లాడుతూ గవర్నమెంట్ హాస్పటల్‌లో కంటి వైద్యానికి సంబంధించి ప్రత్యేకంగా వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. ఇందుకు సహకరించిన మంత్రి అంబటి రాంబాబుకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు నిలయంగా ఆంధ్రప్రదేశ్



సత్తెనపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త : నాడు చంద్రబాబునాయుడు పాలనలో అభివృద్ధికి చిరునామాగా ఉన్న ఆంధ్రప్రదేశ్ నేడు జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మత్తు పదార్థాలకు నిలయంగా మారిందని రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి ఒక్కంటి అజయ్‌కుమార్ ఆరోపించారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నివేదిక ప్రకారం 2021-22 మధ్యకాలంలో మత్తు పదార్థాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువగా పట్టుబడినట్లుగా ఉందన్నారు. దేశంలో 7,49,761 కిలోల గంజాయి పట్టుబడితే ఒక్క ఏపిలోనే 2,00,588 కిలోల గంజాయి పట్టుబడటం పట్ల ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సిగ్గు పడాలన్నారు. వైకాపా నాయకులు అక్రమ సంపాదన కోసం రాష్ట్రంలోని యువతను, ప్రజలను డ్రగ్స్ కు అలవాటు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కళ్ళు తెరిచి మత్తు పదార్థాల మాఫియాను అరికట్టాలని అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు జె.శ్రీనివాసరావు, నూర్‌బాషా జన్‌బాబు, తరుణ్, వై.శ్రీనివాసరావు, రాంబాబు పాల్గొన్నారు.

## 96వ రోజుకు చేరిన అన్న క్యాంటీన్


సత్తెనపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహం వద్ద నిర్వహిస్తున్న ఉచిత అన్న క్యాంటీన్ గురువారం 96వ రోజుకు చేరుకుంది. యువ నాయకులు మన్నెం శివనాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ ద్వారా పేద ప్రజలకు ఉచితంగా నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. గురువారం పాటిబండ్ల సురేష్ కుటుంబసభ్యులు అన్న క్యాంటీన్‌కు అవసరమైన ఆర్థిక సహాయం అందజేసినట్లు మల్లేశ్వరరావు చెప్పారు.

## ఫుట్‌బాల్ పోటీలకు సత్తెనపల్లి జెడ్పీ స్కూల్ విద్యార్థినులు



సత్తెనపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త : గుంటూరు జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్-19 ఫుట్‌బాల్ పోటీలలో సత్తెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారు. పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఎస్.డి.నజ్మా, వై.లహరిలు ఉత్తమ ప్రతిభ కనపరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుజ్జర్లపూడి విజయకమల తెలిపారు. ఎంపికైన వీరిద్దరూ ఈ నెల 10 నుండి 13వతేదీ వరకు కడపలో జరిగే పోటీలలో పాల్గొంటారని వివరించారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినులను పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ షేక్.ఖాజావలి, ఫిజికల్ డైరెక్టర్ కాకుమాను సునీత, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## చిలక సాంబయ్య కుటుంబాన్ని పరామర్శించిన చిలక కుటుంబీకులు




క్రోసూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త : బెంగుళూరు బస్సు ప్రమాదంలో చిల్కా సాంబయ్య కుమారుడు విజయ్ మరణించిన విషయం తెలిసిందే. చిలకా కుటుంబీకులు గురువారం విజయ్ తల్లిదండ్రులను, బంధువులను పరామర్శించారు. వివిధ ప్రాంతాలలో ఉన్న చిలకా వారు విజయ్ మరణవార్త తెలిసిన వెంటనే తమవంతు సాయంగా ఆ కుటుంబానికి రూ.52వేలను ఆర్థిక సాయంగా అందించారు. వట్టిచెరుకూరి ఎంపిపి చిలకా వజ్రం సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న చిలకా కుటుంబీకులను కలపటమే లక్ష్యంగా ఈ చిలకా కుటుంబం పని చేస్తుందన్నారు. అంతేకాకుండా చిలకా వారు ఎక్కడైనా ఆపదలో ఉంటే వారికి మిగిలిన చిలకా కుటుంబీకులు తమకు చేతనైన సాయం చేసి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలకా కుటుంబసభ్యులు థామస్ అబ్రహం, అగస్టస్ బాబు, సుందరరావు, రాజేష్, రాకేష్, రాహుల్, మీరయ్య, సుఏరష్, రమేష్, రాంబాబు, రమణయ్య, ప్రభాకర్, విజయ్‌పాల్, నాగరాజు, చిన్న సుకుమార్, గ్రామ నాయకులు చంటి, రవి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కార దిశగా అధికారులు పని చేయండి

### - సర్వసభ్య సమావేశంలో ఎంపిపి మీరయ్య

పెదకూరపాడు, డిసెంబర్ 8 ప్రభాతవార్త : గ్రామంలో త్రాగునీటి సమస్య,కరెంట్ సమస్య, డ్రైనేజీ సమస్య ఇలా ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని అవసరమైన నిధులను సమకూర్చే దిశగా



ఎమ్మెల్యే నంబూరు శంకరరావుతో మాట్లాడి నిధులు మంజూరు చేపిస్తామని సర్వసభ్య సమావేశంలో ఎంపిపి మీరయ్య అన్నారు. ఈ సందర్భంగా పెదకూరపాడు ఎంపిటిసి-3 కంచర్ల నిర్మల గోవిందరావు మాట్లాడుతూ ఆనందపేటలో జల జీవన్ పథకం ద్వారా చేపట్టిన పనులకు గుంతలు అలాగే ఉన్నాయని త ద్వారా ప్రజలు రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కి తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్తంభాలు మార్చమని ఎమ్మెల్యే ద్వారా కరెంట్ ఏఈ కి తెలిపినప్పటికీ మూడు నెలలు దాటినా ఒక్క స్తంభం మార్చలేదని కరెంట్ ఏఈ పై మండిపడ్డారు. అనంతరం పలుశాఖల అధికారులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహారావు, డిప్యూటీ తహశీల్దార్, సిపిడిఓ, ఈఓఆర్‌డి పిఆర్, హౌసింగ్ ఏఈ, ఎలక్ట్రికల్ ఏఈ, ఆర్‌అండ్‌బి ఏఈ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# యూరప్‌కు వెళ్లిన 'వాల్తేరు వీరయ్య'



మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ క్రేజీ మాస్ మూవీ వాల్తేరు వీరయ్య.. అభిమానులకు, ప్రేక్షకులకు థియేటర్లలో పూనకాలు తెప్పించటానికి రెడీగా ఉంది.. ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి 13న విడుదల కానుంది.. ఈచిత్రం షూటింగ్ చివరి దశలో ఉంది.. తాజాగా ఈచిత్రంలో రెండు పాటల చిత్రీకరణ కోసం మెగాస్టార్ చిరంజీవి , హీరోయిన్ శ్రుతిహాసన్‌తో పాటు చిత్ర యూనిట్ సభ్యులు యూరప్ వెళ్లారు.. అక్కడ మంచి లొకేషన్స్‌లో రెండు పాటనుచిత్రీకరించనున్నారు. ఈచిత్రంలో రవితేజ కీలకపాత్రలో నటిస్తున్నారు. అన్ని కమర్షియల్ హంగులతో మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్, నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. జికె మోహన్ సహనిర్మాత.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# ఘనంగా 'ముఖచిత్రం' ప్రీరిలీజ్ వేడుక



వికాస్ వశిష్ట, ప్రియా వడ్లమాని, చైతన్యరావ్, అయేషాఖాన్ ప్రధానతారాగణంగా నటిస్తున్న చిత్రం ముఖచిత్రం.. ఈసినిమాలో హీరో విశ్వక్‌సేన్ కీలకపాత్రలో నటిస్తున్నారు. సందీప్ రాజ్ కథ,స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఈచిత్రాన్ని నిర్మాత ఎస్‌కెఎన్ సమర్పణలో పాకెట్ మనీ పిక్చర్స్ పతాకంపై ప్రదీప్ యాదవ్, మోహన్ యల్ల నిర్మిస్తున్నారు.. గంగాధర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 9న విడుదల కానుంది.. బుధవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ప్రముఖ దర్శకుడు మారుతి, శైలేష్ కొలను, అర్జే స్వరూప్ నిర్మాత బన్నీవాసు తదితరులు పాల్గొన్నారు. దర్శకుడు మారుతి మాట్లాడుతూ, కలర్‌ఫొటో చిత్రంతో నేషనల్ అవార్డు అందుకున్న సందీప్ మరోసారి జాతీయ అవార్డు సాధిస్తాడని అన్నారు. అంత మంచి కథ అన్నారు. ఇలాంటి కాన్సెప్ట్‌ను చిన్న ఆర్టిస్టులతో గొప్పగా రూపొందించారన్నారు.. ప్రియా వడ్లమాని, రెండుక్యారెక్టర్లలో బాగా నటించిందన్నారు. అయేషా, వికాస్ ఇతర నటీనటులు కూడ బాగా నటించారన్నారు.. కాలభైరవ మంచి సంగీతం అందించారన్నారు. నిర్మాత ఎస్కెఎన్ మాట్లాడుతూ, మనం తమిళ, మలయాళ, సినిమాలను ఓటిటిలో చూసినపుడు ఇలాంటి సినిమా మన తెలుగులో ఎందుకు రావటం లేదు అనుకుంటామని, మన ఇండస్ట్రీలో అలా పేరు తెచ్చుకునే సినిమా అవుతుందన్నారు. ఇందులో మన సొసైటీలో అన్ స్పోకెన్ ఇష్యూ ఒకటి చెప్పామన్నారు. సందీప్ నిర్మాతగా తన పూర్తి బాధ్యత నెరవేర్చాడన్నారు. ఒక మంచి సినిమాను నిర్మించాడని అన్నారు. నిర్మాత సందీప్‌రాజ్, హీరోయిన్ ప్రియా వడ్లమాని, హీరోయిన్ అయేషా, హీరో వికాస్ వశిష్ట తదితరులు మాట్లాడారు.

# మోహన్‌లాల్‌తో ఏడాదికో సినిమా చేయాలని ఉంది: మంచు లక్ష్మి




మోహన్‌లాల్ హీరోగా నటించిన ఫిల్మ్ మాస్టర్.. ఈచిత్రంలో మంచు లక్ష్మి కీలకపాత్రలో నటిస్తున్నారు.. మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు వైసక్ ఈచిత్రాన్ని రూపొందించారు.. ఈసినిమా డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.. ఈసినిమా విశేషాలను ఆమె తాజాగా ముచ్చటించారు.. ఇందులో మంజు దుర్గ అనే పాత్రలో నటించాను.. చాలా మంచి క్యారెక్టర్.. ఈసినిమాలో నటిస్తున్నపుడు నాకు చెప్పిన క్యారెక్టర్ చెప్పినట్టు రూపొందిస్తారా? లేదా? అనే అనుమానం కలిగింది.. ఎందుకంటే స్క్రిప్టు దశలో చెప్పిన క్యారెక్టర్ చివరకు సినిమాలో ఉండదు లక్కీగా నా క్యారెక్టర్ వరకు ఎలాంటి సీన్స్ తీసేయలేదు.. మలయాళంలో నటిస్తున్నపుడు భాషపరంగా ఇబ్బందులు పడ్డా.. ఆ డైలాగులు మనలా ఉండవు.. చాలా లెంగ్తీ డైలాగులు ఇచ్చారు. నేను చాలా ఎనర్జిటిక్‌గా సెట్స్ వెళ్తే డల్‌గా ఉండాలి మీ క్యారెక్టర్ అని చెప్పేవారు.. ఈ పాత్ర మూడ్‌ను, లాంగ్వేజ్‌ను అర్థం చేసుకునేందుకు కొంత టైం పట్టింది. మోహన్‌లాల్‌గారు ఒక లెజండరీ యాక్టర్.. ఆయన నటుడిగానే కాక బహుముఖ ప్రజ్ఞాశాలి.. తెరపై ఎన్నో ప్రయోగాలు చేశారు.. ఇప్పటికీ తన కెరీర్‌లో చాలెంజింగ్ మూవీస్ చేస్తున్నారు. మీతో ఏడాదికి ఒకసినిమాలో అయినా నటించాలని ఉందని నేను ఆయనతో చెప్పాను. కెరీర్‌లో ఇపుడు ఆయన ఉన్న స్టేజ్‌లో నాకెందుకు కిలాంటి వివాదాస్పద సబ్జెక్టు అనుకోవచ్చు.. కానీ ఆయన సవాళ్లు స్వీకరిస్తారు. నా దృష్టిలో ప్రేమకు లింగ, ప్రాంత, కుల,మత బేధాలు ఉండవు.. ఎవరైనా ఇద్దరి మనుషుల మధ్య ప్రేమ ఉండొచ్చు.. పలానా వ్యక్తినే ప్రేమించాలని చెప్పే హక్కు ఎవరికీ లేదు. ట్రోల్స్‌ను, మీమ్స్ ఎంజాయ్ చేస్తుంటా.. వాళ్లకు ఇంకేదైనా కొత్తగా క్రియేట్ చేసేందుకు క్లూ ఇవ్వాలని చూస్తుంటా.. నటిగా కంటే టివి కార్యక్రమాల్లో నన్ను నేనుగా ప్రేక్షకులకు చూపించుకోగలుగుతాను.. ప్రస్తుతం గాంబ్లర్, లేచింది మహిళా లోకం, అగ్ని నక్షత్రం తదితర చిత్రాల్లో నటిస్తున్నాను.

# ఆ అవకాశం దక్కటం చాలా అరుదు: సత్యదేవ్



యూత్‌కు బాగా కనెక్ట్ అయ్యే రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది గుర్తుందా శీతాకాలం.. చినబాబు, ఎంఎస్ రెడ్డి సమర్పణలో శ్రీ వేదాక్షర ఫిలింస్, నాగశేఖర్ మూవీస్ , మణికంఠ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై యంగ్, టాలెంటెడ్ వెర్సటైల్ యాక్టర్ సత్యదేవ్, పాన్‌ఇండియా యాక్ట్రెస్ తమన్నా భాటియా , మేఘా ఆకాష్ , కావ్యశెట్టి , ప్రియదర్శి, సుహాసిని నటిస్తున్నారు. ఈచిత్రాన్ని చింతపల్లి రామారావు, భావన రవి, నాగశేఖర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కాలభైరవ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 9న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరో సత్యదేవ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. నా అభిమాన నటుడు చిరంజీవిగారితో నటించటం అనేది చాలా గ్రేట్‌గా ఫీలవుతున్నాను.. అయితే నేను అనుకున్న దానికంటే మంచి పేరు రావటం చాలా హ్యాపీగా ఉంది.. ఈ ఏడాదిలో ఇపుడు రిలీజ్ అవుతున్న అయిదవ సినిమా గుర్తుందా శీతాకాలం.. రావటం చాలా హ్యాపీగా ఉంది.. గతంలో ఇలా 3షేడ్స్‌లో ఉన్న సినిమా చేయలేదు. తమన్నాగారితో నేను చేస్తానని అనుకోలేదు.. ఇందులో తమన్నా చేస్తుంది అనగానే తనతో చేయటానికి ముందు భయపడ్డా.. తర్వాత తను ఉమామహేశ్వర ఉగ్రరూపస్య సినిమా చూసి చెయ్యటానికి ఒప్పుకున్నారని తెలిసి చాలా హ్యాపీగా ఫీలయ్యా.. ఆమె ఇందులో చాలా బాగా నటించారు.. ఇది మంచి సినిమా ఈ వయసులో చేయకపోతే తర్వాత చేయలేం కాబట్టి కాలేజీ సీన్స్ ఉన్నాయని తెలుసుకుని ఈసినిమా చేశాను.. మూడు షేడ్స్ ఉన్న ఈసినిమాలో రొమాన్స్‌తోపాటు అందులో కొత్తదనం కన్పిస్తుంది.. కన్నడలో నేటివిటీతో తీసిన సినిమా అయినా మన తెలుగు నేటివిటీకి చేంజ్ చేయటం జరిగింది.. ఈ శీతాకాలంలో రిలీజ్ చేసి టైం రైట్‌టైం అని ఇపుడు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం.. కంటెంట్ ఉన్న సినిమాలను చూడటానికి ప్రేక్షకులు థియేటర్లకు తప్పకుండా వస్తారు. చిరంజీవి, నయనతార, చార్మి, తమన్నా వంటి సీనియర్స్‌తో వర్క్‌చేస్తుంటే నాకు తెలియని విషయాలు చాలా నేర్చుకున్నాను.



# బాలకృష్ణ ఎన్‌బికె 108 ప్రారంభం

నటసింహ నందమూరి బాలకృష్ణ , సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి క్రేజీ కాంబినేషన్‌లో ఎన్‌బికె 108 .షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఈచిత్రం గురువారం పూజాకార్యక్రమాలతో ప్రారంభమైంది.. ముహూర్తం సన్నివేశానికి మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ క్లాప్ బోరున ఇవ్వగా, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలిసన్నివేశానికి కె.రాఘవేంద్రరావు దర్శకత్వం వహించారు. మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, కిలారు సతీష్, నిర్మాత శిరీష్ స్క్రిప్టును మేకర్స్‌కు అందించారు. ఈచిత్రం షూటింగ్ కూడ గురువారం నుంచే యాక్షన్ బ్లాక్‌తో ప్రారంభమైంది.. ఈ యాక్షన్ బ్లాక్‌కి వి.వెంకట్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. బాలకృష్ణ గతంలో ఎన్నడూ పోషించని పాత్రలో కన్పించనున్నారు. ఈసినిమాలో బాలకృష్ణ మార్క్ మాస్ అండ్ యాక్షన , అనిల్ రావిపూడి మార్క్ ఎలిమెంట్స్ ఉండబోతున్నారు.. బాలకృష్ణ స్టార్‌డమ్‌ను దృష్టిలోపెట్టుకుని అనిల్ రావిపూడి ఓ వవర్‌ఫుల్ కథను రాశారు. ప్రముఖ హీరోయిన్ శ్రీలీల కీలకపాత్రలో నటిస్తోంది..థమన్ సంగీతం అందిస్తున్నారు..




# 'పంచతంత్రం' గురించి పదిమందికి చెప్పాలి: హరీష్‌శంకర్

డాక్టర్ బ్రహ్మానందం, స్వాతిరెడ్డి సముద్రఖని, రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్ తదితరులు నటిస్తున్నచిత్రం పంచతంత్రం.. టికెట్ ఫ్యాక్టరీ,ఒరిజినల్స్ పతాకాలపై అఖిలేష్ వర్ధన్, సృజన్ యరబోలు నిర్మిస్తున్న ఈచిత్రానికి హర్షపులిపాక దర్శకత్వం వహిస్తున్నారు. ఈనెల 9న ఈచిత్రం విడుదలకానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా



ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ మాట్లాడారు.. పంచతంత్రం చాలా మంచి టైటిల్ అన్నారు.. మూవీ టీజర్, ట్రైలర్ చాలా బాగా నచ్చిందన్నారు. ప్రశాంత్ అద్భుతమైన సంగీతం ఇచ్చాడన్నారు. నటీనటులు చాలా చక్కగా నటించారని తెలుస్తోందన్నారు. టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో జీవితా రాజశేఖర్, నటి స్వాతి, శివాత్మిక రాజశేఖర్,. నిర్మాత అఖిలేష్ వర్ధన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ భువన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్ ఉష, మ్యూజిక్ డైరెక్టర్ ప్రశాంత్ ఆర్. విహారి, నటి విద్య, నటి దివ్యశ్రీపాద, పాటల రచయిత కిట్టు విస్సప్రగడ పాల్గొన్నారు.

# ఆ సెంటిమెంట్‌ను బ్రేక్ చేస్తుంది....

## దర్శకుడు గంగాధర్, రచయిత సందీప్ రాజ్



వికాస్ వశిష్ట, ప్రియ వడ్లమాని, చైతన్యరావ్ , అయేషా ఖాన్ ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం ముఖచిత్రం.. ఈ సినిమాలో హీరో విశ్వక్‌సేన్ కీలకపాత్రలో నటిస్తున్నారు. దర్శకుడు సందీప్‌రాజ్ ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు నిర్మాత ఎస్‌కెఎన్ సమర్పణలో పాకెట్ మనీ పిక్చర్స్ పతాకంపై ప్రదీప్ యాదవ్, మోహన్ యల్ల నిర్మిస్తున్నారు.. ఈసినిమాతో గంగాధర్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రం ఈనెల 9న విడుదల కానుంది. ఈసందర్భంగా సందీప్‌రాజ్, గంగాధర్ చిత్ర విశేషాలను తెలిపారు. రచయిత సందీప్ రాజ్ మాట్లాడుతూ, లాక్‌డౌన్ నేపథ్యంలో కథ సాగుతుందన్నారు. దాని ప్రస్తావన పదే పదే రాకుండా జాగ్రత్త పడ్డామని, టైమ్ రిలవెంట్‌గా ఉండాలని ప్రయత్నించామని అన్నారు. తాను చదివిన కొన్ని న్యూస్ ఆర్టికల్స్ ఆధారంగా నా అభిమాన దర్శకుడు బాలచందర్ సినిమాలోని ఓ సందర్భానిని స్ఫూర్తిగా తీసుకుని ఈ కథ సిద్ధం చేసినట్టు తెలిపారు. ఒక ప్లాస్టిక్ సర్జన్ ప్రమాదంలో గాయపడిన తన ప్రియురాలి ముఖానికి మరొకరి ముఖాన్ని అమర్చుతాడు.. ఆ తర్వాత ఏం జరిగింది అనేది ఆసక్తికరంగా ఉంటుందన్నారు. దర్శకుడు గంగాధర్ మాట్లాడుతూ, చాలా సినిమాలకు సహాయ దర్శకుడిగా పనిచేశానని, కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటూనే మంచి సందేశాన్ని ఇచ్చే చిత్రమన్నారు. 30 రోజుల్లో షూటింగ్ పూర్తిచేశామన్నారు. సినిమాలో చాలా ఆసక్తికరమైన అంశాలుంటాయన్నారు. విశ్వక్ పాత్ర సినిమాకు ఆకర్షణ అవుతుందన్నారు.

# 'ధమాకా' లిరికల్ వీడియో

మాస్ మహారాజా రవితేజ , త్రినాధ రావు నక్కిన మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ ధమాకా.. సినిమా విడుదలకు సిద్ధమైంది.. విడుదలకు ముందే మ్యూజికల్ హిట్ అయ్యింది.. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో విభిన్న ట్యూన్లతో కూడిన ఆల్బమ్‌ను స్కోర్ చేశారు.. కాగా ఐదవ పాట దండ కడియాల్ ను విడుదల చేశారు.. ఇప్పటికే ఈచిత్రంలో చార్ట్ బస్టర్ ఫోక్ నంబర్ గా జింతాక్ పాట నిలిచింది.. ఇది దాదాపు 40 మిలియన్ల వ్యూస్‌ను సాధించింది.. ఊర మాస్ ఫోక్



నెంబర్ ను భీమ్స్ పాడటమే కాకుండా సాహిత్యం అందించారు. ఆయనతో పాటు సాహితీ చాగంటి, మంగ్లీ హుషారుగా ఆలపించారు. ఈపాట చిత్రంలో మరో స్పెషల్ సాంగ్ కానుంది.. టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ,అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతున్న ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. డిసెంబర్ 23న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## బాలయ్యతో అంతర్జాతీయ స్థాయిలో

# 'రామానుజాచార్య'


## కళ్యాణ్‌నఎమ్యూజ్‌మెంట్ పార్క్ దేవుడిచ్చిన వరం: నిర్మాత సి.కళ్యాణ్

నందమూరి బాలకృష్ణగారితో రామానుజాచార్య ప్రాజెక్టును అంతర్జాతీయ స్థాయిలోనిర్మించటానికి సన్నాహాలు చేస్తున్నామని, ప్రస్తుతం పనులు జరుగుతున్నాయని ప్రముఖ నిర్మాత, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు సి.కళ్యాణ్ తెలిపారు. ఓ అంతర్జాతీయ సంస్థ రవి కొట్టారకతో కలిసి చినజీయర్‌స్వామి వారి సహకారంతో ఈ ప్రాజెక్టు చేయాలని ప్లాన్ చేస్తున్నానని అన్నారు.



కళ్యాణ్‌న ఎమ్యూజ్‌మెంట్ పార్క్ ప్రారంభం రోజున ఈప్రాజెక్టు ఓపెనింగ్ అనుకుంటున్నామని తెలిపారు. కళ్యాణ్ ఎమ్యూజ్‌మెంట్ పార్క్ నిర్మించటం దేవుడిచ్చిన వరం అని అన్నారాయ.. కళ్యాణ్ ఎమ్యూజ్‌మెంట్ పార్క్ ప్రాజెక్టు చేయటం తమిళనాడు ప్రభుత్వం, దేవుడిచ్చి వరం అన్నారు. చెన్నై నుంచి ఒక సహాయ దర్శకుడిగా నా కెరీర్ స్టార్టయిందని, అపుడు అక్కడ అంత పెద్దప్రాజెక్టు చేయటం ఒక మైల్‌స్టోన్ మార్క్‌గా నిలుస్తోందన్నారు. అలాగే సదరన్ ఇండస్ట్రీకి ఏటా పెద్దఎత్తున అవార్డులు ఇవ్వటం కూడ చేపడుతున్నామని అన్నారు. సదరన్ ఇండస్ట్రీకి పెద్దపీట వేస్తూ గోవా ఫిల్మ్ ఫెస్టివల్‌కు మించి అవార్డులను ఏర్పాటు చేయాలని సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఇలా చాలా పారదర్శకంగా ఉంటుందన్నారు. ఇందులో వచ్చే ప్రతిరూపాయిలో సినిమా ఇండస్ట్రీ, సినీకళాకారుల కోసమే వాడతామన్నారు. కళ్యాణ్ ఎమ్యూజ్‌మెంట్ పార్క్‌ను చేసే అవకాశం ఇచ్చింది సినీ ఇండస్ట్రీనే అన్నారు. ఇది కచ్చితంగా పెద్ద కల్పవృక్షం అవుతుందని నమ్ముతున్నానని అన్నారు. దీని ఫలాలు ఇండస్ట్రీకి దక్కాలన్నారు. సంక్రాంతి సినిమాల విషయంలో చిరంజీవిగారిసినిమా నిర్మాతలు గానీ, బాలయ్య గారి సినిమా నిర్మాతలు కనీ ఎవరూ ఫిర్యాదు చేయలేదు. ఫిర్యాదు చేయకుండా ఈవిషయంలో కౌన్సిల్ మాట్లాడటం వందశాత తప్పు.. ఈ సంగతి వాళ్లకి కూడ చెప్పాను.. అయితే కీడు చేసే గుణం ఉన్న వాళ్లు సినిమా ఇండస్ట్రీలో ఎంత పెద్దహిట్లు ఇచ్చినాగానీ వారు ఫైనల్‌గా జీరోలుగానే వెళ్లారు. కానీ ఎవరూ హీరోగా వెళ్లలేదు. ఇండస్ట్రీ ఇచ్చిన రూపాయితో మనం నిలబడ్డాం.. ఇండస్ట్రీకి ఉపయోగ పడమని నా మనవి.. ఎపిలో సినిమా పరిశ్రమ గురించి అయితే ఎపి సినిమా పరిశ్రవ ుకు రెండో ఊరు అయ్యింది.. ఏదైనా సమస్య వస్తే అక్కడికి నలుగురు కలిసి వెళ్లటమే పెద్ద పనైపోయింది. ఆ రకంగా ఒక దూరం వచ్చేసింది.. పదేళ్ల తర్వాత ఎపి వాళ్లు ఇక్కడ సినిమా ఇండస్ట్రీలో పెద్దగా ఉండరని భావిస్తాను.. ఉన్నా అది పదిశాతమే.. గతంలో కృష్ణా, నుంచే పది మంది పరిశ్రమలోకి వచ్చి అందులో ఎవరో ఒకరు సక్సెస్ అయ్యేవారు.. ఇపుడు అలాంటి పరిస్థితి కన్పించటం లేదు.. అయితే సిఎం జగన్‌గారికి ఎపిలో చిత్ర పరిశ్రమను అభివృద్ధి చేయాలని ఉంది. కొత్త సినిమాల విషయానికొస్తే.. ఎస్వీకృష్ణారెడ్డి గారి ఆర్గానిక్ మామా హైబ్రీడ్ అల్లుడు సినిమా రెడీఅయ్యింది. ఆయనకు మళ్లీ మంచి బ్రేక్ వస్తుందని అనుకుంటున్నాను.. అందరూ ఫ్యామిలీతో కలిసి ఈసినిమాను థియేటర్లలో చూడాలని అనుకుంటారు. చాలా మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. ఇవికాక ఇంకొన్ని చిన్న సినిమాలుచేస్తున్నాం.

# అదే నాఫిలాసఫీ: నిర్మాత రాహుల్ యాదవ్



స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థను స్థాపించి 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా మీడియాతో మాట్లాడారు. మళ్లీరావా, ఏజెంట్ సాయిశ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి చిత్రాలు తమ బ్యానర్ నుంచి వచ్చాయన్నారు. ప్రేక్షకులకు మంచి సినిమా ఇవ్వాలనేదే తన ఫిలాసఫీ అంటున్నారు.. ఈ 5 ఏళ్లలో తను అనుకున్నదానికంటే కూడ ఎక్కువే సాధించానని తెలుపుతూ, అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అన్నారు. రాహుల్ యాదవ్ నక్కా మాట్లాడూత, మసూద సినిమా విజయం సాధించినందుకు అందరి నమ్మకం నిలబెట్టుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.. హ్యాట్రిక్ అనిగానీ, నెంబర్స్ గురించి గానీ అస్సలు ఆలోచించను అని అన్నారు. మంచి స్టోరీ, జెన్యూన్‌గా, హానెస్ట్‌గా క్రమశిక్షణతో సినిమా తీస్తే.. జనాలకు నచ్చుతుందన్నారు. డబ్బులు కూడ వస్తాయని నమ్మాను అని అన్నారు. మొదటి సినిమా నుంచి ఇదే నమ్ముతున్నానని అన్నారు. మసూద తక్కువ థియేటర్లలో విడుదలైంది.. ఆ తర్వాత వచ్చిన టాక్‌తో రోజురోజుకూ థియేటర్లు పెరిగాయి.. నా తొలిసినిమా నుంచి శుక్రవారం విడుదలైతే, శనివారం నుంచే థియేటర్లుపెరుగుతూ వచ్చాయన్నారు. నేను నేరేషన్‌కు పెద్దగా ఇంపార్టెన్స్ ఇవ్వఉ.. ఫుల్ బౌండెడ్ స్క్రిప్టు మొత్తం చదువుతాను.. కథ ఎంత డెప్త్‌గా రాసుకుంటాడో.. అంత గొప్పగా సినిమా తీయగలడని నమ్ముతాను.. పూర్తి కథ చదువుతున్నపుడు ఆ కథ రాసిన పర్సనాలిటీ గురించి కూడ ఎక్కడో ఒకచోట నాకు తెలుస్తుంది.. బై చాన్స్ నేను సినిమా ఇండస్ట్రీకి వచ్చాను. నేను ఇంజనీరింగ్ చేశాను. తర్వాత సివిల్ సర్వీసెస్‌కు ప్రిపేర్ అయ్యాను. ఆ తర్వాత ఓన్‌గా ఏదో ఒకటి చేయాలనే ఆలోచనతో రియల్ ఎస్టేట్‌లోకి వచాచను.. చిన్న ఫార్మా ఇండస్ట్రీ కూడ రన్ చేయాలని అనుకున్నాను.. అలాంటి టైమ్‌లో కామన్ ఫ్రెండ్స్‌ద్వారా గౌతమ్ నన్ను కలిశాడు.. అతని గురించి చెప్పి, మళ్లీరావా స్క్రిప్టు ఇచ్చాడు.. మొత్తం చదివాను.. నాకు చాలా నచ్చింది.. అలా ఇండస్ట్రీలోకి వచ్చాను..డిసెంబర్ 8తో మా బ్యానర్ స్థాపించి అయిదేళ్లు పూర్తవుతుంది.. ఈ బ్యానర్ స్థాపించినపుడు అనుకున్నదానికంటే..ఎక్కువే సాధించానని అనుకుంటున్నాను..దాదాపు 30 కథలు ఉన్నాయి. వాటి ఏదీ ఇంకా చదవలేదు.. మా సంస్థను ఆదరిస్తున్న అభిమానులకు, ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# ఉక్రెయిన్‌పై సైనిక చర్య ఇప్పట్లో ముగియదు: పుతిన్

**మాస్కో, డిసెంబర్ 8:** రష్యా మానవ హక్కుల మండలి వార్షిక సమావేశంలో దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రసంగించారు. ఉక్రెయిన్‌పై సైనిక చర్య ఇప్పట్లో ముగియదని స్పష్టం చేశారు. ప్రస్తుతం అణ్వస్త్రాలను ఉపయోగించే స్థాయిలో పరిణామాలు ఆందోళనకరంగా మారుతున్నాయని పుతిన్ పేర్కొన్నారు. అయితే అణ్వస్త్రాలు ఎప్పుడు ప్రయోగించాలన్న దానిపై తమకు నియంత్రణ ఉందని ఉన్నారు. తాము ఎట్టి పరిస్థితుల్లోనూ మొదటగా అణ్వాయుధాలను వాడబోమని, ఒకవేళ తమపై ఎవరైనా అణుదాడికి పాల్పడితే కచ్చితంగా అణ్వస్త్రం ప్రయోగిస్తామని చెప్పారు. అణుదాడి పేరిట తాము ఎవరినీ బెదిరించడంలేదని, అణ్వస్త్రాల పట్ల తమకు అవగాహన ఉందని తెలిపారు. తమ వద్ద అత్యాధునిక అణ్వాయుధాలు ఉన్నాయని, అయితే తమ అణ్వాయుధాలేవీ విదేశాల్లో లేవని పుతిన్ స్పష్టం చేశారు. అమెరికా మాత్రం తన అణ్వాయుధాలను టర్కీలో ఉంచిందని ఆరోపించారు. కాగా పుతిన్ వ్యాఖ్యలను అమెరికా ఖండించింది. అణ్వాయుధాలపై రష్యా ఇష్టానుసారం మాట్లాడుతోందని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి నెడ్ ప్రైస్ పేర్కొన్నారు. రష్యా వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంతో కూడుకున్నవని విమర్శించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 235, ముగ్గురు మృతి
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,74,190

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్ 8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 235 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మృతి చెందారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,74,190 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,39,299 మంది కోలుకోగా 4244 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,647కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,066కి చేరగా, 79,87,402 మంది వరకు కోలుకున్నారు. 1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,866కి చేరింది. అందులో 67,53,851 మంది కోలుకున్నారు. 71,514మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,470కి చేరింది. అందులో 40,29,535మంది కోలుకున్నారు. 40,306మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,230కి చేరింది. అందులో 35,56.089 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



## సీఎం రేసులోకి
# పలువురు నేతలు
## ప్రతిభాసింగ్, విక్రమాదిత్యలు రంగప్రవేశం

**సిమ్లా, డిసెంబరు 8:** అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలుసాధించి అధికారం చేపట్టేందుకు చేస్తున్న కృషిలో ఇపుడు సిఎం అభ్యర్థి ఎవరన్నది ఉత్కంఠ బయలుదేరింది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా రాష్ట్రపార్టీ చీఫ్‌ప్రతిభా సింగ్ ఇపుడురేసులో ఉన్నారు. కాంగ్రెస్‌కు సీనియర్ నాయకుడుగాను, సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగానుపనిచేసిన దివంగత నేత వీరభద్రసింగ్ సతీమణిగా ఆమెకు రాష్ట్రంలో ఎంతోపేరు ఉంది. ఆమె కుమారుడు ఎమ్మెల్యే విక్రమాదిత్యసింగ్ కూడా ఇపుడు సిఎం రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. మాజీ సిఎం కుమారుడిగాను, ఒక తల్లికి తనయుడిగా రాష్ట్రంలో అత్యున్నతపదవిని ఆమెకు కల్పించాలని తాను ఆశిస్తున్నట్లు విక్రమాదిత్య ఈసందర్భంగాపేర్కొన్నారు. కేవలం తనయునిగానే కాకుండా పార్టీలో బాధ్యతకలిగిన నాయకుడిగా కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ నిర్ణయాన్ని తాము గౌరవించాల్సిందేనని ప్రజలు కోరుకున్న నాయకుడినే సిఎంగా నియమించేందుకు పార్టీ నిర్ణయిస్తుందని తాను ప్రగాఢవిశ్వాసంతో ఉన్నట్లు తెలిపారు. రామ్‌పూర్ భూషహర్ రాజకుటుంబీకులుగా ముద్రపడిన సింగ్ కుటుంబలో ఇపుడుప్రతిభాదేవిసింగ్‌పేరు సిఎం పదవికి ఎక్కువ వినిపిస్తోంది. కాగా ఈ ఎన్నికల్లో సిమ్లా రూరల్‌స్థానంనుంచి విక్రమాదిత్య ఎన్నికయ్యారు. ప్రభుత్వం ఇకపై వీరభద్రసింగ్ నమూనా అభివృద్ధిని అమలుచేస్తామని, స్వర్గంలో ఉండి ఇపుడు ఆయన ఎంతో సంతోషిస్తారని ఆయనవెల్లడించారు. ప్రస్తుతం మండి నియోజకవర్గంనుంచి ప్రతిభాసింగ్ లోక్‌సభ సభ్యురాలిగా కొనసాగుతున్నారు. వీరభద్రసింగ్‌మరణంతో ఆస్థానం ఖాళీని ప్రతిభాసింగ్ భర్తీచేసారు.
వీరితోపాటే మరో ఇద్దరు ముఖ్యమంత్రిపదవికి పోటీపడుతున్నారు. ప్రస్తుత శాసనసభా విపక్షనేత సుఖ్‌వీందర్‌సుకు, ముఖేస్ అగ్నిహోత్రిలు కూడా సిఎం పదవిరేసులో ఉన్నారు. పార్టీఫిరాయింపులకు లోనుకాకుండా హిమాలయ రాష్ట్రంలో కాంగ్రెస్ పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నది. పార్టీ పరిశీలకులు రాజీవ్‌శుక్లా మాట్లాడుతూ ఎమ్మెల్యేందరినీ చండీఘర్‌కు తరలించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సిమ్లాకు 90 కిలోమీటర్లదూరంలో శిబిరం నిర్వహిస్తారు. కాంగ్రెస్‌పార్టీ 40 సీట్లకుపైగా గెలిచింది. మెజార్టీ మార్కు 35కు ఐదుసీట్లు అదనంగా గెలిచింది. 68 మంది సభ్యులున్న అసెంబ్లీలో మెజార్టీమార్కుకు కేవలం ఆరుసీట్లు మాత్రమే అధికంగా ఉండటంతో ఏక్షణంలో అయినా బిజెపి కొనుగోళ్లను ముమ్మరంచేస్తుందన్న సందేహాలు పార్టీకి లేకపోలేదు. అందుకోసమే జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు శుక్లా తెలిపారు. హైకమాండ్ ఎమ్మెల్యేలతో సంప్రదించిన తర్వాతనే సీఎం అభ్యర్థిని నిర్ణయిస్తుందని తెలిపారు. ఎన్నికైన ఎమ్మెల్యేలను రాజస్థాన్ లేదా ఛత్తీస్‌ఘర్‌కు తరలిస్తారని ముందు భావించారు. ఈ రెండురాష్ట్రాలు కాంగ్రెస్ పాలనలోనే ఉన్నాయి. అయితే పార్టీ మార్జిన్ పెరిగినందున ఇపుడు ఆ అవసరం లేదని భావిస్తున్నారు. ఎమ్మెల్యేలతో ఛండీఘర్‌లో సమావేశం ఏర్పాటు చేసామన్నారు. అన్ని ప్రాంతాలనుంచి అక్కడకు సులువుగా చేరుకోగలుగుతారని అన్నారు. మరో ఇద్దరుపరిశీలకులు ఛత్తీస్‌ఘర్ సిఎం భూపేష్ భాగెల్, హర్యానా నేత భూపీందర్ హుడాలు కూడా ఛండీఘర్‌కు చేరుకుంటారన్నారు. ఇప్పటికే ఎన్నికైన అనేకమంది అభ్యర్థులు సిమ్లాలోని ప్రతిభాసింగ్ నివాసానికి చేరుకుంటున్నారు. కాంగ్రెస్ ఇన్‌ఛార్జి తాజిందర్ సింగ్‌బిట్టు మాట్లాడుతూ మానాయకులందరినీ మేం చండీఘర్‌కు తరలిస్తున్నామని బిజెపి కొనుగోళ్ల వ్యవహారంపై ఇప్పటినుంచే నిఘా ఉంచామని చెప్పారు. ప్రధాని స్వరాష్ట్రం గుజరాత్‌లో చావుతప్పి కన్నులొట్టబోయినట్లు గెలిచిన కాంగ్రెస్‌కు హిమాచల్‌లో గెలవడం అనేది ప్రతిష్ఠాత్మకమే.

## ఉచిత హామీలను గుప్పించిన వారిని గుజరాత్ తిరస్కరించింది
## ఆప్‌పై అమిత్ షా విమర్శలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ఢిల్లీ వెలుపల పంజాబ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ అదే ఊపులో గుజరాత్‌లో కూడా సత్తా చాటాలని యత్నించింది. ఈ క్రమంలో గుజరాత్ ఎన్నికల ప్రచారం సమయంలో ఆప్ అధినేత కేజ్రీవాల్ ఎన్నో ఉచిత పథకాల హామీలను గుప్పించారు. ఆల్ ఫ్రీ అన్నట్లుగా మేనిఫెస్టోను విడుదల చేశారు. బిజెపి మాత్రం ఉచితాల జోలికి వెళ్లలేదు. ఎన్నో ఫ్రీబీస్ ప్రకటించినప్పటికీ ఆప్‌కు గుజరాత్ ప్రజల నుంచి మద్దతు లభించలేదు. 182 స్థానాలకు గాను కేవలం ఐదు స్థానాల్లోనే ఆప్ ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యంలో ఆప్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సెటైర్లు వేశారు. ఉచితాలను ప్రకటించిన వారిని గుజరాత్ తిరస్కరించిందని అన్నారు.



నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపికి గుజరాత్ అపూర్వమైన విజయాన్ని అందించిందని చెప్పారు. ఉచితాలు ఇస్తామనే వారు, బుజ్జగింపు రాజకీయాలు చేసేవారు తమకు వద్దని గుజరాత్ స్పష్టంగా చెప్పిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్న బిజెపి పక్షాన రాష్ట్రం నిలిచిందని చెప్పారు. మహిళలు, యువత, రైతులు అందరూ కూడా బిజెపిను మనస్ఫూర్తిగా కోరుకున్నారనే విషయం ఎన్నికల ఫలితాలతో వెల్లడయిందని అమిత్ షా అన్నారు. గుజరాత్ ఎప్పుడూ కూడా చరిత్ర సృష్టిస్తూనే ఉంటుందని చెప్పారు. మోడీ నాయకత్వంలో గత రెండు దశాబ్దాల కాలంలో అభివృద్ధికి సంబంధించిన అన్ని రికార్డులను గుజరాత్ బద్దలు కొట్టిందని, అందుకు గుజరాత్ ప్రజలు బిజెపిని గెలుపుతో ఆశీర్వదించారని అన్నారు.
నరేంద్ర మోడీ అభివృద్ధి మోడల్‌పై ప్రజలకు ఉన్న నమ్మకానికి ఈ గెలుపు నిదర్శనమని చెప్పారు.



## సముద్రంలో ట్రాఫిక్ జామ్
## ఆగిపోయిన అనేక నౌకలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** భారత్‌తో పాటు ప్రపంచంలోని అనేక దేశాలకు ముడి చమురు రవాణా చేస్తున్న నౌకలు నల్లసముద్రంలో టర్కీ జలాల్లో చిక్కుకున్నాయి. చమురు ట్యాంకర్ల బీమా పత్రాల తనిఖీ ప్రక్రియను టర్కీ మార్చిన తర్వాత ఈ సమస్య తలెత్తింది. ప్రపంచ మార్కెట్‌లకు లక్షలాది బ్యారెళ్ల ముడిచమురును తీసుకెళుతున్న అనేక నౌకలను టర్కీ అడ్డుకోవడంతో గత కొద్దిరోజులుగా సముద్రంలో చిక్కుకుని ముందుకు వెళ్లలేకపోతున్నాయి. జి7 దేశాల రష్యా ముడి చమురు ధర పరిమితిని నిర్ణయించిన తర్వాత టర్కీ బీమాకు సంబంధించి కొత్త నిబంధనను జారీ చేసింది. ఓడలో లోడ్ చేయబడిన చమురు బ్యారెల్‌కు 60 డాలర్లు లేదా అంతకంటే తక్కువ ధరకు కొనుగోలు చేయబడింది. నౌకల నుండి గ్యారెంటీ కవర్‌ను బీమా కంపెనీలు చూపించాలని టర్కీ ఇప్పుడు డిమాండ్ చేస్తోంది. జి7 దేశాలు రష్యా క్రూడ్‌పై బ్యారెల్‌కు 60 డాలర్ల పరిమితిని విధించాయి. రష్యన్ చమురు దీనికంటే ఖరీదైనది కాదు. భారతదేశానికి చమురును రవాణా చేసే ట్యాంకర్‌లో ఒక మిలియన్ బ్యారెళ్ల రష్యన్ ముడి చమురు లోడ్ చేయబడింది. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా ముడిచమురుపై ధరల పరిమితిని విధించాలని అమెరికా నాయకత్వంలోని అనేక దేశాలు డిమాండ్ చేస్తున్నాయి. ముడి చమురును ఖరీదైన ధరలకు అమ్ముతూ రష్యా చాలా లాభాలు గడిస్తున్నదని, ఉక్రెయిన్ యుద్ధానికి వినియోగిస్తోందని ఆరోపిస్తున్నాయి. ఇటీవల జి7 దేశాల సమూహం దాని మిత్ర దేశాలు, రష్యా చమురు ధరలపై బ్యారెల్‌కు 60 డాలర్ల పరిమితిని నిర్ణయించడానికి ఆమోదించాయి. టర్కీ కూడా నాటోలో సభ్యదేశం. అందుకే ఇప్పుడు రష్యా చమురుపై విధించిన ధర పరిమితిని అమలు చేసేందుకు ముడిచమురు గుండా వెళ్లే నౌకలను నిలిపివేసింది. టర్కీ కొత్త పత్రాలను అడిగిన తర్వాత కనీసం 20 కార్గో షిప్‌లు 18 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును మోసుకెళ్లి బోస్ఫరస్, డార్డనెల్లెస్ షిప్పింగ్ స్ట్రెయిట్‌ల గుండా వెళ్లడానికి రోజుల తరబడి వేచి ఉన్నాయి. అంతకుముందు టర్కీ అధికారులు బీమా కంపెనీ వెబ్‌సైట్‌లో ముడిచమురుతో నిండిన నౌకల బీమా పత్రాలను చూసిన తర్వాత మాత్రమే నౌకను బయలుదేరడానికి అనుమతించేవారు. కానీ అమెరికా, ఇంగ్లండ్ ఒత్తిడితో టర్కీ అలా చేయడం మానేసింది. నల్లసముద్రంలో చిక్కుకున్న చాలా సరుకు రవాణా నౌకలు యూరప్‌కు ముడి చమురును తీసుకువెళుతున్నాయి.
అదే సమయంలో కొన్ని ట్యాంకర్లు భారతదేశం, దక్షిణ కొరియా, పనామాకు వెళుతు న్నాయి. 19 ట్యాంకర్లలో కజకిస్తాన్ నుండి సిపిసి క్రూడ్ ఉంది. మరోవైపు భారతదేశానికి చమురును తీసుకువస్తున్న ట్యాంకర్‌లో ఒక మిలియన్ బ్యారెళ్ల రష్యన్ ముడి చమురు లోడ్ చేయబడింది.

## 65.17 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా కేసులు
## 66.52 లక్షల మందికి చేరిన వైరస్ మరణాలు

**జెనీవా, డిసెంబరు 8:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రతిరోజూ చిన్నదేశాల్లో ఈకేసుల పెరుగుదల ఎంతో ఆందోళన కలిగిస్తోంది. గురువారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 65.17 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.52 లక్షలమంది చనిపోయారు. మరో 37,272 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 62.79కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.71 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో బాధపడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.97 కోట్లమందికికరోనాసోకి 19.65 లక్షలమంది చనిపోయారు. మరో 7760 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 23.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 40.08 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.97కోట్ల మందికి కరోనాసోకి వారిలో 15.68 లక్షలమంది చనిపోయారు. మరో 8817మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.49 కోట్లకుపైగా నమోదు కాగా మరో 32.21 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.08 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.01 లక్షలమంది చనిపోయారు. మరో 9513 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.12కోట్లకుపైగా నమోదుకాగా మరో 82.13 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 65.56 కోట్లకుపైగా నమోదుకాగా 13.37 లక్షలమంది చనిపోయారు. మరో 10,195 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,44,579 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా నమోదుకాగా 2,58,147 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,37,454 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.31 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 22,459 మంది చనిపోయారు.

## ఆప్‌కు జాతీయ హోదా ఇచ్చిన గుజరాత్ ప్రజలు
### ఎన్నికల ఫలితాలపై ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** గుజరాత్ ప్రజలు తమ పార్టీకి జాతీయ హోదా కల్పించారని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ పేర్కొన్నారు. దేశంలో కొన్ని పార్టీలకు మాత్రమే దక్కిన జాతీయ హోదా తమ పార్టీకి కూడా లభించిందని, ఒక చిన్న, పిన్నవయసు పార్టీకి జాతీయ హోదా దక్కడం ఎంతో గర్వ కారణంగా ఉందన్నారు. కేవలం పదేళ్లలోనే జాతీయ పార్టీ హోదాను సాధించడం తమ పార్టీకి ఎంతో గర్వకారణం అని పేర్కొన్నారు. గుజరాత్‌లో తమ పార్టీకి 13శాతం ఓట్లు వచ్చాయని, వరుసగా నాలుగోరాష్ట్రంలోకూడా ఆరుశాతానికి మించి ఓట్లు సాధించామని అన్నారు. జాతీయ పార్టీ హోదా సాధించేందుకు ముఖ్యమైన పరిమితిని అధిగమించగలిగామని అన్నారు. తమ పార్టీకి ఢిల్లీ, పంజాబ్‌లలో ప్రభుత్వాలున్నాయని, రాష్ట్రపాటి హోదా అప్పటికే సాధించామని, గోవాలో రెండుసీట్లుసాధించడంతోపాటు 6.77శాతం ఓట్లను సాధించగలిగామన్నారు. అదే గుజరాత్‌లోకూడా 13శాతం ఓట్లు సాధించి ఐదుస్థానాలు గెలుచుకోవడం ద్వారా తమ పార్టీకి జాతీయ హోదా కల్పించగలిగామన్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఒకటిశాతం ఓట్లు సాధించింది. ముక్కోణపుపోటీలో బిజెపి కాంగ్రెస్‌లమధ్యనే పోటీ నడిచింది. అలాగే ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో సాధించిన భారీ మెజార్టీ, విజయం తమ పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణను రుజువుచేస్తున్నదని కేజ్రీవాల్ పేర్కొన్నారు. రెండురాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గుజరాత్‌లో ఐదుస్థానాలు దక్కించుకోగలిగిన ఆమ్ ఆద్మీ హిమాచల్‌ప్రదేశ్‌లో ఒక్కస్థానం కూడా సాధించలేకపోయిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో ప్రజల తీర్పును శిరసావహిస్తామని ప్రజామోదంకోసం మరింతగా కృషిచేస్తామని కేజ్రీవాల్ చెప్పుకొచ్చారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో రవీంద్ర జడేజా భార్య గెలుపు

**సిమ్లా, డిసెంబరు 8:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించిందే జరుగుతోంది. వార్ వన్ సైడ్ అయింది. భారతీయ జనతా పార్టీ తిరుగులేని మెజారిటీని సాధిస్తోంది. థంపింగ్ విక్టరీని అందుకోనుంది. గతంలో ఎప్పుడూ లేనివిధంగా బిజెపి దిమ్మతిరిగే స్థాయిలో అసెంబ్లీ స్థానాలను తన ఖాతాలో వేసుకుంటోంది. కాంగ్రెస్ గానీ, ఆమ్ ఆద్మీ పార్టీ గానీ ఏ మాత్రం ప్రభావాన్ని చూపలేకపోయాయి. పూర్తిగా చేతులెత్తేశాయి. గుజరాతీయులు ఈ రెండు పార్టీలకు ఘోరంగా తిరస్కరించారు. గంపగుత్తగా బిజెపికి ఓటు వేశారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, పటిదార్ ఉద్యమ నాయకుడు హార్దిక్ పటేల్, టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజా ఘన విజయం సాధించారు. తమ ప్రత్యర్థులపై తిరుగులేని మెజారిటీని సాధించారు. భూపేంద్ర పటేల్ ఏకంగా 1,07,960 ఓట్ల తేడాతో తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ అమీ యజ్ఞిక్‌ను ఓడించారు. అహ్మదాబాద్ రీజియన్ పరిధిలోని ఘట్లోడియాలో ఆయన పోటీ చేసిన విషయం విదితమే. ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఇసుదాన్ గఢ్వీ కూడా పరాజయాన్ని చవి చూడాల్సి వచ్చింది. ఖంబాలియా నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన బిజెపి అభ్యర్థి ములుభాయ్ బేరా చేతిలో పరాజయాన్ని చవిచూశారు. కాగా అందరి దృష్టినీ ఆకర్షించిన మరో నియోజకవర్గం జామ్ నగర్ నార్త్. ఇక్కడ బిజెపి అభ్యర్థిగా రివాబా జడేజా పోటీ చేశారు. విజయబావుటాను ఎగరవేశారు. రవీంద్ర జడేజా భార్య ఆమె. రివాబాను గెలిపించుకోవడానికి రవీంద్ర జడేజా విస్తృతంగా ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనేక రోడ్‌షోలు, బహిరంగ సభలను నిర్వహజంచారు. ఆ శ్రమ వృధా కాలేదు. రివాబా జడేజాకు ఘన విజయాన్ని అందించాయి. రవీంద్ర జడేజా రాజకీయాల్లో కూడా తనకు తిరుగులేదని నిరూపించుకున్నట్లయింది. బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లకుండా భార్యను గెలిపించుకోవడానికి రవీంద్ర జడేజా ఎన్నికల్లో ప్రచారం చేస్తోన్నారనే విమర్శలు ఎదురైనప్పటికీ, వాటిని ఏ మాత్రం పట్టించుకోలేదు.



అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఎగ్జిట్ పోల్స్ వేసిన అంచనాలన్నీ వాస్తవ రూపాన్ని దాల్చాయి. ఈ ఎన్నికల్లో బిజెపి కనీసం 120 నుంచి 140 స్థానాల్లో విజయం సాధిస్తుందని అంచనా వేశాయి. దీనికి మించిన ఫలితాలు వెలువడుతున్నాయి. 182 అసెంబ్లీ స్థానాలు ఉన్న గుజరాత్‌లో బిజెపి 150కిపైగా నియోజకవర్గాలను దక్కించుకుంటోంది. బిజెపి ప్రభంజనం ముందు అటు కాంగ్రెస్ గానీ, ఇటు ఆమ్ ఆద్మీ పార్టీ గానీ నామ మాత్రంగా మిగిలాయి. దాదాపుగా తుడిచిపెట్టుకుపోయాయి.



## మైన్‌పురి ఉప ఎన్నికలో రికార్డు మెజార్టీతో డింపుల్ యాదవ్ గెలుపు

**లక్నో, డిసెంబరు 8:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికల్లో మాజీ సిఎం అఃలేశ్ యాదవ్ సతీమణి డింపుల్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందారు. మైన్‌పురి లోక్‌సభ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల సమాజ్ వాదీ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన డింపుల్ ఘన విజయం సాధించారు. డింపుల్ తన సమీప బిజెపి అభ్యర్థి రఘురాజ్ షాక్యాపై 2 లక్షలకుపైగా ఓట్ల తేడాతో గెలుపొందారు. సమాజ్ వాది పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్ మరణంతో ఈ నియోజకవర్గానికి ఉప ఎన్నిల అనివార్యమైంది. దీంతో ఆయన కోడలు, ఎస్పీ అధినేత, మాజీ సిఎం అఃలేష్ యాదవ్ సతీమణి డింపుల్ యాదవ్ బరిలో దిగారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు గురువారం వెలువడ్డాయి. 2019 ఎన్నికల్లో ములాయం సింగ్ యాదవ్ 94 వేలకుపైగా ఓట్ల ఆధిక్యంతో బిజెపి అభ్యర్థి ప్రేమ్ సింగ్‌పై విజయం సాధించారు. ఇప్పుడు డింపుల్ యాదవ్ రెండు లక్షలకుపైగా మెజార్టీనితో గెలుపొందడం విశేషం. సమాజ్‌వాదీ పార్టీ కంచుకోటగా ఉన్న మైన్‌పురికి డిసెంబర్ 5న ఉప ఎన్నిక జరిగింది. 56శాతానికిపైగా ఓటింగ్ నమోదైంది. ఎస్పీకి 64.2 శాతం ఓట్లు కాగా, బిజెపికి 34.1శాతం ఓట్లు వచ్చాయి. దీంతో ఎస్పీ శ్రేణులు సంబురాలు చేసుకుంటున్నారు. మరోవైపు రాంపుర్ సదర్ నుంచి ఎస్పీ అభ్యర్థి అసిమ్ రాజా, బిజెపి అభ్యర్థి ఆకాశ్ సక్సేనాపై ఆధిక్యంలో ఉన్నారు. ఈ నియోజకవర్గంలో 33శాతం కంటే తక్కువగా ఓటింగ్ నమోదు కావడం విశేషం.

## ఎనిమిదో గ్రామాన్ని దత్తత తీసుకున్న ప్రధానిమోడీ
## వారణాసిపరిధిలోని కుర్హువా గ్రామానికి ఇక మహర్దశ

**వారణాసి, డిసెంబరు 8:** ప్రధాని నరేంద్రమోడీ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి నియోజకవర్గంలో మరో గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. నియోజకవర్గంలో గత వరదల్లో తీవ్రంగా నష్టపోయిన కుర్హువా గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ప్రధాని కార్యాలయం ప్రకటించింది. లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ జయంతిసందర్భంగా ప్రారంభించిన సంసద్ ఆదర్శగ్రామ్‌యోజన కింద ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలోను ఈ దత్తత గ్రామాల స్వీకరణను ప్రారంబించారు. మోడీ తన నియోజకవర్గంలో ఇప్పటికే ఏడు గ్రామాలను దత్తత తీసుకున్నారు. వాటిలో శరవేగంగా అభివృద్ధి నమోదయిన సంగతి తెలిసిందే. ఇపుడు తాజాగా వారణాసి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని కుర్హువా గ్రామాన్ని దత్తత తీసుకున్నారని జిల్లా ముఖ్య అభివృద్ధి అధికారి హిమాంశు నాగ్‌పాల్ వెల్లడించారు. కుర్హువా గ్రామ చీఫ్ రమేష్ సింగ్ ప్రధాని నిర్ణయాన్ని స్వాగతించారు. ఇకపై తమ గ్రామంలో వెల్లువలా అభివృద్ధి జరుగుతుందని, మౌలికవసరుల కల్పనపెరుగుతుందని సంతోషం వ్యక్తంచేసారు. జిల్లాకేంద్రానికి 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుర్హువా గ్రామం ఇపుడు కొత్త తరహా అభివృద్ధివైపు అడుగులువేస్తోంది. జిల్లా యంత్రాంగం మొత్తం ఇపుడు కుర్హువా గ్రామంలో మకాం వేసి అభివృద్ధిప్రణాళికల మ్యాప్‌ను రూపొందిస్తున్నాయి. 2023:24 సంవత్సరంలో ఇక్కడ చేపట్టే అభివృద్ధి పనులను ప్రధాని స్వయంగా పరిశీలనచేస్తారు. సురక్షిత మంచినీరు, తారురోడ్లు, విద్యుత్ నిరంతర సరఫరా, పాఠశాల, వైద్య సౌకర్యాలు, స్వచ్ఛత, బ్యాంకులు, ఎటిఎంలు ఏర్పాటు జరుగుతాయి. గ్రామంలో అధ్వాన్న పరిస్థితులు ఉన్నాయని స్థానికులంటారు.

## పెండింగ్ కేసుల ట్రాకింగ్ కోసం మొబైల్ యాప్

**న్యూఢిల్లీ, డిసెంబరు8:** భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటోంది. ఈ క్రమంలో మొబైల్ యాప్ 2.0ని ప్రారంభించినట్లు సిజెఐ జస్టిస్ చంద్రచూడ్ ప్రకటించారు. న్యాయాధికారులు, ప్రభుత్వ విభాగాలు తమ కేసులను ట్రాక్ చేయడానికి ఇది వీలు కల్పిస్తుందని ఆయన చెప్పారు.



ఈ కొత్త వెర్షన్ యాప్‌తో ప్రభుత్వ శాఖలు తమ పెండింగ్ కేసులను చూడవచ్చని ఆయన తెలిపారు. గూగుల్ ప్లే స్టోర్‌లో యాప్ 2.0 అందుబాటులోకి వస్తుందని చంద్రచూడ్ ప్రకటించారు. అదనపు ఫీచర్లతో యాప్‌ను తయారు చేసినట్లు ఆయన వెల్లడించారు. దీన్ని ఉపయోగించి న్యాయాధికారులు, వివిధ కేంద్రమంత్రిత్వ శాఖలకు చెందిన నోడల్ ఆఫీసర్లు తమ కేసులను ట్రాక్ చేసుకునేందుకు వీలు ఉంటుందన్నారు. నోడల్ అధికారులు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన కేసులు, స్టేటస్ ఆర్డర్‌లు, తీర్పులు, దాఖలు చేసిన ఏవైనా ఇతర పత్రాలను యాప్‌లోకి వెళ్లి పరిశీలించవచ్చని తెలిపారు.

## ప్రజల తీర్పును గౌరవిస్తాం
## రాజీనామాచేసిన సిఎం జైరామ్‌ఠాకూర్

**సిమ్లా, డిసెంబరు 8:** హిమాలయరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధించడంతో ఓటమిని అంగీకరించిన బిజెపి ముఖ్యమంత్రి జైరామ్‌ఠాకూర్ గురువారం తన రాజీనామాను రాష్ట్ర గవర్నర్‌కు అందచేసారు. ప్రజలతీర్పును గౌరవిస్తామని, నారాజీనామాను గవర్నర్‌కు అందచేస్తున్నట్లు సిఎం ఠాకూర్ మీడియాకు వివరించారు. అసెంబ్లీఎన్నికల్లో సేరజ్ ఈస్ట్‌స్థానంనుంచి పోటీచేసి జైరామ్‌ఠాకూర్ గెలిచిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ రాష్ట్రంలో మెజార్టీ మార్కును సాధించలేకపోయింది. 25 స్థానాలను గెలుచుకున్న బిజెపి మరోపదిస్థానాలు తక్కువ పడ్డాయి. అదేసమయంలోకాంగ్రెస్ పార్టీ పుంజుకుని 40స్థానాలు కైవసంచేసుకుంది. ఇతరులు మూడుస్థానాల్లో గెలుపొందారు. దీనితో బిజెపి ఓటమిని గౌరవప్రదంగా అంగీకరించింది. ప్రభుత్వానికి పూర్తిసహకారం అందిస్తామని జైరామ్ ఠాకూర్‌ప్రకటించారు.



# పున్నమివెన్నెల్లో గరుడునిపై జగన్నాటక సూత్రధారి



**తిరుమల,డిసెంబర్ 8 ప్రభాతవార్తప్రతినిధి:** జగన్నాటక సూత్రధారి శ్రీమలయప్పస్వామి తన కిష్టమైన గరుడునిపై విహరిస్తూ గురువారం రాత్రి భక్తజనానికి దర్శనమిచ్చాడు. ఆకాశం మేఘావృతమై చల్లటిగాలుల కారుమబ్బుల మధ్య గరుడసవ ఆరంభమైంది. భక్తుల గోవింద నామ్మరణల మధ్య ఆలయమాఢవీధుల్లో గరుడునిపై ఏడుకొండలవాడు భక్తులను కటాక్షించాడు. వాహనసేవలో జీయర్ స్వాములు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ,డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

## దక్షిణ మధ్య రైల్వేకు ఏడు జాతీయ ఇంధన పొదుపు పరిరక్షణ అవార్డులు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ జాతీయస్థాయిలో ఇంధన పొదుపు పరిరక్షణ చర్యలను ప్రోత్సహించేందుకై ఏటా జాతీయ ఇంధన పొదుపు పరిరక్షణ అవార్డును అందజేసి ప్రోత్సహిస్తోంది. ప్రస్తుం దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఆజాదీకా అమృత్ మహోత్సవం వేడుకల జరుపుకుంటున్న వేళ ఈ నెల 8 నుంచి 14 వరకు వారంరోజులపాటు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ జాతీయ స్తాయిలో ఇంధన పొందుపు పరిరక్షణకై కృషి చేసిన మంత్రిత్వ శాఖకు, పారిశ్రామిక యూనిట్లకు, పరిశ్రమలకు, సంస్థలకు సహజ శక్తిని పరిరక్షణలో చేస్తున్న కృషిని గుర్తించి ఈనెల 14 న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈఅవార్డులను ప్రధానం చేస్తారు. ఇందులో భాగంగా దక్షిణ మధ్య రైల్వేజోన్ పరిధిలో రైల్వే స్టేషన్ కేటగిరిల విభాగంలో, కాచిగూడ, గుంతకల్లు రైల్వే స్టేషన్ల వరుసగాప్రథమ, ద్వితీయబహుమతులకు ఎంపికాగా, విజయవాడ డివిజన్ పరిధిలో విజయవాడ,రాజమండ్రి, తెనాలి రైల్వే స్టేషన్లు, ప్రతిభా దృవీకరణ పత్రాలకు ఎంపిక కాగా, ప్రభుత్వ భవనాల విభాగంలో గుంతకల్లు డివిజన్ రైల్వే ఆసుపత్రి ప్రథమబహుమతికి ఎంపిక అయ్యింది. విజయవాడలో ఈటిటిసి శిక్షణ కేంద్రం ద్వితీయ బహుమతికి ఎంపికైంది. గత పదకొండు సంవత్సరాల నుంచి దక్షిణ మధ్య రైల్వే ఈ అవార్డులకు ఎంపికవుతూనే ఉండటం పట్ల జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ హర్షం వెలిబుచ్చారు.

## వాస్కో రైల్వే స్టేషన్‌లో డబ్లింగ్ రైలు మార్గం పనులు

### - రైలు రవాణా వ్యవస్థకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని వాస్కో రైల్వే స్టేషన్ యార్డులో జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం అభివృద్ధి పనుల కారణంగా గుంతకల్లు వైపు నుంచి వాస్కో వెళ్లే రైలు సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. హుబ్లీ డివిజన్ పరిధిలోని క్యాజల్ రాక్-వాస్కోడిగామా సెక్షన్‌లో, ప్రస్తుతం వాస్కో రైల్వే స్టేషన్‌లో ప్రీ ఎన్ఐ/ఎన్ఐ సాంకేతిక పనుల కారణంగా ఈ నెల 16న, వాస్కోడిగామా నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 00631, ఈనెల 21న, విజయవాడ నుంచి వాస్కోడిగామా వెళ్లే నెంబర్ 00632 పార్సల్ కార్గో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు. అలాగే ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాల సమాచారం. ఈ నెల 12, 13, 15, 17, 19, 20 తేదీల్లో షాలిమార్ నుంచి వాస్కోడిగామా వెళ్లే నెంబర్ 18047 పెద్ద అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలును, ఈ నెల 15, 16, 18, 20, 22, 23 తేదీల్లో వాస్కోడిగామా నుంచి షాలీమార్‌కు బయల్దేరే నెంబర్ 18048 పెద్ద అమరావతి ఎక్స్‌ప్రెస్ రైళ్లను లోండా-వాస్కోడిగామాల మద పాక్షికంగా రద్దు చేశారు. దీంతో ఈ రైళ్లు షాలీమార్-లోండాల మధ్య మధ్య మాత్రమే రాకపోకలు సాగిస్తాఇ. ఈ నెల 15, 22 తేదీల్లో గురువారాల్లో తిరుపతి/హైదరాబాద్‌ల నుంచి వాస్కోడిగామా వెళ్లే నెంబర్ 17419/1741 వీక్లీ ప్రత్యేక లింక్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 16, 23 తేదీల్లో ప్రతి శుక్రవారాల్లో వాస్కోడిగామా నుంచి తిరుపతి/హైదరాబాద్ వెళ్లే నెంబర్ 17420/17022 వాస్కో వీక్లీ లింక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను హుబ్లీ-వాస్కోల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. దీంతో ఈ రైళ్లు ఆయా నిర్ణీత రోజుల్లో హుబ్లీ వరకు మాత్రమే రాకపోకలు సాగిస్తాయి. ఈ నెల 19న సోవారం జసిధ్ నుంచి వాస్కోడిగామాకు బయల్దేరే నెంబర్ 17322 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌లు సర్వీసును మడ్గావ్ వరకు మాత్రమే నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈరైలు సర్వీసును మడ్గావ్-వాస్కోడిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

## రాష్ట్రం మీదుగా తిరిగే అహ్మదాబాద్-తిరుచిరాపల్లిల ఎక్స్‌ప్రెస్ రైళ్లు జనవరి వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 8 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీదుగా ప్రస్తుతం అహ్మదాబాద్-తిరుచిరాపల్లిల మధ తిరుగుతున్న ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను వచ్చే జనవరి ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అహ్మదాబాద్-నుంచి తిరుచిరాపల్లికు ప్రతి గురువారం బయల్దేరే నెంబర్ 09419 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జనవరి 26 వరకు తిరుగు ప్రయాణంలో తిరుచిరాపల్లి నుంచి అహ్మదాబాద్‌కు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 09420 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును జనవరి 29 వరకు ప్రయాణికుల డిమాండ్ మేరకు, ప్రత్యేక చార్జీలతో నడుపుతున్నామని తెలిపారు.

# ఆక్వా రైతులను ఆదుకోండి

## రాజ్యసభలో ప్రభుత్వానికి విజయసాయిరెడ్డి విజ్ఞప్తి

**విశాఖపట్నం, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**వ్యవసాయ రంగం మాదిరిగానే ఆక్వా ఉత్పాదనలకు కనీస మద్దతు ధర, ఇన్‌పుట్ సబ్సిడీ కల్పించి ఆక్వా రైతులను ఆదుకోవాలని వైఎస్సార్‌సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆక్వా ఉత్పాదన నిల్వలు వృధా కాకుండా స్టోరేజీ సౌకర్యాలను మరింతగా మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని రాజ్యసభలో గురువారం ప్రత్యేక ప్రస్తావన ద్వారా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా దేశంలో ఆక్వా రైతాంగం ఎదుర్కొంటున్న సంకుచిత పరిస్థితులను ఆయన వివరించారు. ప్రపంచ ఆక్వా కల్చర్ రంగంలో ఏటా 7 బిలియన్ డాలర్ల ఎగుమతులతో భారత్ రెండో స్థానంలో ఉంది. దేశంలో దాదాపు మూడు కోట్ల మంది పేదలకు జీవనాధారం కల్పిస్తున్న రంగంగా ఆక్వా కల్చర్ పరిశ్రమ ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే దురదృష్టవశాత్తు ఈ రంగం ఇటీవల కాలంలో తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకుంది. విపరీతంగా పెరిగిన ఇన్‌పుట్ సరకుల ధరలు, ఎగుమతుల్లో భారీగా క్షీణించిన ధరలు, ఆక్వా ఉత్పాదనలను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకునే యూరప్, అమెరికాలో దిగుమతి సుంకాల పెంపు, ఉక్రెయిన్‌లో యుద్ధం కారణంగా అస్తవ్యస్తంగా మారిన సరఫరా వ్యవస్థవంటి కారణాలతో భారత ఆక్వా రంగం దాదాపు 25 వేల కోట్ల రూపాయల నష్టాలలో కూరుకుపోయిందని విజయసాయిరెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో అమ్ముడుపోకుండా మిగిలిన ఆక్వా ఉత్పాదనల నిల్వలు గణనీయంగా పెరిగిపోయాయి. నిల్వ చేసేందుకు తగినన్ని కోల్డ్ స్టోరేజీ సౌకర్యాలు లేవు. దీంతో చేతికొచ్చిన ఆక్వా పంట స్టోరేజీ సౌకర్యం లేక కుళ్లిపోయి రైతులకు భారీ నష్టాలను కలిగించింది. దురదృష్టవశాత్తు దేశ ఆక్వా రంగంలో అత్యధిక ఉత్పాదన, ఎగుమతులలో అగ్రగామి అయిన ఆంధ్రప్రదేశ్‌పై దీని ప్రభావం తీవ్రంగా ఉందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఆక్వా కల్చర్ రంగం ఇలాంటి సంక్షోభాల బారిన పడకుండా పటిష్టం చేయడంపైనే భారత నీలి విప్లవం భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.

ఎగుమతుల ద్వారా బిలియన్ల డాలర్ల విదేశీ మారకద్రవాన్ని ఆర్జిస్తూ లక్షలాది కుటుంబాలకు జీవనోపాధిని కల్పిస్తున్న ఆక్వా రంగం భవిష్యత్తు ఇప్పుడు ప్రమాదంలో పడింది. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే ఆక్వా రైతాంగాన్ని ఆదుకుని వారికి ఊరట కల్పించే చర్యలు చేపట్టాలి. అలాగే ఆక్వా ఉత్పాదనలను అధికంగా దిగుమతి చేసుకునే దేశాలతో సంప్రదింపులు జరిపి దిగుమతి సుంకాలను తగ్గించేలా, ఆక్వా దిగుమతులపై ఆంక్షలను సరళతరం చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని విజయసాయిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## జగనన్న పాలవెల్లువలో తిరుపతి జిల్లా భేష్

### - అమూల్ ఎ.పి. సిఇఒ అహ్మద్‌బాబు

**తిరుపతిరూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** జగనన్న పాల వెల్లువలో తిరుపతి జిల్లా బేష్‌గా ఉందని ఏ.పి.డైరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఎం.డి., అమూల్ ప్రాజెక్టు సి.ఇ.ఓ అహ్మద్‌బాబు పేర్కొన్నారు. జగనన్న పాల వెల్లువ తిరుపతి జిల్లాలో 79 గ్రామాలలో గత మాసం 21న ప్రారంభించామని, పాల సేకరణ 401 మహిళా రైతుల భాగాస్వామ్యంతో 2435 లీటర్లతో ప్రారంభమైందని, నేడు 3500 లీటర్లు దాటిందన్నారు. మహిళా పాడి రైతులకు లీటరు పాలకు అదనంగా రూ.10 రుపాయాలు అందడం వల్ల అమూల్ వైపు మొగ్గుచూపుతున్నారన్నారు. గురువారం అమూల్ సి.ఇ.ఓ అమరావతి నుండి వీడియో కాన్ఫరేన్స్ నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జె.సి. డి.కె.బాలాజీ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరేన్స్‌లో అహ్మద్‌బాబు మాట్లాడుతూ ఆన్‌లైన్ లీగల్ కేసెల్ మేనేజ్మెంట్ సిస్టం నందు ప్రతిరోజు కలెక్టర్‌లు, జె.సి.లు అధికారుల లాగిన్ అయి, ప్రభుత్వ కేసులకు సంబంధించి పరిశీలించాలన్నారు. కేసుల పరిష్కారానికి ప్రభుత్వ ప్లీడర్‌కు ఆన్‌లైన్‌లో కేసు వివరాలను అందించాల్సి ఉంటుందన్నారు. ఎట్టి పరిస్థితిలతో కంట్మెంట్ కేసులుగా నమోదు కాకుండా చూడాలన్నారు. ప్రతిరోజు ఎపిఓఎల్‌సిఎంఎస్ కనీసం 10 నిమిషాల పాటు కేసుల వివరాలను చూసి పరిష్కారం దిశగా అడుగులు వేయాలన్నారు. జగనన్న పాల వెల్లువకు సంబంధించి ఇప్పటికే సేకరిస్తున్న జిల్లాలో విస్తరణ దిశగా ఈనెల 21న ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

ఎ.ఎం.సి,యు.లు, బి.ఎం.సి.యులు నిర్మాణాలలో ఉన్నందున రైతు భరోసా కేంద్రాలలో తాత్కాలిక సేకరణ చూడాలన్నారు. తిరుపతి జిల్లాలో జగనన్న పాల వెల్లువకు సంబంధించి ప్రవేట్ డైరీల కన్నా అధికంగా వస్తుందున మహిళా పాడి రైతులు మొగ్గ చూపుతున్నారని, ప్రత్యేక దృష్టిపెట్టి పాల సేకరణకు ప్రాధాన్యతను ఇస్తున్నందున తిరుపతి కలెక్టర్, జె.సి.లను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆఫరేటివ్ అధికారిణి ఉమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## క్వారీ బ్లాస్టింగ్‌లో ఇద్దరు మృతి..

### - బాధితుల కుటుంబాలను ఆదుకోవాలని ఆందోళన

### - అక్రమార్కుల ఆగడాలకు అడ్డులేకుండా పోయింది

**రౌతులపూడి ,డిసెంబరు 8 ,ప్రభాతవార్త :** క్వారీ బ్లాస్టింగ్ జరిగి ఇద్దరు మృతి చెందిన ఘటన రౌతులపూడి గ్రామంలో చోటుచేసుకుంది. ఘటనకు సంబందింది వివరాలు ఇలా ఉన్నాయి. క్వారీ బ్లాస్టింక్ కు చనిపోయి రాళ్ళ క్రింద ఉంటారని అక్రమార్కులను నిలదీశారు. బుధవారం అర్ధరాత్రి నుండి గురువారం సాయంత్రం వరకు మృతదేహాలు వెలికితీతను రెండు జెసిబీల సహాయంతో తాశిల్దారు, పోలీసుల సమక్షంలో చేపట్టారు. చివరకు వారిద్దరి మృతదేహాలు ముక్కలు ముక్కలుగా బయటకు వచ్చాయి. దీంతో కా ్వరీ ప్రాంతంలో కుటుంబీకుల రోధనలు మిన్నంటాయి. అక్రమ క్వారీ నిర్వహాకులపై చర్యలు చేపట్టాలని కుటుంబీకులు ,బందువులు ఆందోళన చేశారు. మైన్స్ అధికారులు నిర్లక్ష్యం వల్ల వీరీ ప్రాణాలు పోయాయని వారు ఆరోపించారు. తనిఖీల పేరుతో మామూలు దండుకొని వెళ్ళిపోవడం తప్ప అక్రమ క్వారీలపై చర్యలు శూన్యమని ఆందోళనకారులు అన్నారు. ఎక్కడ అక్రమ క్వారీల బోర్డులు గానీ ,అధికార క్వారీల బోర్డులు ఉండవు. ఎవరి ఇష్టారాజ్యం వారిదే అన్నట్టు మూడు పువ్వులు ఆరు కాయలు వలే నల్లరాతి వ్యాపారం సాగించేస్తున్నారు. ప్రభుత్వ ఆధాయానికి గండి కొడుతున్న అధికారులు ఎవరూ పట్టించుకోరన్నారు. క్వారీలలో ఎన్ని ప్రమాధాలు జరిగినా నిమ్మకు నీరెత్తినట్టు అక్రమార్కులు ఉండడంపా దీని వెనక అధికారులు కొమ్ముకాస్తున్నారని పలువురు బహిరంగంగా వెల్లడించారు. సంఘటన స్థలాన్ని తుని రూరల్ సి.ఐ. సన్యాసిరావు, కోటనందూరు ,తుని రూరల్ ఎస్సైలు స్వామి నాయుడు, బాలాజీ ,తాహాశీల్దారు శివకుమార్ పరిశీలించారు. ఈ సంఘటన చాలా విచారకరమన్నారు. దీనిపై కేసు నమోదు చేసి విచారిస్తామన్నారు. చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. భాధ్యులు ఎవరైనా చర్యలు తప్పవన్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# ఐక్యమత్యంతోనే కోర్కెల సాధన

## బాపట్ల ఎంపి నందిగం సురేష్

**అంబాజీపేట, డిశంబర్ 08,ప్రభాతవార్త:** మాదిగల రాజకీయ ఉజ్వల భవిష్యత్ కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని,ఐక్యమంత్యంతోనే కోర్కెలను సాధించుకోవచ్చని బాపట్ల ఎంపీ, వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అద్యక్షులు నందిగం సురేష్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో గురువారం జరిగిన మాదిగల రాజకీయ అస్తిత్వ పోరాట మహాసభకు ఎంపీ



అంబాజీపేటలో జరిగిన మాదిగల రాజకీయ అస్తిత్వ పోరాట మహాసభలో మాట్లాడుతున్న నందిగం సురేష్

నందిగామ సురేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మాదిగలకు అధిక శాతం రాజకీయ ఫలాలు అందించిన వైఎస్సార్‌సీపీ,రాబోయే 2024 సాదారణ ఎన్నికల్లో మాదిగలకు మరిన్ని ఎక్కువ అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచన చేస్తున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డిని 2019లో ఎపీ ముఖ్యమంత్రిగా చేసి, ఆయనకు దగ్గరగా ఉండాలనుకునే నన్ను పార్లమెంటు సభ్యుడుని చేసి దేశ ప్రధాని చెంతన కూర్చునేలా చేసారన్నారు. సాదారణ వ్యక్తినైన నన్ను రాజకీయంగా ఉన్నత స్థాయిలో నిలిపిన వైసీపీ మాదిగల రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధిలలో అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. మాదిగలకు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఒక పార్లమెంటు సభ్యుడు, జిల్లా పరిషత్ చైర్మన్‌లు, నామినేటెడ్ పదవులతో పాటు రాజకీయ చైతన్యం కలిగిన గుంటూరు జిల్లాకు మాదిగ వర్గానికి చెందిన డొక్కా మాణిక్యప్రసాద్‌ను పార్టీ అద్యక్షుడిగా చేయడం మాదిగలకు ఇచ్చిన గౌరవంగా బావిస్తున్నామన్నారు. రాష్ట్ర లిడ్‌క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్ మాట్లాడుతూ జాతి ప్రయోజనాల కోసం రాజకీయ పదవులనైనా వదులుకుంటామని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి మాదిగలు అన్ని రంగాల్లో సమానత్వంను కోల్పోతునా న్నరన్నారు.

రాష్ట్రంలో మాలల కంటే నాలుగు లక్షల జనాబా తక్కువగా ఉన్న మాదిగలకు సమాన అవకాశాలు కలగడంలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో మాలలతో సమానంగా వాటా వచ్చేలా కృషి చేస్తారని ఆశాబావం వ్యక్తం చేసారు. మాదిగ సంఘాల జేఏసీ కన్వీనర్ ఆకుమర్తి చిన్నా మాట్లాడుతూ అమలాపురం పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ స్థానాలలో మూడు అసెంబ్లీ స్థానాలు, ఒక పార్లమెంట్ స్థానం రిజర్వ్‌డ్‌కు కేటాయించారని, దీనిలో రెండు అసెంబ్లీ టిక్కెట్లు, లేదా ఒక పారలమెంట ,ఇక అసెంబ్లీ టిక్కెట్లను మాదిగలకు కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేసారు. అనంతరం ఎంపీ నందిగం సురేష్, కాకుమాను రాజశేఖర్, ఆకుమర్తి చిన్నలను జేఏసీ సభ్యులు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ మహాసభకు పి.గన్నవరం నియోజకవర్గ జనసేనపార్టీ సంఘీబావం తెలిపింది. ఈ కార్యక్రమంలో పలువురు మాదిగ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలు దొంగతనాలకు పాల్పడే అంతర్ రాష్ట్ర ముఠా అరెస్టు

## - రూ.25 లక్షల విలువైన 15 వాహనాలు స్వాధీనం: డిఎస్పీ శ్రీనివాసమూర్తి

**చిత్తూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** చిత్తూరు రూరల్ వెస్ట్ సర్కిల్ పరిధిలో పోలీసులు గురువారం ఉదయం ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడే అంతర్‌రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగల ముఠాను అరెస్టు చేసి వారి నుండి 25 లక్షల రూపాయల విలువైన 15 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొన్నారు. చిత్తూరు నగర డిఎస్పీ శ్రీనివాసమూర్తి గురువారం విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గుడిపాల ఎస్ఐ కె.రాజశేఖర్, యాదమరి ఎస్ఐ వి.సుమన్‌లు ఐడి పార్టీ సిబ్బందితో కలిసి చిత్తూరు-వేలూరు రహదారిలోని గొల్లమడుగు క్రాస్ వద్ద గురువారం తెల్లవారుజాము వాహనాల తనిఖీ చేపట్టడం జరిగిందన్నారు. ఉదయం 6 గంటల సమయంలో చిత్తూరు వైపు నుండి మూడు ద్విచక్ర వాహనాల్లో ఆరు మంది వ్యక్తులు వస్తుండగా తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి ద్విచక్ర వాహనాలను నిలపకుండా వేగంగా వెళ్ళడానికి ప్రయత్నించారన్నారు. ఈ క్రమంలో గుడిపాల ఎస్ఐ రాజశేఖర్ సిబ్బందితో కలిసి వారిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తే మూడు ద్విచక్ర వాహనాల్లో రెండు ద్విచక్ర వాహనాల్లో వెళ్తున్న నలురుగుని పట్టుకోగా, మిగిఇన ఒక ద్విచక్ర వాహనంలోని ఇద్దరు వ్యక్తులు తప్పించుకొని పారిపోయారన్నారు. పట్టుబడిన నలుగురిని పోలీసులు విచారిస్తే పట్టుబడిన వ్యక్తులు ద్విచక్ర వాహనాలు దొంగలించే ముఠా అని నిర్ధారణ అయ్యిందన్నారు. ఈ మేరకు వారి నుండి మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని నలుగురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. వీరు పోలీసులకు ఇచ్చిన వాగ్మూలం మేరకు వివిధ ప్రాంతాల్లో ఈ ముఠా ఎ.తిరుణ్ణామలై(20), ఆనైకట్టు పోస్ట్ పెరిఊనై గ్రామంకు చెందిన ఆర్.విఘ్నేష్(21), వేపంకుప్పం పోస్ట్ అనైకట్టు తాలుకా ఒడకుత్తూరు గ్రామంకు చెందిన ఎస్.సంతోష్(18)లను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్పీ శ్రీనివాస మూర్తి పేర్కొన్నారు. ఈ కేసులో పరారీలో వున్న



ద్విచక్ర వాహనాల అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకొని వారి నుండి స్వాధీనం చేసుకొన్న వాహనాలను రికవరీ చేసిన డిఎస్పీ శ్రీనివాసమూర్తి, సిబ్బంది

దొంగలించిన 15 ద్విచక్ర వాహనాలు పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. పట్టుబడిన అంతర్ రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగతనంలో తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా తుంగామలై పోస్టు టేకు మరత్తూరు గ్రామంకు చెందిన వి.లక్ష్మణ్(20), నిందితులను అరెస్టు చేయాల్సి వుందన్నారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొని అంతర్ రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగల ముఠాను అరెస్టుచేసిన గుడి పాల ఎస్ఐ, ఎస్ఐ వి. సుమన్, స్టేషన్‌ల సిబ్బంది, ఐడి పార్టీ సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.

# పెళ్ళి ట్రాక్టర్ బోల్తా ఘటనతో

## - నాలుగు మండలాల్లో విషాదఛాయలు

**తవణంపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** పూతలపట్టు మండలం లక్ష్మయ్యవూరు సమీపంలో బుధవారం రాత్రి పెళ్ళి ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో ఆరుగురు దుర్మరణం పాలవడం నాలుగు మండలాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. పూతలపట్టు మండలం జెట్టిపల్లెలో గురువారం తెల్లవారుజామున జరగాల్సిన పెళ్ళికి ట్రాక్టర్‌లో వెళుతుండగా లక్ష్మయ్యవూరు సమీపంలో బుధవారం రాత్రి ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడడంతో ఆరుగురు అక్కడిక్కడే దుర్మరణం పాలవగా మరో 20 మంది తీవ్ర గాయాలకు గురయ్యారు. ప్రమాదంలో ఐరాల మండలం మోటకంపల్లె గ్రామానికి చెందిన ఎ.సురేం ద్రరెడ్డి(52), బలిజపల్లె ఎస్సీ వాడకు చెందిన వసంతమ్మ(50), తవణంపల్లె మండలం తెల్లగుండ్లపల్లెకు చెందిన తేజ(25), ఆమె కుమార్తెలు వినీష్(4), దీక్షిక్ (2), మురకంబట్టుకు చెందిన కె.రెడ్డెమ్మ(31)లు మృతి చెందగా మరో 20 మంది గాయపడ్డారు. క్షతగాత్రులు చిత్తూరు, వేలూరు సీఎంసీ ఆస్పత్రుల్లో చికిత్సలు పొందుతుండగా సంఘటనలో మృతి చెందిన వారి మృతదేహాలకు జిల్లా అధికార యంత్రాంగం గురువారం ఉదయాని కల్లా పోస్టుమార్టం చేయించి బంధువులకు అప్పగించారు. దీనితో మృతదేహాలను వారి వారి స్వగ్రామాలకు బంధువులు తీసుకెళ్ళారు. దీనితో ఆయా గ్రామాల్లో తీవ్ర విషాదచాయలు అలుముకున్నాయి. ఆయా గ్రామాలలో బంధుమిత్రుల రోదనలు మిన్నంటాయి. తెల్లగుండ్లపల్లె గ్రామానికి చెందిన తేజ(25), ఆమె కుమార్తెలు వినీష్(4), దీక్షిక్ (2)లు ముగ్గురు ఈప్రమాదంలో మృతి చెందడంతో వారి మృతదేహాలను ఉదయం తీసుకువచ్చారు. అనుకోని ప్రమాదంలో మృతి చెందిన తల్లి, ఇద్దరు చిన్నారులను చూసేందుకు పరిసర గ్రామాలకు చెందిన బంధుమిత్రులు భారీగా తరలివచ్చి కన్నీటి పర్యంతమయ్యారు. వారికి అశ్రునయనాల నడుమ అంత్యక్రియలు నిర్వహించారు.





ప్రమాదంలో మృతిచెందిన తల్లి, కూతుళ్ళు

దీనితో ఆయా గ్రామాల్లో తీవ్ర విషాదం నెలకొంది. జీవనోపాధి రిత్యా హైదరాబాద్‌లో వుంటూ పెళ్లి కోసమని ఇక్కడకు వచ్చి తల్లి, కూతుళ్ళు దుర్మరణం పాలవడంతో ఆకుటుంబంలో తీరని విషాదం మిగిల్చింది.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన డిప్యూటి సిఎం

**తవణంపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** పూతలపట్టు మండలం లక్ష్మయ్యవూరు సమీపంలో బుధవారం రాత్రి పెళ్ళి ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో తవణంపల్లె మండలం తెల్లగుండ్లపల్లెకు చెందిన తేజ(25), ఆమె కుమార్తెలు వినీష్(4), దీక్షిక్ (2) కుటుంబాన్ని డిప్యూటీ సీఎం నారాయణస్వామి పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబుతో కలసి గురువారం మధ్యాహ్నం పం ామరి ్శంచారు.



ప్రమాదంలో మృతి చెందిన తల్లి కూతుళ్ళ మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం స్వగ్రామం తెల్లగుండ్లపల్లెకు తరలించారు. దీనితో మంత్రి నారాయణస్వామి, ఎమ్మెల్యే ఎంఎస్.బాబులు తెల్లగుండ్లపల్లె చేకుని మృతులకు నివాళుర్పించారు. అలాగే మృతులకు ఒకొక్కరికి ఐదు లక్షలు చొప్పున ప్రభుత్వం అందించనున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించగా ఎమ్మెల్యే తన సొంత నిధులను ఒక్కొక్కరికి 25 వేల రూపాయల వంతున అందజేశారు. వీరి వెంట ఐరాల మండల వైకాపా కన్వీనర్ బుజ్జిరెడ్డి, నాయకులు సరకల్లు హరిరెడ్డి, తహశీల్దార్ సుశీల తదితరులు పాల్గొన్నారు. సుప్రీంకోర్టు న్యాయవాది 15 వేలు ఆర్థికసాయం ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో మృతి చెందిన తెల్లగుండ్లపల్లెకు చెందిన తేజ(25), ఆమె కుమార్తెలు వినీష్(4), దీక్షిక్ (2) కుటుంబానికి సుప్రీంకోర్టు న్యాయవాది దొడ్ల కిషోర్ 15 వేల రూపాయల ఆర్థికసాయంను అందించారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, స్థానిక నాయకులు మోహన్‌నాయుడు, ఏకాంబరనాయుడులు మృతదేహాలకు నివాళులర్పించారు.

## పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్‌గా సర్దార్ రవీందర్‌సింగ్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొ రేషన్ చైర్మన్‌గా కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్‌సింగ్ నియిమితులయ్యారు. ఆయన ఈ పదవిలో రెండు సంవత్సరాలు పదవిలో ఉండనున్నారు. ఈ మేరకు గురు వారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్‌కు ఆఫీస్, సిబ్బంది, వాహనం, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఫుడ్ అండ్ సివిల్ సప్లయిస్ శాఖకు సూచించింది. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు సర్దార్ రవీందర్ సింగ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుపు దేశవ్యాప్తంగా కార్యకర్తలకు మనోధైర్యం

### పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** బిజెపి గుజరాత్‌లో భారీ మెజారిటీతో గెలిచినా, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారం కోల్పోవడం బిజెపి, మోడి, అమిత్ షాలకు చెంపపెట్టు అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుపు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలకు మనోధైర్యం కలిగించిందన్నారు. కాంగ్రెస్‌కు పట్టం కట్టిన హిమాచల్ ప్రదేశ్ ప్రజలకు దన్యవాదాలు తెలిపారు. హిమాచల్ ప్రదేశ్ ప్రజల తీర్పుతో కాంగ్రెస్ ముఖ్త్ భారత్ అసాధ్యమని తేలిందన్నారు. అనువజ్ఞుడైన కాంగ్రెస్ నూతన అధ్యక్షులు మల్లికార్జునఖర్గే నేతృత్వంలోని సోనియాగాంధీ సలహాలతో, రాహుల్, ప్రియాంకగాంధీల సహకారంతో కాంగ్రెస్ పార్టీ రాబోయే రాష్ట్ర శాసనసభలు, లోకసభల ఎన్నికలలోపు ప్రజామోదాన్ని పొందుతుందన్నారు.

## బిసి బడ్జెట్‌ను 20వేల కోట్లకు పెంచండి

### ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** బిసిల బడ్జెట్‌ను 20వేలకోట్లకు పెంచాలని ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణారావును కలిసి చర్చలు జరిపినట్లు జాతీయ బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈమేరకు గురువారం ప్రిన్సిపల్ సెక్రటరీని మర్యాద పూర్వకంగా కలిసి బిసి డిమాండ్లపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బడ్జెట్‌లో బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం రూ.4వేలకోట్లు కేటాయించాలని, అలాగే కాలేజీ కోర్సులు చదివే బిసి విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీంను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ఈఏడాది ప్రతిఅసెంబ్లీ నియోజకవర్గంలో అదనంగా రెండు బిసిగురుకుల పాఠశాలలు, పెరిగిన ధరల ప్రకారం మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌ను పెంచాలని కోరామన్నారు. అలాగే విదేశీ విద్య స్టైఫండ్‌కింద అర్హులందరికీ స్టైఫండ్ ఇవ్వడానికి బడ్జెట్‌ను 60 కోట్ల నుంచి 300కోట్లకు పెంచాలని, బిసి స్టడీ సర్కిల్‌కు 200 కోట్లు కేటాయించి అర్హులందరికీ డిఎస్సీ, పోలీస్ ఎస్‌ఐ, గ్రూప్ 1,2,3,4 సివిల్స్, బ్యాంకింగ్ రైల్వే ఇతర పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నేటితో గడువు పూర్తి

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గం ఓటరు నమోదు చేసుకోవడానికి ఈనెల 9వ తేదితో గడువు పూర్తవుతుందని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ తెలిపారు. శాసనమండలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ముసాయిదా ఓటరు జాబితాను నవంబరు 23న ప్రకటించిన నేపథ్యంలో జాబితాలో పేర్లు తప్పుల సవరణకు, అర్హత ఉండి ఇప్పటి వరకు నమోదు చేసుకోనివారు నమోదుకు డిసెంబరు 9 నాటికి తుదిగడువు ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఓటరు నమోదు కోసం ఫారం.19, అభ్యంతరాలు, పేరు తొలగించేందుకు ఫారం.7 తప్పొప్పుల సవరణ కోసం ఫారం.8 ద్వారా అంజేయాలన్నారు. పూర్తి వివరాలకు అసిస్టెంట్ ఎలక్రోల్ అధికారిగానీ డిజిగ్నేట్ అధికారిని సంప్రదించవచ్చునన్నారు. ఆన్‌లైన్ ద్వారా ceo.telangana.nic.in నమోదు చేసుకోవచ్చునన్నారు. ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు సంబంధిత అధికారితో కౌంటర్ సిగ్నేచర్ చేసిన ధృవీకరణ పత్రాలను జత చేయాల్సి ఉంటుందని, హైదరాబాద్, జిహెచ్‌ఎంసి కమిషనర్ తెలిపారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 9

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 9 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,166 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5324మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,81,59,367 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,994మంది కోలుకోగా (99.50శాతం) గురువారం 16 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 61కు చేరింది. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో6 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## ఇంటర్ పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** తెలంగాణ ఇంటర్ పబ్లిక్ ఎగ్జామ్స్‌కు సంబంధించి ఆలస్య రుసుంతో పరీక్ష ఫీజును చెల్లించేందుకు మరోసారి గడువు పొడిగించారు. రూ.100 ఆలస్య రుసుంతో ఈనెల 12వ తేదీ వరకు ఫీజు చెల్లించొచ్చని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో పాటు గతంలో ఫెయిలైన విద్యార్థులు, ఒకేషనల్ కోర్సుల విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించొచ్చని బోర్డు తెలిపింది. వచ్చే ఏడాది మార్చిలో ఇంటర్ వార్షిక పరీక్షలను నిర్వహించనున్నారు. ఇంటర్ రెగ్యులర్ విద్యార్థులు రూ.500 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సైన్స్ గ్రూపుల విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షల నిమిత్తం అదనంగా రూ.210 చెల్లించాల్సి ఉంటుంది. ఒకేషనల్ విద్యార్థులు రూ.710 చెల్లించాల్సి ఉంటుంది.

# ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికే సంక్షేమ పథకాలు

## సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి

విజయవాడ, డిసెంబరు8, ప్రభాతవార్త ప్రతినిధి: సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత అత్యంత కీలక అవసరమని గుర్తించి అన్ని స్థాయిల అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ప్రజల కోసం ప్రభుత్వ పలు మౌలిక సదుపాయాల కల్పనా ప్రాజెక్టులపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. సంక్షేమ పథకాల ప్రయోజనాలు లబ్దిదారులందరికి కచ్చితంగా అందాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి ఉద్దేశించిన విద్య, వైద్యం, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి. వాటర్ గ్రీడ్, రాష్ట్రీయ రహదారులు, అంతర్గత దారులు, సాగునీటి ప్రాజెక్టులు పట్టణాభివృద్ధి గృహనిర్మాణం, పోర్టులు, పిషింగ్ హర బ్బర్లు, వైఎస్సార్ స్టీల్ ప్లాంట్ తదితర కార్యక్రమాలు, పలు మౌలిక సదుపాయాల కల్పనాంశాలకు సంబంధించి దృష్టి పెట్టి అధికారులు కార్యచరణ అమలు చేయాలన్నారు. ఆయా అంశాలపై సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. గ్రామ స్వరాజ్యానికి అర్ధం చెప్పే విధంగా తమ ప్రభుత్వ పాలనను అందిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రగతిలో విప్లవాత్మక మార్పు తీసుకుని రావాలన్నది తమ ఉద్దేశం అనా న్నరు. అవినీతిలేని, పారదర్శకత ఉన్న ఓ గొప్ప వ్యవస్థను సృష్టించామన్నారు. అర్హులైన అందరికి సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు, సేవలు అందిస్తున్నామన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీలకు, వర్క్ ఫ్రం హోమ్‌కు మధ్య సినర్జీ ఏర్పడుతుందన్నారు. దీని వలన మెరుగైన ఉపాధి అవకాశాలు, మంచి వేతనాలు లభిస్తాయన్నారు. నైపుణ్యాభివృద్ధి కళాశాలల్లో తరగతి గదుల నిర్మాణం వినూత్నంగా ఉండాలన్నారు. మానవ వనరులను అన్నిరంగాల్లో వినియోగించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత ్వం విప్లవాత్మకంగా అనేక సంస్కరణలను అందుబాటులోకి తీసుకుని వస్తోందని పునరుద్ఘాటించారు. పారిశ్రామిక వ్యవస్థతో పాటుగా ఇతర ప్రయోజిత రంగాల్లో నైపుణ్యతను అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఐటిఐలను ఏర్పాటు చేస్తామన్నారు. వీటిలో గతానికి భిన్నంగా ఇప్పటి సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా శిక్షణను ఇసా ్తమన్నారు. పార్లమెంటు నియోజకవర్గానికి ఒక్కటిగా అంటే ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున స్కిల్ డెవలప్‌మెంట్ కళాశాలను ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖపట్టణంలో హైఎండ్ స్కిల్ యూనివర్ ్సిటీ, తిరుపతిలో స్కిల్ యూనివర్శిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటి ఏర్పాటు పనులు వేగవంతంగా జరగాలన్నారువీటితో పాటుగా నూతనంగా నిర్మిస్తోన్న మెడికల్ కాలేజీల నిర్మాణంలోను వినూత్న పద్దతులు పాటించాలన్నారు. కీలకంగా గ్రామాల్లో ఇంటర్నెట్ సదుపాయాలు పెరగడం వలన ఆక్వా ఉత్పత్తులకు ఎగుమతులకు విశాఖపట్టణంలో ఇంటిగ్రెటెడ్ టెక్నాలజీ పార్క్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఇందులో హైఎండ్ స్కిల్స్ యూనివర్శిటీ ఇన్‌క్యూబేషన్ సెంటర్, ల్యాబ్స్, సీవోఈఎస్, ఐటీ, ఈసీ డిపార్ట్‌మెంట్ ఆఫీసు, స్టేట్ డేటా సెంటర్, ఐటీ టవర్సు ఇవన్ని కుడా ఇంటిగ్రెటెడ్ టెక్నాలజీ పార్కులోనే ఉంటాయన్నారు. విశాఖలో ఏర్పాటు చేసే ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్శిటీలో రోబోటిక్, ఆర్టిఫియల్ ఇంటిలిజెన్స్. క్లౌడ్ కంప్యూటింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీస్, డేటా అనలిటిక్స్ సైన్సెస్. విద్య, ఆరోగ ్యం, వ్యవసాయం, నీటి వనరులు తదితర రంగాల్లో ఐటీ అప్లికేషన్లపై బోధన, పరిశోధన ఈ విశ్వవిద్యాలయం లక్ష్యమన్నారు. దేశంలోని ప్రఖ్యాత ఐఐటీ సహా వివిధ సాంకేతిక సంస్థలోని నిపుణులు దీనిపై త్వరలోనే నివేదిక సమర్పించనున్నాయని అధికారులు ఈ సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు. ఐటీ కాన్సెప్ట్ సిటీల్లో

- అమరావతి ప్రాంతానికి వెళ్లే కరకట్ట విస్తరణ పనులు వేగవంతం కావాలి
- ప్రతి జిల్లాకు ఒకటి చొప్పన స్కిల్ డెవలప్‌మెంట్ కళాశాల ఏర్పాటు

మౌలిక సదుపాయాలు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలని సీఎం జగన్మోహనరెడ్డి అన్నారు. నిర్మాణంలో ఆర్కిటెక్చర్ యూనిక్‌గా ఉండాలన్నారు, ప్రతి కాన్సెప్ట్ సిటీకి సంబంధించి ప్రత్యేకమైన మాస్టర్ ప్లాన్ ఉండాలన్నారు. పాలసీలో ప్రతి అంశం పారదర్శకంగా ఉండాలన్నారు. ఐటీ పాలసీ ప్రగతికి దోహదపడాలన్నారు, రాష్ట్రాభివృద్ధికి సహాయపడాలన్నారు. అన్ని అంశాలపై ఆలోచనలు చేసి మంచి పాలసీని మనం తీసుకుని రావాలన్నారు. రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. అందుకే రాష్ట్రంలో నూతనంగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేవారికి అన్ని విధాలుగా సహకారమందిస్తున్నామన్నారు, పల్నాడు, వెలిగొండ ప్రాజెక్టు ఆయకట్టు, రాయలసీమ, నెల్లూరు జిల్లాల అవసరాలు తీర్చే విధంగా ప్రణాళికను సిద్దం చేయాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. ఈ క్రమంలోనే మనం ఈ ఏడాది కీలకంగా పూర్తి చేయాలనుకుంటున్న ఆరు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సీఎం జగన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆరు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు ఆయనకు వివరించారు. అవుకు టన్నెలు–2ను అనుకున్న సమయానికి పూర్తి చేస్తా ్తమని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. వెలుగొండ టన్నెల్–1లో పురోగతిలో ఉందన్నారు. నిర్దిష్ట సమయం నాటికి టన్నెల్–1 ద్వారా నీటిని విడుదల చేస్తామని చెప్పారు. వంశధార స్టైజ్–2లో రెండదశ పనులను నెల్లూరులోని సంగం ప్రాజెక్టు ద్వారా అక్టోబరు నాటికి సాగునీటిని విడుదల చేయాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. వాటర్ గ్రిడ్ పనులపైనా సీఎం జగన్మోహనరెడ్డి సమీక్షను నిర్వహిస్తూ ఉద్దానర, పులివెందుల, డోన్‌ల్లో కొనసాగుతున్న వాటర్ గ్రిడ్ పనులన్ని నిర్దిష ్ట వ్యవదిలో లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి కావాలన్నారు. రాష్ట్రంలోని రహదారి వ్యవస్థను నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలన్నారు. 2022 మే చివరి నాటికి రాష్ట్రంలోని రోడ్ల నిర్మాణం పరిస్థితి పూర్తవుతుందన్నారు. ఇప్పటికే పలు చోట్ల పనులు ప్రారంభమయ్యాని సమావేశంలో అధికారులు వెల్లడించారు. వీటిపై మరింత ధ్యాస పెట్టాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. అమరావతి ప్రాంతానికి వెళ్ళే కరకట్ట రోడ్డు విస్తరణపై దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. పనులు వేగంగా ముందుకు సాగేలా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. దీని వల్ల అమరావతి వెళ్ళడానికి పకడ్డంది రహదారి సౌకర్యం ఏర్పాటవుతుందన్నారు. రాష్ట్రంలో జగనన్న కాలనీల్లో శాశ్వత మౌలిక సదుపాయాల ఏర్పాట్లపైనా సీఎం జగన్మోహనరెడ్డి సమీక్షను నిర్వహించారు. దాదాపు రూ.30వేల కోట్లకు పైగా మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.

## సన్నరకం వరి రైతన్న పంట పండింది!

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలో వానాకాలంలో సాగు చేసిన సన్న రకం వరి ధాన్యం పంట పండింది. ఈ సన్న రకాలకు మద్దతు ధర మించి రేట్లు పలుకుతున్నాయి. వ్యాపారులు సన్న రకం ధాన్యాన్ని పోటీ పడి మరీ కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో కంటే ప్రైవేటు వ్యాపారులు ఎక్కువ ధర ఇవ్వడంతో వీరి వద్దే సన్న రకం ధాన్యం ఎక్కువగా అమ్ముడుపోతోంది. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు 2,060 రూపాయలు ఉంటే బహిరంగ మార్కెట్‌లో సన్న రకం ధాన్యం ధర 2,300 రూపాయల నుండి 2,600 రూపాయల వరకూ అమ్ముడవుతోంది. గత నెల మొదటి వరంలో మద్దతు ధర పలికిన సన్న రకం వరి ధాన్యాం క్రమేపీ పెరుగుతూ వస్తోంది. తేమ శాతం, నాణ్యత మంచిగా ఉన్నా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర మాత్రమే చెల్లిస్తున్నారు. దీనికి తగినట్లుగా వాటికి సంబంధించిన సొమ్ము కూడా వారాల తరబడి జాప్యం జరుగుతోంది. ప్రైవేటు వ్యాపారులు అయితే మద్దతు ధర మీద దాదాపు 600 రూపాయల వరకూ క్వింటాలుకు అదనంగా కొనుగోలు చేస్తుండగా, సొమ్మును కూడా వెంటనే రైతులకు చెల్లిస్తున్నారు. దీంతో సన్న రకాల వరి ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకే అమ్మేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు.

# హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుపు

- గాంధీభవన్‌లో టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్న పార్టీ నేతలు
- శుభాకాంక్షలు తెలిపిన పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి
- మారుతున్న రాజకీయ పరిస్థితులకు అద్దం: భట్టి



**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** హిమాచల్ ప్రదేశ్‌లో మంచి మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ విజయసాధించడంపై దేశంలో మారుతున్న రాజకీయ పరిస్థితులకు అద్దం పడుతుందని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. పార్టీ ఘనవిజయం సాధించడంపై గాంధీభవన్‌లో బాణా సంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టుసాయికుమార్, గ్రేటర్ హైదరాబాద్ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖరరెడ్డిల ఆధ్వర్యంలో కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. దేశంలో కాంగ్రెస్ పట్ల ప్రజలు సానుకూల వైఖరి ఉందన్న విషయం అర్ధ అవుతుందని నేతలు అన్నారు.

దేశంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తాయన్నారు. మరోవైపు హిమాచల్‌లో పార్టీ ఘన విజయంపై కాంగ్రెస్ బృందానికి నాయకులకు, కార్యకర్తలకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ హిమాచల్ ప్రదేశ్‌లో మంచి మెజార్టీతో కాంగ్రెస్ విజయం సాధించడం దేశంలో మారుతున్న రాజకీయ పరిస్థితులకు అద్దం పడుతుందన్నారు. హిమాచల్ ప్రదేశ్ ఓటర్లకు, కాంగ్రెస్ విజయం కోసం కృషి చేసిన కేడర్‌కు అభినందనలు తెలిపారు. మోడిచేస్తున్న ఆకృత్యాలు, అరాచకాలను సహించలేని హిమాచల్ ప్రదేశ్ ప్రజలు బిజెపిని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశాలు ఉన్నప్పటికీ దేశ ప్రధాని, దేశ అధికార యంత్రాంగం గుజరాత్‌లో మోహరించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. తప్పుడుప్రచారంతో విజయం సాధించిన బిజెపిది గుజరాత్‌లో నైతిక గెలుపుకాదన్నారు. ఎన్నికల ప్రచారంలో మోడి ప్రధాని స్థాయి మరిచిపోయి గుజరాత్ ప్రతినిధిలా మాట్లాడారు.

## నాడు స్వరాష్ట్ర ఆకాంక్ష.. నేడు స్వదేశ స్వావలంబన

### రాష్ట్ర ఆర్థిక, వైద్యఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ట్వీట్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** తెలంగాణ రాష్ట్ర సమితి... భారత రాష్ట్ర సమితిగా ఆవిర్భవించిన నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తన స్పందనను గురువారం సాయంత్రం ట్వీట్ ద్వారా తెలియజేశారు. నాడు తెలంగాణ రాష్ట్ర సమితి ఉద్యమ పార్టీగా ఆవిర్భవించి ప్రజా పోరాటాలతో స్వరాష్ట్ర గమ్యాన్ని చేరింది. నాలుగున్నర కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన పార్టీగా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఃంచబడింది. తన ప్రాణాన్ని పణంగా పెట్టిన ఉద్యమ నేత కెసిఆర్ ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో కేంద్ర ప్రభుత్వం... కేంద్ర మంత్రులు... నీతి అయోగ్‌లు దేశానికి రోల్ మోడల్, ఆదర్శమని తెలంగాణను ఎన్నోసార్లు అభినందించారు అని హరీశ్‌రావు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రాష్ట్రం సాధించిన అనేక రంగాల్లో అద్భుతమైన విజయం సాధించినట్లుగానే దేశాన్ని కూడా అదే మార్గంలో తీసుకెళ్లాలి. దేశంలో మార్పు తేవాలి అని సిఎం కెసిఆర్ తలపెట్టిన మహా యజ్ఞం ఇది. దేశ రాజకీయాల్లోకి టిఆర్‌ఎస్ పోవాలని బిఆర్‌ఎస్ పార్టీగా మారుస్తూ గత అక్టోబర్ నెలలో విజయ దశమి పర్వదినాన బిఆర్‌ఎస్ పార్టీగా మారుస్తున్నట్లు ప్రకటించారు. గురు వారంనాడు అధికారికంగా కేంద్ర ఎన్నికల సంఘం పార్టీ పేరు మార్పును ధృవీకరించడం సంతోష కరమని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి స్ఫూర్తితో రాబోయే రోజుల్లో దేశంలో మార్పు కోరుకుందామని పేర్కొన్నారు. దేశ ప్రజలు స్వావలంబన సాధించేలా అడుగేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

## సెల్‌ఫోన్ అతిగా వాడవద్దన్నందుకు భవనంపై నుంచి దూకి గృహిణి ఆత్మహత్య

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), డిసెంబరు 8, ప్రభాతవార్త:** స్మార్ట్‌ఫోన్‌కు పాస్‌వర్డు పెట్టి గంటల తరబడి వాడకంపై యువ జంట మధ్య తలెత్తిన వివాదం గృహిణిని బలి తీసు కున్న సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని చింతల్ శ్రీసాయికాలనీలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కడప జిల్లా పులివెందులకు చెందిన గంగా ప్రసాద్‌రెడ్డితో విజయవాడకు చెందిన శైలు(20)తో ఈ సంవత్సరం అక్టోబరు 16న వివాహం అయ్యింది. భర్త గంగాప్రసాద్‌రెడ్డి జీడిమెట్లలోని ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తుండటంతో చింతల్ శ్రీసాయికాలనీలో ఓ అద్దె ఇంట్లో వుంటున్నారు. భార్య శైలు తరచూ స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగిస్తూ భర్తను పట్టించుకోకపోవడం పట్ల వీరిద్దరిమధ్య గొడవ జరిగేది. ఆమె సెల్‌ఫోన్ అదేపనిగా ఉపయోగించటంతోపాటు భర్త తన ఫోన్ వివరాలను తెలుసుకోకుండా స్మార్ట్‌ఫోన్‌కు పాస్‌వర్డ్ పెట్టి పడుకునేది. దీనితో వీరిద్దరి మధ్య రెండు నెలలుగా ఘర్షణ జరుగుతుండగా బుధవారం రాత్రి స్మార్ట్‌ఫోన్ ఉపయోగంపై భార్యాభర్తల మధ్య మ్లీ ఘర్షణ జరిగింది. దాంతో విసిగిపోయిన భర్త గంగాప్రసాద్‌రెడ్డి భార్య శైలుపై తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశాడు. దీనితో తీవ్ర మనస్తాపానికి గురైన శైలు భవనంపైకిఎక్కి కిందకు దూకి ఆత్మహత్య చేసుకుంది. దీనిని చూసిన భర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని ఆత్మహత్య చేసుకున్న శైలు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. స్మార్ట్‌ఫోన్ వాడవద్దంటూ హెచ్చరించిన భర్తపై కోపంతోనే ఆమె ఆత్మహత్య చేసుకుని ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. పోస్టుమార్టం రిపోర్ట్ వస్తే తప్ప శైలు ఆత్మహత్యపై పూర్తి వివరాలు తెలుపలేమని పోలీసులు తెలిపారు.


## ఒయులో మహిళపై అత్యాచారం

### నిందితుడి అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు

**హైదరాబాద్ (మెట్టుగూడ), డిసెంబరు 8, ప్రభాతవార్త:** యువకుడు ఓ మహిళను ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారం చేసిన ఘటన చిలుకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. చిలుకలగూడకు చెందిన షారుఖ్ (25) ఓ మహిళ (45)ను తన బైకుపై ఎక్కించుకున్నాడు. చిలుకలగూడ పిఎస్ పరిధిలోని ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించిన చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. అంతేకాకుండా ఎవరికి చెప్పవద్దని బాధిత మహిళను బెదిరించాడు. ఆమె ఆ ప్రాంతం నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి తనపై అత్యాచారం చేసిన వ్యక్తిపై గురువారం ఫిర్యాదు చేసింది. దీంతో బాదితురాలి ఫిర్యాదు మేరకు అత్యాచారం చేసిన షారుఖ్‌ను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దార్యాప్తు చేస్తున్నారు.

## గుజరాత్ ఫలితాల ప్రభావం తెలంగాణపై ఉంటుంది!

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ



**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** గుజరాత్‌లో బిజెపి ఘన విజయం సాధించిందని, ఈ ఫలితాల ప్రభావం తెలంగాణపై ఉంటుందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదలచేశారు. గుజరాత్ రాష్ట్రంలో బిజెపి ఘన విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎవరు ఎన్ని కుట్రలుచేసినా గుజరాత్ ప్రజలు బిజెపి, ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంపై నమ్మకం ఉంచి ఇంతటి ఘన విజయాన్ని కట్టబెట్టారన్నారు. వరుసగా ఏడో సారి బిజెపికి పట్టం కల్పించిన కల్పించిన గుజరాత్ ప్రజలకు దన్యవాదాలు తెలిపారు.

# పంట నష్టపరిహారం కోసం సర్కార్‌పై ఒత్తిడి

- ప్రగతిభవన్‌కు పోస్టుకార్డుల ఉద్యమం
- రైతు స్వరాజ్య వేదిక

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన పంటలకు పరిహారం కోసం రాష్ట్ర సర్కార్‌పై వత్తిడి తెచ్చేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. భారీ వర్షాలు, తెగుళ్ల తదితర ప్రకృతి వైరీత్యాలతో పంటలు దెబ్బతిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏ ఏటికాయేడు ఈ నష్టాలు పెరిగి రైతు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రగతి భవన్‌కు పోస్టు కార్డుల ఉద్యమాన్ని చేపడుతున్నట్లు గురువారం ఒక ప్రకటనలో రైతు స్వరాజ్య వేదిక నాయకులు కన్నెగంటి రవి, వెల్లడించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ఈ నెలాఖరులోపు 10 వేల పోస్టు కార్డులను ప్రగతి భవన్‌కు పంపనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా నుండి రైతులతో ఉత్తరాలు రాయించి వాటిని ప్రగతి భవన్‌కు పంపాలని నిర్ణయించినట్లు రైతు స్వరాజ్య వేదిక పేర్కొన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 2020లో ప్రకృతి వైపరీత్యాలతో తెలంగాణలో 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అంచనా వేసింది. పరిహారం ఇచ్చేందుకు దాదాపు 600 కోట్ల రూపాయలు కావాలని కేంద్రానికి ప్రభుత్వం లేఖ రాసినట్లు గుర్తు చేశారు. అలాగే 2021, 2022 సంవత్సరాల్లో అయితే పంట నష్టానికి సంబంధించి కనీసం లెక్కలు కూడా వేయలేదని తెలియచేశారు. ఈ విధంగా మూడేళ్లుగా పంటలకు జరిగిన నష్టంపై తమకు సంబంధం లేదన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధానంగా 2020కు సంబంధించి పంట నష్ట పరిహారం విషయంలో హైకోర్టు ఆదేశాలను పాటించాలని, 2021, 2022 సంవత్సరాల్లో జరిగిన పంట నష్టం లెక్కలు తీయాలని, వీటికి సంబంధించి రైతులకు పరిహారం ఇవ్వాలనేది తమ ప్రధాన డిమాండ్ అని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే వచ్చే మార్చి నెల వరకూ పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని కొనసాగించనున్నట్లు రైతు స్వరాజ్యవేదిక ప్రతినిధులు వివరించారు. రాష్ట్రంలో ఫసల్ బీమా అమలు చేయకపోవడం, పంట నష్ట పరిహారం ఇవ్వకపోవడంపై పోస్ట్ కార్డుల ద్వారా నిరసన తెలియచేస్తామని వెల్లడించింది. ఈ పోస్ట్ కార్డుల ఉద్యమం తదుపరి రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోయినట్లయితే తదుపరి కార్యాచరణను రూపొందించనున్నట్లు రైతు స్వరాజ్య వేదిక ప్రతినిధులు వెల్లడించారు.

## ఉప్పల్,విశాఖలో మ్యాచ్‌లు

### బిసిసిఐ షెడ్యూలు

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తోజరిగే మూడు వన్డేల సిరీస్‌లో జనవరి 18న జరిగే తొలి వన్డేకు హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్‌గాంధీ అంత ర్జాతీయ స్టేడియం వేదిక అవుతోంది. టి20 ప్రపంచకప్‌ముందు హైదరాబాద్ వేదికగా ఆస్ట్రేలి యాతోజరిగిన మ్యాచ్‌కోసం అభిమానులు



ఎగబడ్డారు. టికెట్ల పంపి ణీపరంగా హైద రాబాద్ క్రికెట్ అసోసి యేషన్ అశ్రద్ధతో తొక్కి సలాటజరిగింది. ప్రభు త్వం జోక్యంచేసు కునేవరకూ వెళ్లింది. నాలుగేళ్ల తర్వాత హైదరాబాద్ వేదికగా మ్యాచ్ జరగడంతో అభి మానులు పోటెత్తారు.ఈసారి అయినా హెచ్‌సిఎ ఏర్పాట్లు చూసుకో వాలి. అలాగే విశాఖపట్టణంలోకూడా ఒక మ్యాచ్‌జరుగనున్నది. ఐపి ఎల్‌ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియాతో జరిగే మూడు వన్డేల సిరీస్‌లో మార్చి 19న జరిగే రెండో వన్డేకు విశాఖ స్టేడియం వేదిక అవుతోంది. ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈమ్యాచ్‌జరుగుతుంది. వైజాగ్ వేదికగా మ్యాచ్‌జరిగి చాలా రోజులయింది. ఇక్కడ ఐపిఎల్ 2023 మ్యాచ్‌లు జరిగే ఛాన్స్‌లేకపోవడంతో మ్యాచ్‌కు అభిమానులు పోటెత్తే అవకాశం ఉంది.



## బంగ్లాతో ఓటమిపై బిసిసిఐ ఆగ్రహం

### సీనియర్లతో సమీక్షకు నిర్ణయం

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌పర్యటనలో టీమిండియా వైఫల్యంపై బిసిసిఐ ఆగ్రహంతో ఉంది. పసికూన బంగ్లాదేశ్ చేతిలో రెండు మ్యాచ్‌లు ఓటమి పాలవుతుందని ఊహించలేదని బిసిసిఐ అధికారి ఒకరు పేర్కొన్నారు. టి20 ప్రపంచకప్ సెమీఫైనల్ ఓటమితోపాటు బంగ్లాదేశ్ తాజా ఓటములపై సమీక్ష నిర్వహిం చేందుకు బిసిసిఐనిర్ణయించింది. టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌తోపాటు ఎన్‌సిఎ డైరెక్టర్ వివిఎస్ లక్ష్మణ్, కెప్టెన్ రోహిత్‌వర్మ, విరాట్‌కోహ్లీలు ఈసమావేశంలో పాల్గొంటారని తెలిసింది.

టి20 ప్రపంచకప్ తర్వాతే ఈ సమావేశం ఉంటుందని అంచనావేసినా బిసిసిఐ ఆఫీస్ బేరర్లు బిజీగా ఉండటంతో కుదరలేదు. కానీ బంగ్లాదేశ్‌తో ఓటమితో అత్యవసరంగా సమావేశం కావడం ముఖ్యమని బిసిసిఐ భావించింది. పసికూన బంగ్లాచేతిలో టీమిండియా టోమి కావడం బోర్డు అధికారులను ఆందోళనకు గురిచేసినట్లు తెలుస్తోంది. బంగ్లాతో ఇంత చెత్తగా ఆడి ఓటమి పాలవుతుందని అసలు ఊహించలేకపోయామని బిసిసిఐ అధికారులు కొందరు పేర్కొంటున్నారు. టి20 ప్రపంచకప్‌లో దారుణంగా రోహిత్ విఫలం అయ్యాడు. టీమిండియా కూడా సెమిఫైనల్‌లో ఇంగ్లండ్‌చేతిలో ఓడి ఇంటిదారిపట్టింది. మరోసారి ఐసిసిట్రైటిల్‌లేకుండానే టీమిండియా వెనక్కివచ్చింది. దీనితో భారత క్రికెట్‌లో స్ప్లిట్‌కెప్టెన్సీ విధానాన్ని అమలుచేయాలని బిసిసిఐ భావిస్తోంది. రోహిత్‌శర్మను వన్డే, టెస్ట్‌ఫార్మాట్‌లకు పరిమితంచేసి హార్దిక్ పాండ్యను టి20 సారథిగా ఎంపికచేయాలనే వ్యూహంతో ఉంది.సమీక్ష అనంతరం వేర్వేరు కెప్టెన్ల విధానంపై తుదినిర్ణయం తీసుకుంటారు.

## మూడుదేశాల జట్లతో టీమిండియా ఢీ

### బిసిసిఐ కొత్త ఏడాదిలో బిజీషెడ్యూలు



**న్యూఢిల్లీ:** భారత్‌లోక్రికెట్ ఫాన్స్‌కు వచ్చే ఏడాది ఇక పండగేనని చెప్పాలి. ప్రస్తుతం బంగ్లాదేశ్‌తో జరుగుతున్న విదేశీ సిరీస్‌ముగిసిన తర్వాత భారత జట్టు స్వదేశీ గడ్డపై వరుసగా శ్రీలంక, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా జట్లతో జరిగే సిరీస్‌లలో ఆడుతుంది. తొలుత లంకజట్టుతోమూడు టి20లు మూడు వన్డే మ్యాచ్‌లు ఆడుతుంది. తర్వాత న్యూజిలాండ్‌తో మూడు టి20లు, మూడు వన్డే ఇంటర్నేషనల్‌మ్యాచ్‌లు ఆడుతుంది. పరిమిత ఓవర్ల సిరీస్ ఆడిన తర్వాత భారత్ తన దృష్టిని టెస్ట్‌క్రికెట్‌కు మళ్లిస్తోంది. ఆస్ట్రేలియాతో నాలుగు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌కు ఆతిథ్యం ఇస్తుంది. వచ్చే ఏడాది అక్టోబరు నవంబరులో వన్డేప్రపంచకప్‌కు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. ఈక్రమంలోమూడుజట్లతో బిజి క్రికెట్ షెడ్యూల్ ఆటగాళ్లకు మంచి అనుభవం ఇస్తుందని జట్టుమేనేజ్‌మెంట్ భావిస్తోంది. టీమిండియా 50 ఓవర్ల ఆటలపైనే ప్రధానంగా దృష్టిసారిస్తుంది. న్యూజిలాండ్‌తో తొలి వన్డేమ్యాచ్‌కు హైదరాబాద్ ఆతిథ్యం ఇస్తుండగా ఆస్ట్రేలియాతో రెండో వన్డే వైజాగ్ వేదికగాజరుగుతుంది. శ్రీలంకతో జరిగే సిరీస్‌లో తొలిటి20 జనవరి మూడున ముంబైలోను, రెండో టి20 ఐదోతేదీ పూణెలోను, మూడో టి20 జనవరి ఏడోతేదీ రాజ్‌కోట్‌లో జరుగుతాయి. ఇక తొలివన్డే వచ్చే ఏడాది జనవరి పదిన గువాహతిలోను, రెండో వన్డే 12వ తేదీ కోల్‌కత్తా, మూడో వన్డే జనవరి 15న త్రివేండ్రంలో జరుగుతాయి. ఇక న్యూజిలాండ్‌తో తొలివన్డే జనవరి 18న హైదరాబాద్, రెండోవన్డే జనవరి 21న రాయ్‌పూర్,మ ఊడో వన్డే జనవరి 24న ఇండోర్‌లలోజరుగుతాయి. తొలి టి20 జనవరి 27న రాంచీ, రెండో టి20 జనవరి 29న లక్నోలోను, మూడో టి20 ఫిబ్రవరి ఒకటిన అహ్మదాబాద్‌లోను జరుగుతాయి. ఇక ఆస్ట్రేలియాతో తొలిటెస్టు ఫిబ్రవరి తొమ్మిదినుంచి 13వరకూ నాగ్‌పూర్‌లో జరుగుతుంది. రెండోటెస్టు ఫిబ్రవరి 17నుంచి 21వరకూ ఢిల్లీ, మూడో టెస్టు మార్చి 1నుంచి ఐదువరకూ ధర్మశాల, నాలుగోటెస్టు మార్చి 9నుంచి 13వరకూ అహ్మదాబాద్‌లోజరుగుతాయి. అలాగే తొలివన్డే మార్చి 17న ముంబైలోను, రెండో వన్డే 19వ తేదీ విశాఖలోను, మూడోవన్డే మార్చి 22న చెన్నైలోనూ నిర్వహించాలని బిసిసిఐ నిర్ణయించింది.



## మూడో వన్డేకు కెప్టెన్ రోహిత్ దూరం!

**ఢాకా:** బంగ్లాచేఇతలో వరుసగా రెండు వన్డేల్లో ఓడి సిరీస్ చేజార్చుకున్న టీమిండియాకు మరో బ్యాడ్‌న్యూస్ అనే చెప్పాలి. బంగ్లాతో జరిగే మూడో వన్డే కు కెప్టెన్ రోహిత్ శర్మ దూరం అవుతున్నాడు. రెండో వన్డేలో ఫీల్డింగ్‌చేస్తూ గాయపడిన కెప్టెన్ స్కానింగ్‌లో బొటనవేలు డిస్‌లోకేట్ అయినట్లు తెలిపారు. కుట్లు వేసిన డాక్టర్లు నొప్పి తెలియకుండా ఇంజక్షన్లు ఇచ్చారు. బ్యాటింగ్‌కు దిగొద్దని కూడా వైద్యులుసూచించారు. అయినా గాయంతోనే పోరాడినా భారత్‌కు విజయం దక్కలేదు. దీనితో గాయం తీవ్రంగా ఉందని, మూడో వన్డేకు దూరం అవుతాడని హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్ తెలిపాడు. వైద్యనిపుణులను కలిసేందుకు ముంబయి వెళతాడని చెప్పారు. బెంగళూరులోని ఎన్‌సిఎకు రోహిత్ వెళ్లనున్నాడు. కుల్దీప్‌సేన్, దీపక్ చాహర్‌సైతం సిరీస్‌నుంచి వైదొలిగినట్లు కోచ్ తెలిపాడు. రోహిత్ ఎంతో తెగువచూపించాడన్న ద్రవిడ్ అద్భుత ఇన్నింగ్స్ ఆడినట్లు తెలిపాడు. టెస్టుసిరీస్‌లో రోహిత్ ఆడే విషయం ఇపుడిపుడే చెప్పలేమని ద్రావిడ్ తెలిపాడు. టెస్టుసిరీస్‌కు కూడా ఇపుడు హిట్‌మ్యాన్ దూరం అవుతున్నట్లు స్పష్టం అవుతోంది. జట్టులో ఆటగాళ్లు గాయాలబారినపడటంపై రోహిత్ స్పందించాడు. పూర్తిగా ఫిట్‌లేని ఆటగాళ్లను ఆడించడం సరికాదన్న కెప్టెన్ ఎన్‌సిఎకి వెళ్లి సమస్య ఏమిటో గుర్తించాలన్నాడు. నూరుశాతం ఫిట్‌గా ఉన్న ఆటగాళ్లే దేశం తరపున ఆడాలన్నాడు. ఇపుడు అదేపరిస్థితి రోహిత్‌కు ఎదురయింది.

## రోనాల్డోను పక్కనపెట్టడంపై ప్రేయసి అసహనం!



**దోహా:** ఫిఫా ప్రపంచకప్‌లో పోర్చుగల్ స్విట్జర్లాండ్‌జట్లమధ్య జరిగిన నాకౌట్ మ్యాచ్‌లో స్టార్‌ప్లేయర్‌క్రిస్టియానో రొనాల్డో బెంచ్‌కేపరిమితం అయ్యాడు. చివరిలో కాసేపుమాత్రమే మైదానంలోకి దిగాడు. ఈక్రమంలో పోర్చుగల్‌మేనేజర్ ఫెర్నాండో తీసుకున్న నిర్ణయంపై ఫ్యాన్స్ ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. రొనాల్డో స్థాయి ఆటగాడిని బెంచ్‌కే పరిమితం చేయడం ఏంటని నిలదీసారు. అయితే రొనాల్డో గ్రూప్‌దశలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో కేవలం ఒక్క గోల్‌మాత్రమేచేసాడు. అదికూడా తొలిమ్యాచ్‌లో పెనాల్టీకిక్‌ను గోల్‌గా మలిచాడు. తర్వాత ఒక్కగోల్‌కూడాచేయలేదు. ఈ క్రమంలోనే నాకౌట్‌మ్యాచ్‌లో రొనాల్డోను పక్కనపెట్టి యువప్లేయర్ రామోస్‌ణు పంపాడు. స్విట్జర్లాండ్‌పై అద్భుతంగా ఆడిన రామోస్ ప్రపంచకప్‌లో తొలి హ్యాట్రిక్‌సాధించాడు. పోర్చుగల్ 6:1 తేడాతో స్విట్జర్లాండ్‌ను చిత్తుచేసింది. కాగా రొనాల్డోను పక్కనపెట్టడంపై ఆతని ప్రేయసి జార్జీనా రొడ్రిగెజ్‌కూడా విమర్శిఇంచింది. తన ఇన్‌స్టాఖాతాలో పోస్టుపెడుతూ అభినందనలు పోర్చుగల్. 11 మంది ఆటగాళ్లు జాతీయ గీతం ఆలపిస్తుంటే అందరికళ్లుమాత్రం నీపైనే ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యుత్తమ ఆటగాడు ఆడటాన్ని 90నిమిషాలపాటు ఎంజాయ్‌చేయలేకపోవడం ఎంత దురదృష్టం. ఫ్యాన్స్ నువ్వురావాలనికోరుతూ నిన్నుపిలుస్తూనే ఉన్నారు. నీస్నేహితుడు ఫెర్నాండో మరోసారి మా అందరికీ ఆనందాన్ని పంచాలని ఆశిస్తున్నా అని చేసిన పోస్టు ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది.


## వేలంలోకి రాలేని ఐపిఎల్ స్టార్స్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ కొత్తసీజన్ నిర్వహణకు సిద్ధం అవుతున్న బిసిసిఐకు వచ్చే ఐపిఎల్ సవాలుగానే మారుతోంది. మొత్తం 991 మంది ఆటగాళ్లలో కేవలం 87 మందిని మాత్రమే ఎంపికచేసుకోవాల్సిన పది ఫ్రాంచైజీలు ఇపుడు ఎవరెవరిని ఎంపికచేసుకుంటాయన్నదే ఉత్కంఠగా మారింది. ఇద్దరు టెస్టు ప్లేయర్లు మాత్రం మినీ వేలానికి రిజిస్టరుచేసుకోలేదు. గత సీజన్‌లో రూప.50 లక్షల కనీసధరకు ఛతేశ్వరపుజారాను సిఎస్కే కొనుగోలుచేసింది కానీ ఆసీజన్‌లో ఒక్కమ్యాచ్‌కూడా ఛాన్స్ ఇవ్వలేదు. ఐపిఎల్ 2022 సీజన్‌కోసం జరిగిన మెగా వేలంలో మాత్రం పుజారాను చెన్నై పట్టించుకోలేదు. పుజారా చివరిసారిగా 2014 ఐపిఎల్‌లో ఆడాడు. గత రెండుసీజన్లలో వేలంలో కోటి కనీసధరతో వేలంలో పాల్గొన్న హనుమ విహారిని కూడా ఫ్రాంచైజీలు పట్టించుకోలేదు. చివరిసారిగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున 2019లో ఆడాడు. మినీ వేలం కావడం, ఫ్రాంచైజీలవద్ద తక్కువ సొమ్ములుండటంతోపాటు యువ ఆటగాళ్లకు ఎక్కువప్రాధాన్యత ఇస్తుండటంతో వేలంలో పాల్గొనకపోవడమే మంచిదని ఈ టెస్టు స్పెషలిస్టులు భావించారు. వేలంలో పాల్గొని అమ్ముడుపోనిజాబితాలో చేరి పరువు నష్టపోవడంకంటే దూరంగా ఉండటమే మంచిదని పుజారా, విహారిలు నిర్ణయించుకున్నట్లు తేలింది. మొత్తం 991 మందిలో 200మందిని క్రోడీకరించి జాబితాచేస్తారు. డిసెంబరు 9 లోపు వేలంలో పాల్గొనే ఆటగాళ్ల తుదిజాబితాను సిద్ధంచేసి ఫ్రాంచైజీలకు అందచేస్తారు. టి20 ప్రపంచకప్ 2022లో సత్తాచాటిన బెన్‌స్టోక్స్, సామ్‌కరన్; కామెరూన్‌గ్రీన్ వంటి ఆటగాళ్లకు భారీ ధరపలికే అవకాశం లభిస్తోంది.

## డెట్ ఫండ్స్‌లోకి సిపిఎస్ఇల మిగులు నిధులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 8:** కేంద్ర ప్రభుత్వ సంస్థలు (సిపిఎస్ఇ) తమ దగ్గర ఉండే మిగులు నిధులను ప్రైవేట్ రంగ మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలోని డెట్ స్కీముల్లో ఇన్వెస్ట్ చేసేందుకు కేంద్ర ఆర్థిక శాఖ అనుమతినిచ్చింది. సిపిఎస్ఇలు తమ పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలో వైవిధ్యాన్ని పాటించేందుకు ఇది తోడ్పడనుంది. ఇప్పటి వరకూ ప్రభుత్వ రంగ మ్యూచువల్ ఫండ్స్‌కి చెందిన స్కీమ్‌ల్లోనే సిపిఎస్ఇలు తమ మిగులు నిధులను ఇన్వెస్ట్ చేసేందుకు అనుమతులున్నాయి. తాజాగా దీనికి సంబంధించి మార్గదర్శకాలను పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ విభాగం (దీపం) సవరించింది. మహారత్న, నవరత్న, మినీరత్న, సిపిఎస్ఇలు సెబి నియంత్రిత ఫండ్స్ నిర్వహించే డెట్ స్కీముల్లో పెట్టుబడులు పెట్టొచ్చని పేర్కొంది.



సిపిఎస్ఇలు, ఫండ్‌లు, ప్రైవేట్ రంగ బ్యాంకుల నుంచివచ్చిన అభ్యర్థనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు దీపం వివరించింది. నిర్వహణ వ్యయాలు, పన్నుల చెల్లంపులు, వర్కింగ్ కేపిటల్, వడ్డీలు, పెట్టుబడి వ్యయాలు మొదలైనవన్నీ పోగా సిపిఎస్ఇ దగ్గర ఉండే నిధులను మిగులు నిధులుగా పరిగణి స్తారు. కొత్త మార్గదర్శకాల ప్రకారం మ్యూచువల్ ఫండ్స్‌తో పాటు ట్రెజరీ బిల్స్, గవర్నమెంట్ సెక్యూరిటీస్, టర్మ్ డిపాజిట్లు మొదలైన వాటిలో సిపిఎస్ఇలు ఇన్వెస్ట్ చేయొచ్చు.

## ఎరువుల సబ్సిడీ రూ.2.5 లక్షల కోట్లు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ప్రభుత్వ ఎరువుల సబ్సిడీ ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2.3- 2.5 లక్షల కోట్లకు పెరుగుతుందని పరిశ్రమల సంఘం ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎఐ) అంచనా వేసింది. అయితే 2023-24 ఆర్థిక సంవత్సరంలో మాత్రం ఈ బిల్లు 25శాతం తగ్గవచ్చని పరిశ్రమల సంఘం ఎఫ్ఎఐ తెలిపింది. గ్లోబల్ ధరల్లో తగ్గుదల దీనికి కారణం అవుతుందని పేర్కొంది. యూరియా స్థిర ధరను పెంచకపోవడంతో ఈ కర్మాగారాల మనుగడపై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. పరిశ్రమ చాలా తక్కువ మార్జిన్‌లో నడుస్తోందని, ఇది ఈ రంగంలో కొత్త పెట్టుబడులకు ఆటంకం కలిగిస్తోందని కూడా సూచించింది. ప్రస్తుతం జరుగుతున్న రబీ సీజన్‌కు యూరియా, డిఏపితో తగినంత ఎరువులు అందుబాటులో ఉన్నాయని కూడా పరిశ్రమల సంఘం తెలిపింది. ఎఫ్ఎఐ ప్రెసిడెంట్ కెఎస్ రాజు




పరిశ్రమకు సంబంధించి విలేకరుకు కొన్ని అంశాలు చెప్పారు. అవి ప్రభుత్వ ఎరువుల సబ్సిడీ ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2.3-25 లక్షల కోట్ల స్థాయికిపెరుగుతుందని అంచనా. అంతర్జాతీయంగా ఎరువులు, ముడిసరుకు ధరలు విపరీతంగా పెరగడం వల్ల అన్ని ఎరువుల ధరల పెరుగుదల ప్రభావం నుంచి దేశీయ రైతులను రక్షించేందుకు ఈ స్థాయి సబ్సిడీలు దోహదపడుతున్నాయి. 2021-22లో సబ్సిడీ భారం రూ.1.62 లక్షల కోట్లు. గత రెండేళ్లలో సహజవాయువు, ఎల్ఎన్‌జితో పాటు ఎరువులు, ఎరువుల ముడి పదార్థాలకు అంతర్జాతీయంగా ధరలు భారీగా పెరిగాయి. కొన్ని ధరలు ఇటీవలి నెలల్లో తగ్గుముఖం పట్టాయి. అయితే మహమ్మారికి ముందు కాలం కంటే ఇప్పటికీ చాలా ఎక్కువగా ఉన్నాయి. డిఎపి అంతర్జాతీయ ధర ఏప్రిల్ 2021న టన్నుకు 555 డాలర్లు ఉంది. అయితే ఈ ధర జులై 2022 నాటికి 945 డాలర్లకు పెరిగింది. ఇది 2022 అక్టోబర్‌కు మళ్లీ 722 డాలర్లకు తగ్గింది. అలాగే ఫాస్పోరిక్ యాసిడ్ ధర ఏప్రిల్ 2021లో టన్నుకు 876 డాలర్లు ఉంది. 2022 జులై నాటికి టన్నుకు 1718 డాలర్లకు పెరిగింది. అయితే ఇది 2022 అక్టోబర్‌కు 1355 డాలర్ల స్థాయికి తగ్గింది. యూరియా విషయానికి వస్తే 2021 ఏప్రిల్‌లో టన్నుకు 400 డాలర్లు ఉంది. 2021 డిసెంబర్ నాటికి 1000 డాలర్లకు చేరింది. తాజాగా టన్నుకు 600 డాలర్లకు తగ్గింది. యూరియా స్థిర ధర, ఇంధన వినియోగ నిబంధనలు వంటి అంశాల్లో యూరియా పరిశ్రమ ఎదుర్కొంటున్న ప్రతికూలతలను పరిష్కరించాలి.

## వాణిజ్యం

## ట్విట్టర్ బ్లూ ఖాతాలకు 11 డాలర్లు !

**వాషింగ్టన్, డిసెంబర్ 8:** ట్విట్టర్ అధికారిక ఖాతాలకు ఇచ్చే బ్లూ టిక్ కోసం తీసుకొచ్చిన ప్రీమియం వెర్షన్ ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలను సవరించనున్నట్లు తెలిసింది. ఈ మేరకు సంస్థ అధిపతి ఎలాన్ మస్క్ తన బృందంతో సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఐఫోన్‌లో ట్విట్టర్ యాప్ ద్వారా చెల్లించే వారికి 11డాలర్లు, వెబ్‌సైట్ ద్వారా చెల్లించే వారి నుంచి 7 డాలర్లు వసూలు చేయాలని భావిస్తున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలను ఉటంకిస్తూ కథనం వెలువడింది. అయితే ఆండ్రాయిడ్ ప్లాట్‌ఫామ్ ధరల మార్పుపై ప్రస్తుతానికి ఎలాంటి స్పష్టతలేదు. ఐఓఎస్ ఆపరేటింగ్ సిస్టమ్ ద్వారా



డౌన్‌లోడ్ చేసుకున్న యాప్‌లకు చేసే చెల్లింపులపై 30 శాతం రుసుము విధించాలని యాపిల్ నిర్ణయించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే ఐఫోన్ ద్వారా ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రిప్షన్ తీసుకునే వారి నుంచి అధికంగా వసూలు చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ఛార్జీ ఎనిమిది డాలర్లుగా ఉంది. ప్రస్తుతానికి ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రిప్షన్ సేవలు అందుబాటులో లేవు. ఎలాంటి తనిఖీ ప్రక్రియ లేకుండానే దీన్ని అందుబాటులోకి తీసుకురావడంతో చాలా మంది డబ్బు చెల్లించి మరీ ఇతర వ్యక్తులు, సంస్థల పేరిట నకిలీ ఖాతాలు తెరిచారు. దీన్ని అరికట్టడానికి కొన్ని మార్పులు చేయాలని ఎలాన్ మస్క్ నిర్ణయించారు. అప్పటి వరకు సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియను నిలిపివేశారు. తిరిగి ఎప్పుడు పునరుద్ధరిస్తారనే అంశాన్ని ఇంకా స్పష్టంగా వెల్లడించలేదు. మరోవైపు ఎలాన్ మస్క్ ఇటీవల ఆపిల్‌పై పలు ఫిర్యాదులను తెరపైకి తెచ్చిన విషయం విదితమే. ముఖ్యంగా ఇన్-యాప్ చెల్లింపులపై 30శాతం రుసుము విధించాలనే నిర్ణయంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.


## ఫార్మాకు ఎగుమతి ప్రోత్సాహకాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ఫార్మా తదితర ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించే దిశగా కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా పన్ను రీఫండ్ స్కీం ఆర్‌వొడిటిఇపిని రసాయనాలు, ఫార్మా, ఇనుము, ఉక్కు ఉత్పత్తులకు కూడా నిర్ధిష్టకాలం పాటు వర్తింప చేయాలని నిర్ణయించింది. ఈ యేడాది డిసెంబర్ 15 నుంచివచ్చే యేడాది సెప్టెంబర్ 30 వరకు ఈ రంగాలకూ ఆర్‌వొడిటిఇపి వర్తిస్తుంది. కొత్తగా చేర్చినవి కూడా కలిపితే పన్ను రీఫండ్ ప్రయోజనాలు దక్కు ఎగుమతి ఐటమ్‌ల సంఖ్య 8,731 నుంచి 10,342కు చేరుతుంది. స్కీమ్‌ను విస్తరించడం వల్ల 1000 కోట్ల రూపాయల మేర ఆర్థిక భారం ఉంటుందని అధికార వర్గాలు తెలిపాయి. అక్టోబర్‌లో ఎగుమతుల వృద్ధి 16.65 శాతం మేర మందగించిన నేపథ్యంలో కేంద్రం నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.



## వివాదంలో చిక్కుకున్న జెట్ ఎయిర్‌వేస్!

**ముంబై, డిసెంబర్ 8:** నష్టాల ఊబిలో కూరుకుని వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు డబ్బు లేక దేశీయ విమానయాన సంస్థ జెట్ ఎయిర్‌వేస్ కుదేలైంది. జెట్ ఎయిర్‌వేస్ ఆస్తులను లిక్విడేషన్ చేయాలని కోరుతూ గత నెల చివర్లో నేషనల్ కంపెనీ ట్రిబ్యునల్‌ను జెట్‌ఎయిర్‌వేస్ క్యాబిన్ క్రూ అసోసియేషన్ ముంబై బెంచ్‌ను ఆశ్రయించింది. కంపెనీని లిక్విడేషన్ చేయాలని అసోసియేషన్ తన దరఖాస్తును దాఖలు చేసింది. ఎయిర్‌లైన్‌కు చెందిన సుమారు 700 మంది క్యాబిన్ క్రూ సభ్యులు ఇందులో ఉన్నారు. రిజల్యూషన్ ప్లాన్ ఆమోదించబడినప్పటికీ, రూ.113 కోట్ల వేతన బకాయిలు తమకు ఇంకా అందలేదని అసోసియేషన్ ట్రిబ్యునల్‌కు తెలిపింది. ఈ విషయంలో ఇంకా ఆలస్యం చేస్తే అప్పుల ఊబిలో కూరుకుపోయిన విమానయాన సంస్థ ఆస్తులు విలువ మరింతగా క్షీణిస్తుందని వారు ట్రిబ్యునల్‌కు తెలిపారు. కొత్త యజమానులు జలాన్-కల్రాక్ కన్సార్టియం, రుణదాతల మధ్య మాజీ ఉద్యోగుల పెన్షన్ ఫండ్‌లలోకి ఎక్కువ డబ్బు చెల్లించాల్సిన అవసరం ఉందా అనే దానిపై వివాదం తలెత్తిన తర్వాత ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. మాజీ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలపై ఎన్‌సిఎల్‌ఎటి గతంలో ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా కొత్త యాజమాన్యం సుప్రీం కోర్టును ఆక్రశయించవచ్చని తెలుస్తోంది. అయితే ఈ వివాదంలో డిసెంబర్ 12న మరిన్ని విషయాలపై విచారణ జరుగుతుందని ఎన్‌సిఎల్‌ఎటి తెలిపింది. ఈ వివాదం తర్వాత కంపెనీ పునరుద్ధరణ ముందుకు సాగుతుందా లేక లిక్విడేట్ చేయబడుతుందో తెలియాల్సి ఉంది.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 8:** దేశీయస్టాక్ మార్కెట్లు గురు వారం లాభాల్లో ముగిసాయి. కీలక రాష్ట్రమైన గుజరాత్‌లో బిజెపి వరుసగా ఏడో సారీ అధికారాన్ని నిల బెట్టుకోవడం స్టాక్ సూచీల కు కలిసొచ్చింది. దీంతో వరుస నష్టాలకు బ్రేక్ పడింది. సెన్సెక్స్ చివరికి 160 పాయింట్లు లాభపడి 62,570.68 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 48.85 పాయింట్లు పెరిగి 18,609.35 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.41 వద్ద స్థిరపడింది. యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్అండ్‌టి, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐ, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టిసిఎస్, నెస్లే ఇండియా, కోటక్ మహీంద్రాబ్యాంకు, విప్రో, బజాజ్ ఫైనాన్స్, డాక్టర్ రెడ్డీస్, టెక్ మహీంద్రా, టైటాన్ కంపెనీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కల్యాణ్ జ్యుయెల్లర్స్ 2023లో 52 కొత్త షోరూంలను తెరవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. సంస్థ షేరు గురువారం 1.96 శాతం క్షీణించి రూ.107.70 వద్ద నిలిచింది. ఎల్ఐసికి ప్రైవేట్ వ్యక్తిని సిఇఒగా నియమించే యోచనలో ప్రభుత్వం ఉందన్న వార్తల నేపథ్యంలో స్టాక్ 1.05శాతం పెరిగి రూ.661.05కి చేరింది.



## రైల్వేల్లో భారీగా తగ్గిన డీజిల్ వాడకం..

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** రైల్వే లైన్ల విద్యుదీకరణతో రైళ్లలో డీజిల్ వినియోగం భారీగా తగ్గుతోందని కేంద్రం వెల్లడించింది. అంతకుముందు యేడాదితో పోలిస్తే 2020-21 ఆర్థిక సంవత్సరంలో 50 శాతానికిపైగా వినియోగం తగ్గినట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం, 2018-19లో రైల్వేల డీజిల్ వినియోగం 26,41,142 కిలో లీటర్లు ఉండగా, 2019-20 నాటికి అది 10.44 శాతం మేర తగ్గింది. అలాగే 2020-21 ఆర్థిక యేడాదికి దీని వినియోగం దాదాపు 50.29 శాతంమేర తగ్గడంతో 11,75,901 కిలో లీటర్లుగా ఉంది. ఈఇంధనం కోసం 2018-19లో రూ.18,587.14 కోట్లు ఖర్చు చేయగా, 2019-20లో రూ.16,377.60 కోట్ల ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. అయితే గత ఆర్థిక సంవత్సరం నాటికి డీజిల్ వినియోగానికి అయిన మొత్తం 11,435.70 కోట్ల రూపాయలకు తగ్గిందని మంత్రి పేర్కొన్నారు. విద్యుదీ కరణ ప్రాజెక్టులు పూర్తి కావడం రాష్ట్ర ప్రభుత్వాలు లేదా కేంద్ర మంత్రిత్వ శాఖల సంబంధిత విభాగాల నుంచి అనుమతులపై ఆధారపడి ఉంటుందని, అందువల్ల ఈ ప్రాజెక్టులు కచ్చితమైన సమయానికి పూర్తవుతాయని చెప్పడం సాధ్యంకాదన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14